ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 66 పేజీలు: 10+4 వెల: 6.50


**పెట్రో, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ సుంకం పెంపు**

**ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్?**

5



**ఆ నలుగురి నష్టం 85 వేల కోట్లు**

10

## వంటింట గ్యాస్ 'మంట'!

### సిలిండర్‌పై రూ.50 పెంపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్లధరలను కేంద్రం పెంచింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌ధరలను భారీగా పెంచింది. ఒక్కో సిలిండర్‌పై రూ.50 చొప్పునపెంచుతున్నట్లు కేంద్రపెట్రో లియం సహజవాయుశాఖల మంత్రి హర్దీప్‌సింగ్‌పూరీ వెల్లడించారు. ఈ ధరల పెంపు ఉజ్వల పథకం, జనరల్ కేటగిరీ >>2

**మార్కెట్లకు 14 లక్షల కోట్ల నష్టాలు**



10



సోమవారం భద్రాచలంలో పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



వైభవంగా జరిగిన శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం

## అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం

### పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**భద్రాచలం ప్రభాతవార్త:** జగత్ రక్షకుడు.. ధర్మసంస్థాపకుడు.. లోకకళ్యాణ కారకుడైన భద్రాద్రి రామయ్య పట్టాభిషేకం మహోత్సవం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మిథిలా స్టేడియం నందు ఏకశిల్పాకళావేదిక మండపంలోసోమవారం వైభవోపేతంగా జరిగింది. దేవస్థాన ఆవరణ లోని మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను ఆశేష భక్తజనం ఆత్యంత భక్తిభావంతో కన్నులారా వీక్షించి తరలించారు. తెల్లవారుజామునే శ్రీస్వామి వారి ఆలయంలో అర్చకస్వాములు ఆరాధన నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం6గంటలకు తిరువారాధన, సేవాకాలం, >>2

## హెచ్‌సియులో పోలీసు బలగాలను ఉపసంహరిస్తున్నాం

### సొంత సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని తగు చర్యలు చేపట్టండి

**లిఖిత పూర్వక హామీ తర్వాతే పోలీసులు వెనక్కి..**

### యూనివర్సిటీపై అందరితోనూ చర్చలకు ఎల్లవేళలా ప్రభుత్వం సిద్ధం

### వైస్‌చాన్స్‌లర్ బిజె రావుకు డి.సిఎం భట్టి లేఖ



హెచ్‌సియు భూములపై సోమవారం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్ 7:** కొన్ని రోజులుగా హాట్ టాపిక్‌గా మారిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. సోమవారం మంత్రుల కమిటీతో యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సిఎం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్‌రెడ్డి >>2

**హెచ్‌సియు భూములపై హైకోర్టులో విచారణ 24కు వాయిదా** 2



హైదరాబాద్‌లో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న టిజిఎస్‌ఆర్‌టిసి జెఎసి ప్రతినిధులు

## మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె

### టిజిఎస్‌ఆర్‌టిసి జెఎసి వెల్లడి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనవరి 27న సమ్మె నోటీసు ఇచ్చినా యాజమాన్యం, కార్మిక శాఖ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో టిజిఎస్‌ఆర్‌టిసి జేఏసీ సోమవారం 'ఛలో లేబర్ కమిషనర్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఇ. వెంకన్న,కోచైర్మన్ కె.హనుమంతు >>2

## మండలిలో ఏడుగురు కొత్త ఎమ్మెల్సీలు ప్రమాణం

### ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, ఉత్తమ్**





సోమవారం మండలిలో విజయశాంతి, దయాకర్‌తో ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయిస్తున్న చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి. చిత్రంలో మంత్రి ఉత్తమ్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్7:** నూతనంగా ఎన్నికైన తెలంగాణ శాసనమండలి సభ్యులు సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన పింగళి శ్రీపాల్‌రెడ్డి(ఇండిపెండెంట్),మల్కా కొమురయ్య(బిజెపి),అంజిరెడ్డి (బిజెపి) నెల్లికంటి సత్యం(సిపిఐ),శంకర్ నాయక్(కాంగ్రెస్), అద్దంకి దయాకర్(కాంగ్రెస్), విజయశాంతి(కాంగ్రెస్)లతో మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి శాసనమండలిలోని తన ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారికి శాసనమండలి వ్యవహారాల రూల్స్ బుక్స్‌ల బ్యాగ్, ఐడీ కార్డు తదితరమైనవి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, >>2



## గరంగరంగా జిఆర్ఎంబి

### బోర్డు సభ్య కార్యదర్శిపై రాహుల్ బొజ్జ ఆగ్రహం

**తాత్కాలిక మరమ్మతులకు రూ.15 కోట్లు**

**హైదరాబాద్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** గోదావరి బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన లేఖలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, కేంద్రజలశక్తి మంత్రి సిఆర్‌పాటిల్ జిఆర్ఎంబికి రాసిన లేఖను సభ్య రాష్ట్రమైన తెలంగాణకు తెలయకుండా గోప్యత ప్రదర్శిడం తగదని పారదర్శకత కోల్పోయి మరో సభ్యరాష్ట్రంకు అనుకూలంగా వ్యవహరించడమే అని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ మండిపడ్డారు. సోమవారం ఉదయం జిఆర్ఎంబి సమావేశం 20 అంశాలను చర్చించేందుకు గోదావరి రివర్‌మేనేజ్‌మెంట్ చైర్మన్ ఎకె ప్రధాన్ అధ్యక్షతన జలసౌధలో సమావేశమైంది. తెలంగాణ నుంచి ముఖ్యకార్యదర్శితోపాటు ఇంజనీర్ ఇన్‌చీఫ్ అనిల్, ఎపి జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావులు ఇతర అధికారులు హాజరైనారు. జిఆర్ఎంబికి కేంద్రం నుంచి లేఖ వచ్చి ఐదు నెలలైనా సమాచారం తెలంగాణకు ఎందుకు తెలుపలేదని రాహుల్‌బొజ్జ గొంతుచించుకున్నారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతుంటే చోద్యం చూస్తున్నారని బనకచర్ల నిర్మాణంపై అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బనకచర్ల వల్ల తెలంగాణకు ప్రతికూలత ఏర్పడుతోందని ఆయన అన్నారు. తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పోలవరం కంప్లీట్ అయ్యేవరకు మాత్రమే ఉపయోగించాలని కానీ ఇప్పుడు దానిని బనకచర్లకోసం ఉపయోగించేందుకు కాలువల సామర్థ్యం కూడా పెంచుతూన్నరని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ ఇఎన్‌సి డిపిఆర్ బనకచర్లకోసం తయారుకాలేదని ప్రతివాదన చేయగా తెలంగాణ ఇఎన్‌సి అనిల్ కుమార్ కార్యదర్శి రాహుల్ బొజ్జలు అది అవాస్తవం అంటూ 2018 లో మొదలు పెట్టిన పలనాడు డ్రాట్ మిటిగేషన్ ప్రాజెక్టు రెండు ప్రాజెక్టులకు గోదావరి నీటిని తరలించేందుకు రూ.5800కోట్ల తో అంచనాలు తయారు చేశారని అందులో వెయ్యికోట్లు ఖర్చుపెట్టారని తెలిపారు. ఆర్ఎంసి ఎల్ఎంసి కవల సొరంగాల నీటి సామర్థ్యం ఒక్కొక్కటి పదివేలు కాగా 175వందలకు పెంచారని ఇప్పుడు ఆర్ఎంసి సొరంగం 40వేలకు మించి చేశారని ఇలా ఒక్కొక్కమౌలిక వసతులు అభివృద్ధిచేసుకొంటు పోతున్నారని జిఆర్ఎంబి ముందు రాహుల్ బొజ్జ వినిపించగా ఆంధ్ర అధికారులు అది అవాస్తవం అని కొట్టివేశారు. జిఆర్ఎంబి కూడా ఆంధ్రప్రదేశ్‌ను సమర్థించింది. దీనితో రాహుల్ బొజ్జ సమాచారచట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నుంచి బనకచర్ల విస్తరణ పనులపై >>2



## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు హైకోర్టు తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్7:** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు మంగళవారం కీలక తీర్పును వెలువరించనున్నది. 2013 లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందారు. 130 మంది గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ కేసును విచారించిన ఎన్ఐఏ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు 2016లో మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. అయితే,కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. అయితే, ఈ శిక్షను సవాల్ చేస్తూ నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. నిందితుల పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. మంగళవారం తుది >>2

## రెండేళ్ల పసివాడికి ప్రత్యేక రేషన్‌కార్డు సిద్ధం

**జిల్లా సరిహద్దులు దాటి తాతయ్య కార్డులో మనుమల పేర్లు**

**అత్తకార్డులో అల్లుడి పేరు.. ఆధార్‌లేని పసివాడికి రేషన్ కార్డు**

**క్షేత్రస్థాయిలో గందరగోళం సృష్టిస్తున్న కొత్త రేషన్‌కార్డుల జారీ**



**హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా జారీ చేసిన కొత్త రేషన్‌కార్డులు వింతలు విడ్డూరాలకు చిరునామాగా మారి క్షేత్రస్థాయిలోగందరగోళం అయోమయం సృష్టిస్తోంది. పసిపిల్లల పేరుతో ప్రత్యేక రేషన్‌కార్డులు రూపొందితే, మరోచోట అల్లుడిని అత్తింటికి ఇల్లరికం తీసుకొచ్చింది రేషన్‌కార్డు. అమ్మమ్మ తాయయ్య కార్డులలో కూతురు పేర్లు జిల్లా సరిహద్దులు దాటుకొంటు ఆన్‌లైన్‌లో ఎగిరివచ్చి నమోదైనాయి. రేషన్‌కార్డుకు కలిగి ఉండటం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవడానికి కనీస అర్హత కావడంతో ప్రతి ఒక్కరు తెల్లకార్డును కోరుకొంటున్నారు. రేషన్‌కార్డులలో కొత్తగా చేరినకుటుంబసభ్యుల పేర్లు నమోదులో,కొత్తకార్డుల జారీ ప్రక్రియలో అనేక పొరపాట్లు దొర్లడంతో బాధిత లబ్దిదారులు అనిశ్చితికి గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన 15నెలలుగా రేషన్‌కార్డుల జారీకోసం ప్రజావాణి, ప్రజలవద్దకు పాలన, మీసేవాలో దరఖాస్తులు >>2

## బిసిల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు

**డెహ్రాడూన్ చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



డెహ్రాడూన్‌లో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్7, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై డెహ్రాడూన్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చింతన్ శివిర్ కార్యక్రమంలో బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో సామాజిక రుగ్మతలను తొలగించడానికి దేశానికి దిక్సూచిగా కుల గణన చేశామని తెలిపారు. సామాజిక న్యాయం, సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో రెండు రోజుల >>2

**ట్రంప్ దారిలోనే సౌదీ ఆరేబియా**

**వారంలోనే 18వేలమందికిపైగా అరెస్టు**

**అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపిస్తున్న సౌదీ**

3



జమ్మూకు చేరుకున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సోమవారం స్వాగతం పలుకుతున్న గవర్నర్ మనోజ్ సిన్హా

## వంటింట గ్యాస్ 'మంట'!

>> వినియోగదారులకు వర్తింపచేస్తున్నట్లు వెల్లడించారు. తాజా పెంపుతో సాధారణ వినియోగదారులు ఉజ్వల పథకం లబ్దిదారులు ఇపుడు ఒక్కో సిలిండర్‌పై చెల్లిస్తున్న దానిపై ఇక అదనంగా రూ.50 చొప్పున భరించాల్సి ఉంటుంది. గతవారంలో హోటళ్లు,రెస్టారెంట్లుసహా వాణిజ్య అవసరాలకోసం వినియోగించే వాణిజ్య సిలిండర్‌గ్యాస్ ధరనురూ.41మేర తగ్గించిన విషయం తెలిసిందే. రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పుఉంటుంది. ఈ తరుణంలోనే సోమవారంమధ్నాం పెట్రోలు డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్‌డ్యూటీని కేంద్రం పెంచింది. అయితే ఈపెంపు వినియోగదారులపై ప్రభావం పడబోదని స్పష్టంచేసింది. ఈభారంఆయిల్‌మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని వెల్లడించింది.పెరిగిన ధరలు మంగళవారంనుంచి అమలులోకి వస్తాయి.

## గరంగరంగా జిఆర్ఎంబి

>> తీసుకొన్న సమాచారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి జిఆర్ఎంబిని కూడా ఇరుకున పెట్టారు.బనకచర్ల తో జల దోపిడిని జరుగుతోందని తెలంగాణ వాదనను వినిపించారు.గోదావరి బోర్డు తీరు పైతెలంగాణ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జా ఆగ్రహం వ్యక్తం చేసినారు.మెంబర్ సెక్రెటరీకి కనీస సమాచారం ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు.వరద నీరు పేరుతో 40వేల క్యూ సెక్స్ నీళ్లను తరలిస్తున్నారని అన్నారు,డిపిఆర్ ఇంకా తయారు కాలేదు, బడ్జెట్ కేటాయించలేదన్న ఆంధ్రప్రదేశ్ తటస్థంగా ఉన్న జిఆర్ఎంబి బోర్డు బనకచర్ల పై ఆధారాలు చూపగానే ఏమీ మాట్లాడలేకోయింది. 10 డిసెంబర్ 2024 నాడు సమాచారం బోర్డుకు తెలిపినా తెలంగాణకు చెప్పకపోవడం పై తెలంగాణ ఆగ్రహం వ్యక్తంచేసింది. పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మతుకు రూ.92.5కోట్ల ఖర్చుచేయడానికి ఇరు రాష్ట్రాలు ఒప్పుకోగా 85శాతం నిధులు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుకు వచ్చింది. తెలంగాణ 15శాతం నిధులు ఇస్తామని తెలిపింది. రూ.15కోట్లు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడానికి మంజూరు చేయాలని సూచించారు.తెలంగాణ 11 ప్రాజెక్టుల డిపిఆర్, ఆంధ్రప్రదేవ్ 4ప్రాజెక్టుల డిపిఆర్ జిఆర్ఎంబికి ఇచ్చింది. జిఆర్ఎంబికి ప్రాజెక్టుల నిర్వహణ ఇవ్వడానికి తెలంగాణ ముందుకు వస్తే మేం రడీ అని ఎపి ఇఎన్సి వెంకటేశ్వరావు అన్నారు. తెలంగాన ఎట్టి పరిస్థితిలో మా నీటి వాటా హక్కును కోల్పోమని తెలిపింది.జిఆర్ఎంబి కార్యదర్శి అలంగైన్‌పై కూడా పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది అదేవిధంగా సీడ్ మని 200కోట్ల రూపాయలు ఇవ్వమని తెలంగాణ తెగేసిచెప్పింది.

ఎపి కూడా అంత డబ్బులు జిఆర్ఎంబికి అవసరం పడదవని అన్నది.గోదావరి బోర్డు మెంబర్ సెక్రెటరీ మహిళల పట్ల అంశాన్ని లేవనెత్తినారు. బోర్డు 5 5 కోట్లుభవనం, కంప్యూటర్స్, కార్లు అడిగిన బోర్డు.స్పెషల్ కమిటీ వేసి ఫైనల్ చేయాలని జిఆర్ఎంబి ఇరు రాష్ట్రాలను వేడుకొంది. జబిఆర్ఎంబి సాంకేతిక అవసరాల కోసం ఇరు రాష్ట్రాలు.199 జెటిఓ, 224 ఎఇ టెక్నికల్ ఇంజనీర్లు నియమించడానికి ఒప్పుకొన్నారు. ప్రభుత్వం.పిపిఎభద్రాచలం, కిన్నెర మణుగూరు ప్లాంట్ సబ్మార్జెన్స్‌లాంగ్ పెండింగ్ సమస్యలు తెలిపింది. ఎన్ జిటి కేసులపై చర్చజరిగింది.

## రెండేళ్ల పసివాడికి ప్రత్యేక రేషన్‌కార్డు సిద్ధం

>> స్వీకరణ వంటివి ఐదువిడుతలుగా చేపట్టారు. చివరగా జనవరి 26న కులగణ సర్వేలో కూడా వచ్చిన ఫలితాల ప్రకారం ఆరువేల 6.60లక్షల కుటుంబాలు రేషన్‌కార్డులు లేవని తేలగా అధికారులు విచారణచేసి అందులో 5.38లక్షల కుటుంబాలు రేషన్‌కార్డులకు అర్హులని నిర్ధారించారు. ప్రస్తుతం ఉన్న కార్డులలలో ఇప్పటి వరకు లేని కుటుంబ సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం ఇవ్వగా 18లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి.ప్రజాపాలన గ్రామసభల్లో వీటిని పరిశీలించి అర్హుల పేర్లు చేర్చాడికి ఆమోదం కూడా లభించింది. ఆమోదం లభించిన దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో మ్యాచ్ చేయడం కోసం కులగణన సర్వేడాటాను తీసుకోవడంతో సుమారు 30వేల వరకు పొరపాట్లు జరిగాయి. రెండేళ్ళ పసివాడికి కూడా ప్రత్యేక రేషన్ కార్డు జనరేట్ అయినట్లు తెలిసింది. నిజామాబాద్ నగరంలోని పాటిగల్లీలో నివాసం ఉంటున్న అబ్దుల్ వహీద్ కు 365330246471 నెంబర్‌తో రేషన్‌కార్డు ఉంది. ఆయన కార్డులో ఇప్పటికే ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఉండగా ఆయన అల్లుడు,బిడ్డ ఇద్దరు పిల్లల పేర్లు కూడా కొత్తగా కార్డులో నమోదైనాయి. వాస్తవానికి కామారెడ్డిలో ఉండే అల్లుడి కుటుంబం కొత్తరేషన్‌కోసం దరఖాస్తుచేసుకోగా నిజామాబాద్‌లో కూతురు పేరు డిలీట్ చేయకపోగా కొత్తగా మరో ముగ్గురికిన కార్డులో నమోదు చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నివసించే శివ తన నలుగురు సభయులు కలిగిన కుటుంబం కోసం కొత్తకార్డుకోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి కొత్త రేషన్‌కార్డు రాకపోగా శివ ఇద్దరి పిల్లల పేర్లు ఆయన తలితండ్రుల కార్డులో నమోదైనాయి. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన ఓ యువతికి ఎనిమిదేళ్ళ క్రితం నిజామాబాద్‌కు చెందిన వ్యక్తితో పెళ్ళికాగా తన కుటుంబం కోసం రేషన్‌కార్డు కోసం నిజామాబాద్‌లో దరఖాస్తుచేసుకోగా ఆదరఖాస్తులోని పేర్లు జిల్లా సరిహదులు దాటి సోన్ మండలంలోని ఆమె తల్లితండ్రుల రేషన్‌కార్డుల నమోదైనాయి.జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాలకు చెందిన రెండేళ్ల చిన్నారి ప్రసన్నకు కొత్త ఆహార భద్రత కార్డు ఇచ్చారు. ఆ చిన్నారి తల్లిదండ్రులకు కార్డు లేదు. కుటుంబానికి మొత్తం కార్డు కావాలంటూ దరఖాస్తు చేసుకోగా కేవలం చిన్నారికి మాత్రమే కార్డు వచ్చింది. సింకిద్రాపూర్‌లో రేషన్‌కార్డు కావాలని ఓ అల్లుడు దరఖాస్తు చేసుకొంటే బాల్కొండలో అత్తమామలకు చెందిన 365330086013కార్డుకు జతైనాయి. కులగణన సర్వేలో డాటా అధారంగా రేషన్‌కార్డులు కొత్త రేషన్‌కార్డులు జారీ వీలుగా మాత్రమే సాఫ్ట్‌వేర్ రూపొందించడంతో కొంత మంది తమ పిల్లల ఇదివరకే ఉన్న తమ కార్డుల్లో నమోదుకు అభ్యర్థలు చేసుకొంటే ఆ పిల్లల పేరుతో ప్రత్యేకంగా కొత్తకార్డులు వచ్చాయి. ఆధార్‌కార్డులు లేని పసిపిల్లకు కూడా కార్డు రావడంతో జిల్లాలోపౌరసరఫరాలశాఖ అధికారులకు ఏం చేయాలో తెలియని సందిగ్ధంలో నెట్టివేయబడ్డారు.జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌కు చెందిన బోయినపల్లి స్రామాట్, బోయినపల్ల శ్రీయాన్ పేర్లు నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లిలో, బొల్లి విహాన్ పేరు ఆదిలాబాద్‌లో, బండలింగాపూర్‌లోని పలు పేర్లు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో ఉన్న అత్తగారి రేషన్ కార్డుల్లో చూపించాయి. బరుకుంట్ల విహాన్, వేదాంశ్‌ల పేర్లు బండలింగాపూర్‌లోని ప్రమోద్ అత్తగారి కార్డులో చేర్చారు. అయితే ఇలా 15వేల లబ్దిదారుల పేర్లు నమోదులో పొరపాటుజరిగాయని తెలుస్తోంది. పిల్లల పేర్ల నమోదుకు అభ్యర్థనలు పెట్టుకొంటే పాతకార్డు రద్దయి తలితండ్రులకు రేషన్‌రాకపోగా కొత్తగా పిల్లల పేరుతో రేషన్‌కార్డు రావడమేకాదువారికి రేషన్ కోటా కూడా మంజూరు అయినట్లు తెలిసింది.. దీంతో వారికి పంపిణీ చేయాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డారు. కొన్ని గ్రామాల్లో డీలర్లు పంపిణీ చేయగా, దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారుల చిన్నారులకు బియ్యం పంపిణీ చెయ్యొద్దంటూ ఆదేశాలు జారీ చేశారు.ఎన్ఐసి టెక్నికల్ అధికారులతో పొరపాట్లు సవరించేందుకు ఆగమాగం పౌరసరపరాల శాఖ అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు.

## హెచ్‌సియు భూముల వ్యవహారంపై హైకోర్టులో విచారణ 24కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఎప్రిల్7:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఎఐ టెక్నాలజీతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటీషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటీషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం హైకోర్టునుకోరింది. పిటీషన్‌పై ఈనెల 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. సుప్రీంకోర్టులో కేసు విచారణ దృష్ట్యా ఈ నెల 24లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది. స్టేటస్ రిపోర్ట్ ఫైల్ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కేంద్రం తరఫు న్యాయవాది కోరారు. నకిలీ వీడియోలపై పోలీసులు కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వ న్యాయవాది అన్నారు. మరోవైపు కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంపై ఈ నెల 3న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తదుపరి ఆదేశాలు వచ్చేవరకు అక్కడ అన్ని రకాల చర్యలపై స్టే విధించింది. ఈనెల 16న సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. మరోవైపు 400 ఎకరాల్లో సోషల్ మీడియాలో పోస్టు చేసినవి డీప్‌ఫేక్ వీడియోలుగా అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు గచ్చిబౌలి పోలీసుల నోటీసులు ఇచ్చారు. ఏఐ ఉపయోగించి తప్పుడు పోస్టులు పెట్టారని నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో తప్పుడు పోస్టులు పెట్టారన్న పోలీసులు, ఈ నెల 9,10,11న గచ్చిబౌలి పీఎస్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐని ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్టు చేసినందున కొన్ని ఆధారాలతో పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేసి విచారణను కొనసాగిస్తున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 08-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ఏకాదశి రా.9.16
ఆశ్లేష ఉ.7.56
వర్జ్యం రా.8.57–రా.10.41
దు.ఉ.8.27–9.17, రా.11.20–రా.12.10
శుభసమయం : ఉ.6.15–6.45
రాహుకాలం - మ.3.00–4.30

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృషభం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. కొత్త ఉద్యోగాలు లభిస్తాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి, వస్తు లాభం.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తులాభం.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేకం

>> తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు. అనంతరం శ్రీస్వామి వారు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీమీద మేళతాళాలతో భక్తుల కోలాటాల నడుమ జైశ్రీరాం జై జైశ్రీరాం నామజపంతో శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా మిథిలా స్టేడియంలో ఏకశిల్పకళ్యాణమండపంనకు ఉదయం 9.30గంటలను తీసుకుని వచ్చి శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవము తంతును ప్రారంభించారు. రామయ్య రాజదర్పంతో భక్తులకు కనువిందు చేశాడు. రాజఠీవితో కనిపించిన రామయ్యను చూసి భక్తులు పులకించి తరించారు. వేదమంత్రాలు, శ్రీరామనామంతో భద్రాద్రి దివ్యక్షేత్రం మారుమ్రోగింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీసీతారామచంద్ర మహాప్రభువులవారికి పట్టాభిషేకం అంగరంగవైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో కళ్యాణం జరుపుకున్న వేదికపైనే సోమవారం నాడు రామచంద్రమూర్తి పుష్యమి పర్వదినాన పట్టాభిషిక్తుడైయ్యాడు. శ్రీరామమహాపట్టాభిషేక వేడుకను పురస్కరించుకుని ముందుగా పవిత్ర గోదావరి జలాలను వేదమంత్రోచ్ఛారణలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అర్చక స్వాములు ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చారు. అనంతరం ఆ పవిత్ర నది జలాలతో స్వామి వారి పాదుకలకు భద్రుని కోవెలలో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. పవిత్ర నది జలాలతో ఉన్న కలశాలను శిరస్సుపై ధరించి అర్చకులు అగ్రభాగాన నడువగా, వేదపండితులు, మంగళవా యిద్యాల నడుమ పట్టాభిషేకం జరిగే మిథిలా స్టేడియంలోని ఏకశిల్ప కళ్యాణ మండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకుని వచ్చారు. ముందుగా పుష్కరపట్టాభిషేక మహోత్సవానికి ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్సేన పూజను నిర్వహించారు. అనంతరం పుణ్యజలాలను తీసుకుని వచ్చి స్వామి వారి ఆభరణాలను,ఆయుధాలు,వేదికకు స్థలశుద్ధి,ద్రవ్యశుద్ధి నిమిత్తం పుణ్యాహావచనం నిర్వహించారు. ఛతుర్వేదాలను వేదపండితులు పటించారు. ముందుగా శ్రీస్వామి వారికి బంగారు పాదుకలు సమర్పించగా,అనంతరం విశ్వక్సేనుడు అధిపతి అయిన రాజముద్రికను సమర్పించారు. సుదర్శనుడు అధిపతి అయిన రాజదండం, ఛామరం, ఛత్రం, ఖడ్గం, వెండి విసనకర్ర,మణిరత్న మాలిక సమర్పించి చివరిగా బంగారు కిరీటాన్ని ధరింపజేశారు. తరువాత ముత్యాల హారాన్ని సీతమ్మ వారికి సమర్పించగా,తన మెడలో ఉన్న హారాన్ని సీతమ్మవారు ఆంజనేయుడికి సమర్పించినట్లు అర్చకులు తెలియజేస్తూ పట్టాభిషేక ఘట్టాన్ని పూర్తి చేశారు. భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం, శ్రీరామమాడ, చింతాకుపతకం ధరింపజేసి కుంభహారతి,నక్షత్ర హారతులను స్వామి వారికి సమర్పించి సంప్రోక్షణ గావించారు.

**రామయ్య సేవలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరిగే శ్రీసీతారామ పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యారు. ముందుగా భద్రాచలం రామాయలంకు చేరుకున్నారు. గవర్నర్‌కు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దేవస్థానంలోకి ప్రవేశించిన గవర్నర్‌కు అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో గల అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి,హనుమాన్‌లో దేవస్థానంలో వేదపండితులు గోత్రనామార్చన చేసి వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారి రమాదేవి శాలువాతో ఘనంగా సత్కరించి భద్రాచలం శ్రీసీతారాముల మెమోంటోను బహూకరించారు. అనంతరం మిథిలాస్టేడియంకు చేరుకున్నారు. మిథిలా ప్రాంగణానికి శిరస్సుపై రామయ్యకు సమర్పించే పట్టు వస్త్రాలను తీసుకువచ్చి సమర్పించారు. పట్టాభిషేక క్రతువును వీక్షించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఎ పీవో బీ.రాహుల్, భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ శివనాయక్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రోహిత్‌రాజు, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, అర్చక స్వాములు,వేద పండితులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉపసంహారిస్తున్నాం

>> ఉన్నారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉపాధ్యాయ జెఏసీ,పౌర సంఘం సభ్యులు విజ్ఞప్తికి స్పందించి కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను మినహాయించి మెయిన్ క్యాంపస్ సమీపంలో పోలీస్ బందోబస్తు ఉపసంహారించుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ బిజే రావుకు డిప్యూటీ సిఎం భట్టి విర్కమార్క లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి బోధన,పరిశోధనలకు సురక్షితంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వానికి అచంచల విశ్వాసం ఉందని పునరుద్ఘాటిస్తున్నట్లు లేఖలో తెలిపారు. 02/04/2025న యూనివర్సిటీలో శాంతి భద్రతలు, విద్యార్థులు అధ్యాపకుల భద్రతకు క్యాంపస్‌లో పోలీసులను అందుబాటులో ఉంచాల్సిందిగా మీ రిజిస్ట్రార్ కోరారని తెలిపారు. ఈ మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఉపాధ్యాయ జెఎసి, పౌర సంఘం సభ్యుల విజ్ఞప్తి స్పందించి కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను మినహాయించి మెయిన్ క్యాంపస్ సమీపంలో పోలీస్ బందోబస్తు ఉపసంహారించుకోవాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పక్షాన మీకు తెలియిజేస్తున్నామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా 400 ఎకరాలు ఉన్న కంచ గచ్చిబౌలిలో చెట్ల సంరక్షణ తప్ప ఏ ఇతర కార్యకలాపాలకు అనుమతించకూడదు, క్యాంపస్‌లో కార్యకలాపాలు శాంతియుతంగా జరిగేలా మీ సొంత సెక్యూరిటీ ఏర్పాటు చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో డిప్యూటీ సిఎం కోరారు. మీ నుంచి లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిన తర్వాతే పోలీసులను ఉపసంహారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం హెచ్‌సియుకి సంబంధించిన అంశంలో అందరితోనూ చర్చలకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని మా పక్షాన మీరు హామీ ఇవ్వండి, విద్య,నైపుణ్యం సామాజిక బాధ్యత సాధించడంలో యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి పని చేయడానికి సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సచివాలయంలో జరిగిన మంత్రుల కమిటీ సమావేశంలో క్యాంపస్‌లో పోలీస్ బలగాలను వెంటనే ఉపసంహారణ, నిషేధాజ్ఞలు వెనక్కి తీసుకోవాలి. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహారించుకోవాలి,ఇప్పటికే పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. 400 ఎకరాల్లో నష్టం అంచనా,జీవవైవిధ్య సర్వే నిర్వహించడానికి నిపుణులైన అధ్యాపకులు. పరిశోధకులకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ తక్షణ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోవడంతో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమావేశానికి హాజరు కాలేదని ప్రతినిధులు మంత్రుల బృందం దృష్టికి తీసుకొచ్చారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌కు ప్రభుత్వం నుంచి లేఖ రాస్తామని, విద్యార్థుల,వసతి గృహాల భద్రత గురించి వీసీ హామీ ఇచ్చిన తర్వాత 400 ఎకరాల్లో మినహా క్యాంపస్ నుంచి పోలీసులను ఉపసంహారించుకుంటామని మంత్రులు తెలిపారు. విద్యార్థులపై ఉన్న కేసులను ఉపసంహారించుకోవాలని డిమాండ్‌కు సంబంధించి, హెచ్‌సియు విద్యార్థులపై దాఖలైన కేసుల పట్ల సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. ఈ సమావేశానికి సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేవమ్మ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్(ఎన్ఏపిఎం), డబ్ల్యుటిజెఏసీ ప్రతినిధులు, వి.సంధ్య, కె.సజయ, సిడబ్ల్యుఎస్ ఇండియా ప్రతినిధి ఇమ్రాన్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో ఉంచుకుని తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు,విద్యార్థులు సహా ఎవరిని 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేమన్నారు. ఇలా ఉండగా, సచివాలయంలో సమావేశం ముగిసిన అనంతరం ఈ మేరకు మంత్రుల కమిటీ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. విద్యార్థులపై కేసుల ఉపసంహారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. దీనికి సంబంధించి పోలీసులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.




బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లాలో 'పలాయన్ రోకో, నౌక్రీ దో' పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ

## మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె

>> మూదిరాజ్, వైస్‌చైర్మన్ ఎం.థామస్‌రెడ్డి ఈ సందర్భంగా కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ప్రభుత్వానికి, టిజిఎస్ఆర్‌టిసి యాజమాన్యానికి వ్యతతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిందని, మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె ప్రారంభమవుతుందని ఆర్టీసీ జేఏసీ కీలక ప్రకటన చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికులపై పని భారం, అలవెన్సులను పెంచడం, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిలు, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేసింది. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించకపోతే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ హెచ్చరించింది. ఛలో కార్మిక శాఖ కమిషనర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నిరసన వ్యక్తం చేయడానికి జేఏసీ పిలుపునిచ్చిన కారణంగా ప్రభుత్వం, ఆర్టీసి యాజమాన్యాలు కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకట్ట వేయడానికి ఖమ్మం, సత్తుపల్లి, కొత్తగూడెం, చెంగిచెర్ల, హాకీంపేట, కూకట్‌పల్లి, ఇబ్రహింపట్నం తదితర ప్రాంతాలలో అక్రమ అరెస్టులకు పాల్పడడం అన్యాయమన్నారు. దీనికి తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు. ఈ అక్రమ అరెస్టులు, కార్మికులపై అణచివేతలు ఇలాగే కొనసాగితే మెరుపుసమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు.ఆర్టీసి కార్మికవర్గాన్ని అణచివేతలతో, అరెస్టులతో ఉద్యమాలకు దూరంగా ఉంచాలనే ఆలోచన ప్రభుత్వం వెంటనే మానుకోవాలని, గత ప్రభుత్వ ఆర్టీసి కార్మికులను ఇబ్బందులు పెడితే ఏ గతి పట్టిందో ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మహ్మద్ మౌలానా, కోకన్వీనర్‌లు కె.యాదయనయ, ఎస్.సురేశ్, బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో ఏడుగురు కొత్త ఎమ్మెల్సీలు ప్రమాణం

>> రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్(ఎమ్మెల్సీ), మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యేలు బి.లక్ష్మారెడ్డి,బాలు నాయక్,మందుల శామ్యూల్,పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రఘునందన్‌రావు,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నుంచి నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ ఈనెల 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



సోమవారం మండలిలో ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేస్తున్న శంకర్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, అంజిరెడ్డి, కొమురయ్య, నెల్లికంటి సత్యం

## రిజర్వేషన్ల బిల్లు

>> చింతన్ శివిర్ కార్యక్రమం జరగనుండగా.. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కులగణన సర్వేలో తెలంగాణలో బిసిలు 56 శాతం ఉన్నారని.. వారికి డిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి శాసన సభ, శాసన మండలిలో బిల్లుపెట్టి చట్టం చేసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. తెలంగాణ సామాజికంగా సమానత్వం సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు పెంపుకు మద్దతు తెలపాలని కోరారు. తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలను ప్రభుత్వం స్థాపించిందన్నారు. విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్నీ ప్రారంభించిందని తెలిపారు. మొదటి ఏడాది రూ. 6వేల కోట్లతో .. 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి రూ. 50 వేల నుండి రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీఠ వేస్తుందని.. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, పంట నష్టపరిహారం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మీ ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడులకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తమ ప్రజా పాలన ప్రభుత్వంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అభివృద్ధిపై ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి దిక్సూచిగా మారుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రసంగంలో తెలిపారు.

## పేలుళ్ల కేసులో నేడు హైకోర్టు తీర్పు

>> తీర్పు ఇవ్వనున్నది. కోర్టు ఎలాంటి తీర్పును వెలువరిస్తుందో తనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 21న ఫిబ్రవరి 2013లో దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల సంభవించాయి. ఎన్ఐఏ రంగంలోకి దిగి విచారణ జరిపింది. విచారణలో 157 మంది సాక్ష్యాలను రికార్డు చేసింది. ఈ ఘటనలో ఇండియన్ ముజాహిద్ ఉగ్రసంస్థ సహ వ్యవస్థాపకుడు యాసిన్ భత్కల్ ప్రధాన నిందితుడిగా తేలింది. నిందుల్లో అసదుల్లా అక్తర్, వకాస్, తెహాసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బూల్‌ని నిందితులుగా గుర్తించారు. మూడేళ్ల ఈ కేసులు విచారించిన ఎన్ఐఏ స్పెషల్ కోర్టు విచారణ తర్వాత నిందితులకు మరణశిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో కీలకంగా వ్యవహారించిన యాసిన్ భత్కల్‌ను 2013లో నేపాల్ సరిహద్దుల్లో పట్టుకున్నారు. ఢిల్లీ, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు సహా పలు కేసుల్లో దోషిగా తేలగా తిహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలకం.. బెయిల్ ఇవ్వొద్దు

### హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు బెయిల్ పిటీషన్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టులో వాదనలు జరిగాయి. ఈ పిటీషన్‌పై పోలీసులు తరఫున కౌంటర్ దాఖలు చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్... వివిధ కారణాలను ప్రస్తావిస్తూ నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలకమని, ఎస్ఐబిలో ఎస్ఓటీని నెలకొల్పింది ఆయనేనని, ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోనే ఎస్ఓటీ పని చేసిందని, ఫోన్ ట్యాపింగ్ ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించిందని కౌంటర్ కాపీలో పేర్కొన్నారు. ట్యాపింగ్ బాధితుల్లో ప్రతిపక్షాలకు చెందిన వాళ్లను, కొందరు అధికారులు, వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేశారని పేర్కొన్నారు. పైగా ఓఎస్‌డిగా ఇతర అధికారులకు తప్పుడు డాక్యుమెంట్లతో ప్రమోషన్లు ఇప్పించారని, ఐపిఎస్ అధికారిగా విరమణ పొంది చట్టపరంగా దర్యాప్తునకు సహకరించడం లేదని తెలిపారు. ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడంతో విధిలేక హైకోర్టుకు వచ్చారు. హైదరాబాద్ వస్తున్నానని గతంలో ట్రయల్ కోర్టులో పిటిషన్ వేశారని, దాదాపు 9 నెలలు గడిచినా నిందితుడు భారత్‌కు రాలేదని పేర్కొన్నారు. బెయిల్ పిటీషన్ కొట్టివేయాలని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్... పోలీస్ దర్యాప్తునకు సహకరించేలా నిందితుడు ప్రభాకర్‌రావుకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ కేసులో ఇప్పటిదాకా అరెస్ట్ అయిన నిందితులందరికీ దాదాపుగా బెయిల్ లభించింది.

# గిరిజనులు ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

### గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియం

### ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్‌కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్‌ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పీటకు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు.

ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్ హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో గవర్నర్ ఫోటో దిగి వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మ్యూజియంను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, చిత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు

### కొత్తగూడెంలోని ఇంజినీరింగ్ కాలేజీని అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు కొత్తగూడెం ఇంజినీరింగ్ కాలేజీగా కొనసాగి కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్‌ను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెంలోని ఇంజినీరింగ్ కాలేజీని ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 20ని జారీ చేసింది. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ తెలంగాణగా కొనసాగనుంది. భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలతోపాటు తెలంగాణ రాష్ట్రం మొత్తానికి చెందిన యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. యూనివర్సిటీ హెడ్‌క్వార్టర్స్ కొత్తగూడెంలో కొనసాగుతుందని ఉత్తర్వులో స్పష్టం చేసింది.

## ప్రభుత్వం ప్రతిష్ట కోసం పాకులాడకుండా సెంట్రల్ వర్సిటీకి భూములు అప్పగించాలి

### విద్యార్థులపై నిర్బంధకాండను తొలగించాలి: ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టకు పాకులాడకుండా 400 ఎకరాల ప్రభుత్వ భూమిని సెంట్రల్ యూనివర్సిటీకి అప్పజెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృ ష్ణయ్య డిమాండ్ చేశారు. చాలా చిన్న విషయం గోరుతో పోయేదాన్ని గొడ్డలితో నరికే విధంగా మార్చారని పేర్కొన్నారు. సోమవారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద కృష్ణయ్య మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యా ర్థులపై ఉన్న నిర్బంధకాండను తొలగించాలని కోరారు. ముఖ్యమంత్రి పట్టిం పులకు పోకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నతవిద్య అందించే యూని వర్సిటీ విస్తరించాలని కోరారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో గొప్ప జీవవైవిధ్యం కలిగిన క్యాంపస్‌ల్లో ఒకటిగా పేరుగాంచిం దన్నారు. యునివర్సిటీ విద్యార్థులపై పోలీసుల లారీచార్జి దౌర్జన్యం అరికట్టా లన్నారు. ఈ సమస్యపై అన్నీ పార్టీలు స్పందించి మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా స్పందించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. విద్యా సంవత్సరం ముగిస్తున్నా గత మూడేళ్లుగా ఫీజుల బకాయిలు 4వేల కోట్లను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, మణికంఠ, ఆశిష్ గౌడ్, లింగం, రామ్, ఉమేశ్ యాదవ్, చందు, రాహుల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా అందుకునే వేతనం నుంచి 25 శాతం పార్టీ ఫండ్

### మరో 25శాతం అమరవీరుల కుటుంబాలకు: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఎమ్మెల్సీగా అందుకునే వేతనం నుంచి 25 శాతాన్ని పార్టీ ఫండ్, మరో 25శాతం ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు అందజేస్తానని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక ప్రకటన చేశారు. సోమవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇకపై తాను ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తానని, ప్రజల కష్టాలన్నీ తెలుసు అని అన్నారు. అందుకే తాను, భార్య నాగమణి కలిసి ఎమ్మెల్సీగా వచ్చే నగదులో పార్టీ ఫండ్, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు అందజేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీనిని అతి త్వరలోనే అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఏఐసిసి పెద్దలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ అయ్యానని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టాక పార్టీలో మంచి మార్పులు వచ్చాయని తెలిపారు. దళిత కుటుంబం నుంచి వచ్చిన తనకు సిఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని, ప్రజలకు, పార్టీకి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## నైపుణ్య మానవవనరులుగా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతాం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ... కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమాన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలి

### డి.సిఎం భట్టి విక్రమార్కకు ఉద్యోగుల జెఏసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న 57 సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల జెఏసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఉద్యోగుల జెఏసి సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని వినతిపత్రం సమర్పించినట్టు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. డిప్యూటీ సీఎంని కలిసిన వారిలో జేఏసీ కో చైర్మన్ వంగా రవీందర్ రెడ్డి, టిఎన్‌జిఓ జనరల్ సెక్రటరీ ముజీబ్, టిజిఓ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, కృష్ణ యాదవ్, జ్ఞానేశ్వర్, రామారావు, శ్రీరామ్‌రెడ్డి, రాజ్‌కుమార్, రమన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నియమించిన క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం నిర్వహించి సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఈ నెల 12న(శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు ఉద్యోగుల జేఏసీ, క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్టు తెలిపారు. సమావేశంలో చర్చించి ఉద్యోగుల సమస్యలతో పాటు తహసీల్దార్ల, ఎంపిడివోల ఎన్నికల తిరుగు బదిలీల విషయాన్ని పరిష్కరించడానికి హామీ ఇచ్చారని మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం

### రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాడతానని కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు. తాను ఎమ్మెల్సీగా టీచర్ల, విద్యారంగ సమస్యలపై పోరాడి.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సోమవారం మండలిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి మల్క కొమరయ్య ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మల్క కొమరయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్, ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఏవీన్ రెడ్డి, వివిధ టీచర్ సంఘాల నాయకులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు మల్క కొమరయ్యకు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రమాణస్వీకారం ముగి సిన అనంతరం మల్క కొమరయ్య మీడియాతో మాట్లాడారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయక త్వానికి, కేంద్ర నాయ కత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్), మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలకు, బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలోని ఉపాధ్యా యులకు రావాల్సి న పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బిల్లుల కోసం పోరాటం చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో బిజెపి ఉంటేనే పాలన బాగుంటుందని నమ్మి ఓట్లు వేసి ఎమ్మెల్సీగా గెలిపించారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు సహా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బిజెపికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని చెప్పారు. జిహెచ్ఎంసి మేయర్ పీఠం ఈసారి బిజెపి దేనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎలా ముందుకు వెళుతుందో.. అలాగే తెలంగాణను కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య చెప్పారు. వచ్చే ఎన్నికల ఫలితాల్లో ప్రజల తీర్పు కచ్చితంగా ఈ దిశగా ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ఉపాధ్యాయులకు, మేధావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో పెరిగిన తలసరి ఆదాయం

### దేశంలో 11వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** తలసరి ఆదాయం పెరుగుదలలో తెలంగాణ 11వ స్థానంలో ఉంది. అలాగే రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటుకు సంబంధించి 13వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ వృద్ధి రేట్ల వివరాలను తాజాగా కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,79,751 ఉండగా, దాని వృద్ధి రేటు 9.61 శాతంగా నమోదైంది. ఈ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 11వ స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. ఇక రాష్ట్ర జీఎస్‌డీపీ స్థిర ధరల వద్ద రూ.8,16,834 కోట్లుగా ఉండగా, దాని వృద్ధి రేటు 6.79 శాతంగా నమోదైంది. దీంతో జీఎస్‌డీపీలో రాష్ట్రం 13వ స్థానంలో నిలిచింది. అయితే ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీ రూ.16,12,579 కోట్లు ఉండగా, వృద్ధి రేటు 10.12 శాతంగా నమోదైంది. ఈ వృద్ధి రేటు లెక్కన తెలంగాణ 14వ స్థానంలో ఉంది. ఇక తెలంగాణ జీఎస్‌డీపీలో వృద్ధి రేటు స్థిర ధరల వద్ద 2022-23 సంవత్సరంలో 6.9 శాతంగా నమోదు కాగా, 2023-24లో 7.4 శాతానికి పెరిగింది. అయితే తాజా నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మాత్రం మళ్లీ 6.79 శాతానికి తగ్గింది. ఇక ప్రస్తుత ధరల వద్ద చూస్తే 2023-24 ఏడాది రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.14.64 లక్షల కోట్లుగా నమోదై, వృద్ధి రేటు 11.9 శాతంగా ఉంది. ఈ విషయంలో దేశంలో 3వ స్థానంలో రాష్ట్రం నిలిచింది. కానీ 2024-25 సంవత్సరం ముగిసే సమయానికి ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీ వృద్ధి రేటు 10.12 శాతానికి తగ్గిపోయి 14వ స్థానానికి దిగజారడం విశేషం.

## ఆర్టీసి అద్దె బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లించిన బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 7:** బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు విజయవంతం అయ్యేందుకు జన సమీకరణపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించింది. సభ కోసం తమకు 3వేల బస్సులు అద్దెకు కావాలని ఆర్టీసిని కోరింది. ఈ మేరకు సోమవారం ఆర్టీసి ఎండీ సజ్జనార్‌ను బిఆర్ఎస్ పార్టీ అద్దె కోసం అవసరమైన రూ.8కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేసింది. మరి ఆర్టీసి బస్సులను అద్దె కోసం కేటాయించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

# ట్రంప్ దారిలోనే సౌదీ అరేబియా

### వారంలోనే 18 వేల మందికిపైగా అరెస్టు

### అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపిస్తున్న సౌదీ

**దుబాయి, ఏప్రిల్ 7:** సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కొరడాఝుళిపించింది. వారంరోజుల్లోనే సుమారు 18,407మంది అక్రమ వసలదారులను అరెస్టుచేసింది. వీరంతా రెసిడెన్సీ లేబర్ సరిహద్దు భద్రతా నియమాలనున ఉల్లంఘించినట్లు అక్కడిప్రభుత్వం పేర్కొంది. మార్చి 27నుంచి ఏప్రిల్ రెండువరకూ పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వీరిని అదుపులోని తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నారు. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్‌చేసి ఈ కార్యక్రమం చేపట్టారు. వీరిలో 12,995 మంది అకనకడి నివాస చట్టాలను, 3512 మంది సరిహద్దుభద్రతా చట్టాలను 1900మంది కార్మిక చట్టాలను ఉల్లంఘించినట్లు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది. అరెస్టు అయిన వారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియానుంచి వచ్చారు. ఆ తర్వాత 28శాతం మంది యెమెన్ వాసులు అని తేల్చారు. నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దేశాల దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. వీరిలో 7523 మందిని నేరుగా డిపోర్టుచేసారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసేవారిపైనా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కోవలోనే 21 మందిని అరెస్టుచేసారు. వీరు ఆశ్రయం కల్పించడం, రవాణాకు సహకరించడం వంటివిచేసారు. అక్రమ వలసదారులకు ఎవరుసాయంచేసినా 15 ఏళ్ల జైలు మిలియన్‌సౌదీ రియాల్స్ జరిమానా, ఆస్తులు, వాహనాలు సీజ్ ఎదుర్కొనాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈక్రమంలోనే 14 దేశాలకు చెందిన పౌరులకు కొన్ని రకాల వీసాలను జారీచేయడంపై నిషేధం విధించింది. ఈ జాబితాలో భారత్, పాక్, బంగ్లాదేశ్‌లున్నాయి. జూన్‌మధ్యవరకూ ఉమ్రా, బిజినెస్, ఫ్యామిలీ విజిట్ వీసాలు ప్రభావితంకానున్నాయి. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్‌యాత్రచేసేవారిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈనిర్ణయం తీసుకున్నారు. గతంలో చాలామంది ఉమ్రా, లేదా విజిట్ వీసాపై సౌదీలోకి ప్రవేశించిన తర్వాత గడువు తీరినా వెళ్లకుండా ఉండిపోయి హజ్‌యాత్రలో పాల్గొనడం పరిపాటిగా మారింది. దీనితో తీవ్రమైన ఉక్కపోతతో జరిగే హజ్‌లో తీవ్రమైన రద్దీ పెనుసమస్యగా మారుతోంది. ఇలా 2024లో 1200 మంది యాత్రికులు మృతి చెందారు. ఇప్పటివరకూ హజ్‌కోసం సౌదీ అరే బియా ప్రతిదేశానికి కొన్ని స్లాట్లను కేటాయిస్తూ వస్తోంది. కానీ ముందే దేశంలోకి వచ్చి ఉండిపోయిన వారు ఈ వ్యవస్థను బైపాస్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి.




## ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజల్లో బలపడిన సానుకూలత

### తాజా సర్వేలో వెల్లడి : ఏపి సిఎం చంద్రబాబు



సమీక్షలో ఏప సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్7, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలుగత మూడు నెలల్లో ప్రభుత్వా సుపత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింతగా బలపడినట్లు తాజా ఐ.వి.ఆర్.యస్ సర్వే వెల్లడించిందని.ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 27, ఫిబ్రవరి 7, మార్చి5, తాజాగా ఏప్రిల్ 7న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజాభిప్రాయంపై ఐ.వి.ఆర్.యస్ సర్వేఫలితాలను ఆర్టీజీఎస్, పర్సెప్షన్ పై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్షించారు. డి.యమ్.ఇ పర్యవేక్షణలో ఉన్న 32, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 242 ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి జనవరి నుంచి ఐ.వి.ఆర్.యస్ ద్వారా నాలుగు సార్లు ప్రజాభిప్రాయసేకరణ జరిగింది. డి.యమ్.ఇ ఆసుపత్రిలలో జనవరి సర్వేలో 66 శాతం ప్రజలు డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలపగా తాజా సర్వే నాటికి ఈ విషయంలో ప్రజాభిప్రాయం 12.33 శాతం అదనంగా బలపడి సానుకూలత 74.14 శాతానికి పెరిగింది.

డాక్టర్ రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 57 శాతం నుండి 18.65 శాతం పెరిగి తాజాగా 67.63 శాతంగా నమోదు అయింది. జనవరి సర్వేలో ఆసుపత్రులలో అవినీతి ఉందన్న ప్రజలు 63 శాతం నుండి 34 శాతానికి పైగా తగ్గగా తాజా సర్వేలో 41.17 శాతం మాత్రమే అవినీతిని గమనించామని వెల్లడించారు.

# పోటాపోటీ మ్యాచ్‌లో ఆర్సీబిదే విజయం

### 12 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**ముంబయి, ఏప్రిల్ 7:** ఐపిఎల్ 2025 సీజన్‌లో పోటాపోటీగా జరిగిన 20 వ మ్యాచ్‌లో గెలుస్తారనుకున్న ముంబయి ఇండియన్స్‌పై ఆర్సీబీ 12 పరుగుల తేడాతో గెలిచింది. సోమవారం వాంఖడేస్టేడియంలో ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుమధ్య జరిగిన మ్యాచ్‌లో 222 పరుగుల లక్ష్యాన్ని ముంబయి ఇండియన్స్ ఛేదించలేకపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 209 పరుగులుమాత్రమే ఛేదించింది. దీంతో 12 పరుగుల తేడాతోముంబయి ఇండియన్స్ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హార్థిక్ ఆర్సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దేవ్‌దత్‌పడిక్కల్ (22 బంతుల్లో 37 పరుగులు) విరాట్‌కోహ్లీ 42 బంతుల్లో 67 పరుగులు, కెప్టెన్‌రజత్‌పటీదార్ 32 బంతుల్లో 64 పరుగులు, జితేశ్‌శర్మ 19 బంతుల్లో 40 పరుగులుచేయడంతో ఆరీసీబీ నిర్ణీత 20 ఓవర్లలోఐదు వికెట్ల నష్టానికి 221 పరుగులు స్కోరుచేసింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్‌బౌల్ట్ రెండు, హార్థిక్ పాండ్యా 2, విగ్నేష్ పథుర్ ఒక వికెట్‌తీసారు. తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి ఇండియన్స్ ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఉన్నంతసేపు అలరించిన రోహిత్‌శర్మ తొమ్మిది బంతుల్లో రెండుఫోర్లు ఒకసిక్స్‌తో 17 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. విల్‌జాక్స్ 18 బంతుల్లో 22 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 28 పరుగులుచేసినా తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. దీనితో ముంబయి పరుగులు పెంచడంలో ఇబ్బందులు పడింది. ఈదశలో తిలక్‌వర్మ 29 బంతుల్లో 56 పరుగులు, హార్థిక్‌పాండ్యా 15 బంతుల్లో 42 పరుగులు మ్యాచ్‌ను మలుపు తిప్పారు. మ్యాచ్‌ను చివరి ఓవర్‌వరకూ తీసుకెళ్లారు. చివరి రెండు ఓవర్లలో 28 పరుగులు అవసరమైన దశలో హేజిల్‌వుడ్ అదరగొట్టాడు. 19వ ఓవర్‌లో హార్థిక్ పాండ్యా నౌట్‌చేయడంతోపాటు 9 పరుగులుమాత్రమేఇచ్చాడు. చివరి ఓవర్‌లో కృనాల్‌పాండ్యా మూడు వికెట్లు తీసి ఆరు పరుగులుమాత్రమేచేసాడు. దీనితో ఆర్సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నీలో మూడో విజయం రాబట్టింది.



వార్త

మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.

-హెన్రీఫోర్డ్

# పారదర్శకత అంటే ఇదే!


ప్రస్తుత దేశ కాలమాన పరిస్థితులు రీత్యా ఎంతటి వారికైనా కూడా తమ ఆస్తులు బహిరంగపరచడం తప్పదనిపిస్తుంది. ఎందుకంటే పొద్దుటే గుమ్మం ముందు వాలే పాల పాకెట్ల నుంచి తపాలా ఆఫీసు నుంచి వచ్చే ప్రతి పాకెట్టూ సందేహ స్పందమే! ఈ నేపథ్యంలోనే ఒకటి రెండు ఉదంతాలు న్యాయవ్యవస్థను కలచి వేసినా అవి చివరాఖరికి క్లీన్‌చిట్‌లతో బయట పడుతుండటం తెలిసిందే. అప్పుడెప్పుడో 17ఏళ్ల నాడు ఒక న్యాయమూర్తి పై వచ్చిన అభియోగంపై సుదీర్ఘకాల విచారణానంతరం క్లీన్ చిట్ వచ్చింది. కానీ అప్పట్లోనే ఎక్కడో ఏదో జరగకూడనిది జరిగిపోయిందనే అపవాదుతో, ఎన్నో అనుమానాలు రేకెత్తాయి. తాజాగా సుప్రీం జడ్జీలు తమ ఆస్తుల వివరాలు వెల్లడి చేసేందుకు సిద్ధమయ్యారనే చెప్పాలి. ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ నాయకులు తాము పోటీ చేయగలమనుకున్న ప్రతీ ఎన్నికలలోనూ ఆస్తికి సంబంధించిన వివరాలతో అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అందులో పూర్తిగా లేకపోయినా, కొన్నిఆస్తులు తప్పించినా ప్రత్యర్థుల రాజకీయ కేళిలో చిక్కుకుంటారు. తాజా స్వరూపంలో బినామీ పేర్ల మీద ఉన్నాయనుకున్న, ఉన్న ఆస్తులు ప్రకటించకపోయినా పీక పట్టుకుంటుంది. రాను రాను జ్యుడిషియరీలో పనిచేస్తున్న వారు కూడా కళంకితులౌతున్నారన్న ఆరోపణల మధ్య న్యాయవ్యవస్థ మొత్తం నవ్వుల పాలవుతోంది. నిన్న గాక మొన్న న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం మళ్లీ యావత్తు సమాజాన్నీ ఆకట్టుకుంది. ఔరా! విస్మయం కలిగించిన సంఘటన. అయిందేదో అయిందిలే అని సరిపెట్టుకునే విషయం కాదు. అవినీతి మరక అంటని వ్యవస్థగా మనగలిగినప్పుడే సామాన్యుడికి సైతం న్యాయం అందుతుంది. ఇది అసలు సిసలైన న్యాయ సూత్రం. న్యాయవ్యవస్థ ఈ సిద్ధాంతం పరిధిలోనే పని చేయాలి. ఇలాంటి అతి పవిత్రమైన న్యాయ సూత్రాలతో నడపాల్సిన వ్యవస్థకి మరకలంటితే అంతకన్నా ఆత్మహత్యా సదృశ్యమైన సంఘటన మరొకటి ఉండదు. న్యాయవ్యవస్థలోని లోపాలు, పాపాలు, అవినీతిలో కూరుకుపోయిన న్యాయమూర్తుల వ్యవహారాలు అతి స్వల్పమే అయినా, అవి మళ్లీ జనం స్మృతిపథంలో మెదులుతున్నాయి. ఈ నేపథ్యంలో మరి కాస్తో కూస్తో నిజాయితీయే శ్రీరామ రక్షగా భావించేవారు కూడా భుజాలు తడుముకోవాల్సి వస్తోంది.అదివారి తప్పుకాదు. సమాజ సహజ లక్షణం అంతే. కడివెడు పాలల్లో చిన్న ఉప్పు కళిక పడితే ఏమోతుందో. అదే అన్ని వ్యవస్థలకు అంటుకుంటుందని నమ్మేసే జనం ఉన్నారు. బహిరంగంగా చెప్పలేరు. తమ కేసులో తాము అనుకున్న న్యాయం సిద్ధించకపోయేసరికి ముందుగా సందేహించేది వ్యవస్థనే. కానీ దేశవ్యాప్తంగా న్యాయం కోసం కోర్టుకెక్కిన ప్రతి కక్షిదారునికీ తాను అనుకున్న తీర్పు పొందలేనప్పుడు, అప్పటికే వాయిదాలతో విసుగెత్తిన అతగాడికి ముందుగా ఆగ్రహంతో నోటంట వచ్చే తొందరమాట జడ్జి గారిని మేనేజ్ చేసి ఉంటారు అని. ఆ తర్వాత ఆగ్రహం తగ్గే వరకు గతంలో వినవచ్చిన వివిధ ప్రాంతాల జడ్జిల వ్యవహారాలను తవ్వి బయటకి తీస్తుంటారు. ఇప్పుడూ అదేజరిగింది. జడ్జి యశ్వంత వర్మ వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ ఏకంగా నిరసన వ్రతమే చేపట్టింది. జడ్జి ఇంట్లో కోట్లాది రూపాయలు కరెన్సీ నోట్ల కట్టలు దగ్ధమై బయటపడిన విషయాన్ని ఎవరు మాత్రం ఊరుకుంటారు. చిలువలకు పలువలు చేర్చి చర్చించుకుంటారు. జడ్జి వర్మ వ్యవహారం బయటకు రాగానే కొలీజియం కలుగ చేసుకొని ఆఘమేఘాల మీద ఆ జడ్జిని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. దాంతో అలహాబాద్ హైకోర్టు చెత్త బుట్ట ఏమీకాదని, తమ దగ్గరికి జడ్జి వర్మను పంపవద్దని, బదిలీ రద్దు చేయాలని అలహాబాద్ బార్ అసోసియేషన్ ఏకంగా సుప్రీంకోర్టుకే అల్టిమేటం ఇచ్చింది. అయినా యశ్వంత్ వర్మ అలహాబాద్ న్యాయమూర్తిగా చేరిపోయారు. ఇవన్నీ క్రోడీకరించుకొని అత్యున్నత ధర్మాసనం న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోకుండా చూసే పనిలో పడింది. ముందుగా తమ చేతిలో ఉన్న విషయాన్నీ పరిగణనలోకి తీసుకున్నట్లుంది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని సర్వోన్నత న్యాయ స్థానం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్‌కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఏప్రిల్ 3 వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తులంతా సమావేశమై తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇది ఒక ముందడుగుగానే భావించాలి. ఎప్పటికప్పుడు న్యాయవ్యవస్థ పారదర్శకతను జనానికి చెప్పుకుంటూనే ఉండాలి. అప్పుడే ప్రజల్లో న్యాయవ్యవస్థ గురించి గౌరవ భావం పెరుగుతుంది. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియే. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టు జడ్జీలు ప్రమాణ స్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాలి. అయితే వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీం న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానుండడం స్వాగతించదగిన పరిణామం.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### ట్రంప్ సుంకాల ఢంకా?

తమతో వాణిజ్య లావాదేవీలున్న దేశాలన్నింటిపైనా అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సుంకాలఢంకా మోగించారు. ఆ దేశం, ఈదేశం అనిలేదు. పేద దేశాలనీ చూడలేదు. పెద్ద దేశాలనూ వదల్లేదు. అమెరికాకు దిగుమతి అయ్యే ప్రతీ వస్తువు పైనా కనిష్టంగా 10 శాతం నుంచి గరిష్టంగా 49శాతం దాకా సుంకాలను విధించారు. మన భారతదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. ఐరోపా దేశాలపై 20శాతం, చైనాపై 34 శాతం విధించారు. అయితే మన భారతదేశంపై 27శాతం సుంకాలు అదనంగా అమల్లోకి వస్తాయని శ్వేతసౌధంపత్రాల్లో ఉన్నట్లుగా పత్రికల్లో వస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క అమెరికా విధించిన ఈ సుంకాలపై ప్రపంచ దేశాలన్నీ మండిపడుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా

### ఉపాధి దొరకని గ్రామాలు

ఈమధ్య కాలంలో పురపాలికల్లో ఎక్కువ గ్రామాలు విలీనం కావడం వల్ల ఉపాధి హామీ ఆ పురపాలికల చుట్టూ పక్కల గ్రామాలలో ఉండడం లేదు. అయితే పట్టణాలలో జానాభా శాతంపెరుగుతున్న నేపథ్యంలో తాగునీటికి ఇబ్బంది ఫామ్ అయ్యే అవకాశం ఉంటుంది. అయితే పట్టణాలలో కూడా పెద్ద నీటి కుంటల ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో నైపుణ్యశిక్షణ సెంటర్స్ ఫామ్ చేసి యువతకు అందులో శిక్షణ ఇస్తూనే రోజు వారి కూలి చెల్లించాలి తరవాత వారిని స్వయం యజమానులుగా రూపాంతరం చెందించే విధంగా తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ఉపాధ్యాయులకు ప్రోత్సాహం

కాస్త ఆదాయం బాగుండే కుటుంబాలు వారి బిడ్డలు కేవలం ప్రైవేట్ కార్పొరేట్ బడులలోనేఎక్కువ శాతం మార్కులు తెగలరని, వృత్తివిద్యా కోర్సులకు కార్పొరేట్ సంస్థలు చేసేవిపరీత ప్రచారానికి మొగ్గుచూపుతున్నారు. ఒక విద్యార్థి తన క్రమశిక్షణ, చదువుపై శ్రద్ధ, ఉపాధ్యాయుల నుండి ఎన్నో విషయాలు నేర్చుకొనే తత్వం ఉన్నప్పుడు పోటీ పరీక్షల విషయంలో ఉన్నత ర్యాంక్ పొందగలరు. అజమాయిషీ, ఉపాధ్యాయులకు కూడా తగిన గుర్తింపు, ఉత్సాహం పెంచితే ప్రయోజనాలు సాధించవచ్చు.

- బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### వక్ఫ్‌బిల్లుకు ఎపి ఆమోదం

వక్ఫ్‌బిల్లు సవరణ చట్టానికి దక్షణాది రాష్ట్రాలు తమ వ్యతిరేకతను ఓటింగ్ ద్వారా తెలియజేయగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం తన ఆమోద ముద్రను వేసింది. అలాగే పార్లమెంటు సీట్ల డిలిమిటేషన్ విషయంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌నిర్వహించిన సమావేశానికిఆంధ్రప్రదేశ్ హాజరు కాలేదు. కాదు కూడా. కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా, ఏ చట్టం చేసినా తప్పక ఒప్పుకోక తప్పదు. తెలుగుదేశం ప్రభుత్వం బి.జె.పి.తో కూడిన ఎన్.డి.ఎ. భాగస్వామి. తెలుగు రాష్ట్రం విడిపోయిన తరువాత ఎ.పి. దేశంలోనే అతి బీద రాష్ట్రం అయిపోయింది. రాష్ట్రం గత దశాబ్ద కాలంగా ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదు. రాజధాని లేదు. పరిశ్రమలు లేవు. పోలవరం ప్రాజెక్టు అలానే ఉంది. రోడ్లు, వంతెనలు మొదలైనవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇవన్నీ పూర్తి చేయాలంటే కోట్లాది రూపాయలు కావాలి. రాబడి లేదు. ఖర్చు విపరీతం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అనేక దారులు పరిశీలిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### గురుకులాలలో డిప్యూటేషన్ రద్దు చేయాలి

గురుకులాలలో టీచర్స్ పోస్టులను గత సంవత్సరంలో 9210 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. సంవత్సరం పూర్తి కాకముందే మళ్లీ డిప్యూటేషన్ అని అధికారులు అంటున్నారు ఈ విధానానికి స్వస్తి పలకాలి. సాంక్షన్ అయిన పోస్టులను కూడా విధులు నిర్వహిస్తున్నవారిని వేరే ప్రాంతానికి డిప్యూటేషన్ అని పంపించడంసరికాదు. ఈవిధానాన్ని రద్దుచేయాలి. డిప్యూటేషన్ విధానం వలన వికలాంగులైన టీచర్స్ లెక్చరర్స్, మహిళా టీచర్స్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారు. కనుక వీరికివచ్చే విద్యాసంవత్సరం డిప్యూటేషన్ రద్దుచేసి ఎక్కడ పోస్టులుంటే అక్కడనే ఉండేవిధంగా చూడాలి.

- రాపాక, రవీందర్ జనగాం

### భూములను అమ్ముకుంటున్న ప్రభుత్వాలు!

భారతదేశంలో మధ్యభాగంలోని నివసిస్తున్న ముస్లింలు వారికి కేటాయించబడిన, వారుసంపాదించుకున్న భూములపై రాజ్యాంగ సవరణ పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిదికాదు. తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ యూనివర్సిటీ భూము లను అమ్ముకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం చూస్తున్నది. పూర్వం భూములను వ్యక్తులు అమ్ముకునేవారు ఇప్పుడు ప్రభుత్వాలు ప్రభుత్వాధి నేతలేచేస్తున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

# సంకటమొకటి! సందేహమొకటి!!

మైనార్టీ వెల్‌ఫేర్ హెడ్స్ ఈ బిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్ ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపి ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గని పక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్‌బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు.



రావులపాటి సీతారాంరావు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు విషయాలు దేశంలోని ఇతర రాష్ట్రాల మాటేమోకాని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, విమర్శలకు దృష్టిలో సంకట పరిస్థితులు కల్పించాయి. మొదటిది డీలిమిటేషన్ ఎక్స్‌ర్‌సైజ్‌కు సంబంధించినది. రెండవది వక్ఫ్ బిల్లు. కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్‌కు సంబంధించిన ఎక్స్‌ర్‌సైజ్ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుకూలతనే ప్రదర్శించారు. తమిళనాడు సి.యం, ఎం.కె స్టాలిన్, దాదాపు దక్షిణాది ప్రాంతాల తరపున అన్నట్లుగా వ్యతిరేకతను ప్రదర్శించి, అవిరామ పోరాటాన్ని సాగించారు. అయితే ఈ డీలిమిటేషన్‌కు అనుకూలత తెలుపుతూనే, డీలిమిటేషన్ జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయించే అవకాశం ఉన్నందున, ఇంతకుమునుపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 'పాపులేషన్ ఎక్స్‌ప్లోజన్'ను గురించి విస్తృతంగా జనబాహుళ్యంలో ప్రచారం చేసి ఉండటం వల్ల ఇప్పుడున్న ఎన్.డి.ఏ అనుబంధంతో 'పాపులేషన్ గ్రోత్'ను గట్టిగా సమర్థించడంతోపాటు, అనుకూలతను ప్రదర్శించడం విశేషం. రాజకీయ నైపుణ్యంతో ముఖ్యమంత్రి రెండింటిలోని మంచిని వెలికితెచ్చే ప్రయత్నం చేశారు. దీనివల్ల కేంద్రాన్ని, ఎన్.డి.ఏ మెంబరుగా తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఏ స్టాండ్‌ను సమర్థించడంతోపాటు, జనాభా పెరుగుదల సాధించడానికి, ఫామిలీ ప్లానింగ్' అవసరం ఎంత మాత్రం ఆచరణీయం కాదు. జనాభా పెరుగుదల అవశ్యం అని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ సంకేతం ఎక్కువ అధికారికంగా ఇవ్వడం వల్ల రాజకీయంగా ఎక్కువ నష్టపోని పరిస్థితిని కల్పించుకోగలిగారు. అంతేకాదుదక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌తోసహా వయసు మళ్లినవారి సంఖ్య ఎక్కువగా ఉండే సమస్యను ఎదుర్కొంటున్నారు. యువత తగ్గిపోతున్నది. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే అందుకే జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తున్నట్లుగా, చంద్రబాబు చెప్పారు. ఈమధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాలలో 2026 సెన్సస్ తర్వాత డీలిమిటేషన్ ప్రాసెస్ పూర్తయితే, అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ దామాషా ప్రకారం 75 సీట్లు పెరుగుతాయి. ఆడవారికి సీట్లు అసెంబ్లీలో ఎక్కువవుతాయని కూడా చెప్పడం జరిగింది. అయితే బీహార్, యుపితో సమానంగా తెలుగు రాష్ట్రాల లోక్‌సభ సీట్లు పెరుగుతాయన్న నమ్మకం చాలా మందికి కలగటం లేదు. ఎంతో కొంత పెరుగుతాయన్న నమ్మకంతో ఎన్‌డిఏలో ఉండటం చేత టి.డి.పి ఈ ప్రతిపాదనను రాజకీయంగా సమర్థించక తప్పటం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా పెంపుదల చర్యకు అనుగుణంగా చాలా సంవత్సరాల నుంచి అమలులో ఉన్న నిబంధన) ఇద్దరుకంటే ఎక్కువగా పిల్లలువున్న లోకల్ బాడీ ఎన్నికలలో పోటీ చేయడం డిస్క్వాలిఫై అయ్యే రూల్ ఇప్పుడు తీసేసారు. వక్ఫ్‌బిల్లు విషయానికి వస్తే ఆ ఎమెండ్‌మెంట్ బిల్లు రాజ్యసభలో 14 గంటల డిబేట్ తర్వాత (4 ఏప్రిల్ నాడు) ఆమోదించబడింది. లోక్‌సభ ఆమోదంఅంతకు ముందే లభించింది. 128 మంది అనుకూలంగా 95మంది వ్యతిరేకంగా ఈ బిల్లుకు ఓటేశారు. ప్రభుత్వం ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా తేవటంలేదని, కేవలం వక్ఫ్‌ఆస్తుల విషయంలో పారదర్శకత పాలనాపరంగా తేవడానికే అని స్పష్టపర్చింది. అయితే 'ముస్లింలు మాత్రం సెకెండ్ రేట్ సిటిజన్స్'గా మార్చటానికే అని బిల్లు వారికి ఆమోదయోగ్యం కాదని విమర్శించింది.




ఈ బిల్లుచట్టంగా ఆమోదించబడితే తెలుగు రాష్ట్రాలలో ముస్లింలు ఏ రాజకీయ పార్టీని విశ్వసిస్తారనే చర్చవిస్తృతంగా జరుగుతూనే ఉంది. ముస్లింలు రెండు రాష్ట్రాలలో గణనీయంగా ఉండటం చేత వారి ఓటు బ్యాంక్ ఎటువైపు మొగ్గుతుంది రాబోయే ఎన్నికలలో అన్నదే ఆసక్తికరంగా ప్రస్తుతం జరిగిన లోక్‌సభ రాజ్యసభ బిల్లును పాస్ చేయటంతో మారింది. ఎ.పిలో కూటమిలోని పార్టీలు బిల్లు కోసం తేడాలేకుండా ఓటువేశారు. బిల్లు పార్లమెంటులో తెచ్చినది అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి అవసరం చేత! అయితే అటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇటు విపక్షంగా ఉన్న బి.ఆర్.ఎస్ ముస్లిం ఓటర్లు తమ వైపే మొగ్గాలని తాపత్రయపడుతున్నారు. కాంగ్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా ఉండటం చేత తెలంగాణలోని అధికార పక్షానికి ఇబ్బంది లేదు. అదే విధంగా మజ్లీస్ ఒవైసీ పార్టీకి కూడా ఆ పార్టీ ముస్లింలకు అనుకూలంగా ఎల్లవేళలా పనిచేసే పార్టీ కావడంతో వారి ఓటు బ్యాంక్ ఎప్పుడూ చెక్కుచెదరలేదు. కానీ బి.ఆర్.యస్‌తోపాటు ఇతర పార్టీలకు ఇబ్బంది కలిగించే విధంగా ఓట్లు పోలింగప్పుడు చెదిరిపోయాయని పరిశీలకులు భావిస్తున్నారు. సంఖ్యాపరంగా రాజ్యసభలో సభ్యుల ఓట్లు పార్టీలపరంగా పడ్డట్లు లెక్కలలో కనపడటం లేదు. 128 మంది బిల్లుకు అనుకూలంగా, 95మంది వ్యతిరేకంగా ఓట్లు వినియోగించుకున్నారు. ఇది విపక్షానికి ఆశ్చర్యం కలిగించే పరిణామమే. ఇండియా బ్లాక్‌కు 81 మంది మాత్రమే ఉన్నారు. బిజెపి 98 మెంబర్లకంటే తక్కువ. ఆరుగురు వారివారి కారణాల వల్ల ఓటింగ్‌లో పాల్గొనలేదు. బిల్లుకు వ్యతిరేకంగా ఎఐఎడియంకే, బిఆర్‌యస్, వైఎస్‌ఆర్‌సిపి, బిజెడిసభ్యులు వేసి ఉండవచ్చు. లోక్‌సభలో వక్ఫ్‌బోర్డు సపోర్టు విషయంలో వివిధ పార్టీలు భిన్నమైన తీరు కనపర్చాయి. జనతాదళ్(యు) శివసేన పూర్తి సపోర్టుఇచ్చింది. లోక్ జనశక్తిపార్టీ (రామ్‌విలాస్) జాగ్రత్తగా సపోర్టు ఇస్తే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలకు వక్ఫ్‌బోర్డు కంపోజిషన్ విషయంలో కొంత వెసులుబాటు కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ముస్లింలకు కూటమిలోని పార్టీలు ఏవిధంగా ఇంతకు పూర్వం సహాయపడింది కూడా లోక్‌సభలో ఈ పార్టీలు ప్రస్తావించడం జరిగింది. రామ్‌విలాస్ (యల్.జె.పి) ప్రభుత్వాన్ని పొగడకుండా బిల్లులో పారదర్శకత,బాధ్యత ఉండటం వల్లసపోర్టు చేస్తున్నట్లు చెప్పారు. అయితే మెజార్టీ ముస్లిం ఎంపీలు, వక్ఫ్‌బోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించడాన్ని వ్యతిరేకించారు. అసదుద్దీన్ ఓవైసీ రాజ్యాంగ విధానాలను ఈబిల్లు వ్యతిరేకిస్తుందని అభిప్రాయపడ్డారు. కొందరుటిటిడి (తిరుమల బోర్డు) ప్రస్తావన కూడా తెచ్చి ఆబోర్డులో ముస్లింలకు ప్రాతినిధ్యం లేదుకదా మరి ఈబోర్డులో నాన్ ముస్లింలకు ప్రాతినిధ్యం ఎందుకని తప్పుపట్టారు. కాంగ్రెస్ ఎంపిలు, డియంకే ఎంపిలు, సుప్రీంకోర్టుకు న్యాయం కోసం ఈ బిల్లుకు వ్యతిరేకంగా వెళ్తామని చెప్పారు. మైనార్టీ వెల్‌ఫేర్ హెడ్స్ ఈబిల్లును వ్యతిరేకించడానికి కలిసిపోరాడేందుకు నిశ్చయించుకున్నారు. నాన్‌ముస్లిం ప్రాతినిధ్యం బోర్డులో మెజార్టీగా ఉండదు. కాబట్టి భయపడాల్సిన అవసరంలేదని యూనియన్ మైనార్టీ ఎఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇవ్వటం విశేషం. మొత్తానికి ఎన్.డి.యే కూటమి బిజెపిఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు, ఎమెండ్‌మెంటు బిల్లునూ రెండు సభలలోనూ ఆమోదింపచేసుకొని విపక్షాలపై విజయాన్ని సాధించుకున్నట్లుగా పరిగణించవచ్చు. కానీ ప్రత్యేకంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందని, తగ్గనిపక్షంలో ఉత్తరాది సభ్యులస్థాయిలో బహుళ సంఖ్యలో పెరగదన్న అభిప్రాయం. ముస్లింవర్గాలకు వక్ఫ్‌బోర్డు ఎమెండ్‌మెంటుచట్టం అన్యాయం చేస్తుందన్న అనుమాన నివృత్తిలో కేంద్రం ఏవిధంగా తీరుస్తుందో ఇప్పుడే ఎవరూ అంచనా వేయలేదు. కూటమి ప్రభుత్వానికి ఈ రెండు సమస్యలు పెద్దవి కాకుండా చూసుకోక తప్పదు. •

# దేశాభివృద్ధిలో వైద్యరంగం పాత్ర

డి జె మోహన రావు

దేశాభివృద్ధి ప్రజల ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తుల్లాంటి అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యం అంటే కేవలం ఎటు వంటి ఆరోగ్య సమస్యలు లేకపోవడమేకాదు. మనిషి శారీర కంగాను, మానసికంగాను, సామజికంగాను, ఆర్థికంగాను, తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. నానాటికీ దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. కాలుష్యం వాతావరణ సంక్షోభానికి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూ రం చేస్తోంది. వాయుకాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140దేశాలు తమ రా జ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం లేదా ఆచరణలో పెట్టడం గానీలేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైనగాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఉంది. మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పిస్తుంది. పశ్చిమ్ బంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోరు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్య మని, ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. అలాగే పర్మానంద్‌కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో బాధితుడు అమాయకుడైనా,నేరస్థుడైనా సరే తగిన నైపుణ్యంతో ప్రాణాలను రక్షించడం వైద్యుని వృత్తిపరమైన బాధ్యత అని తెలి పింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పిం చింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబం ధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపు గా దేశ జనాభాలో 11.4శాతం మధుమేహంతో జీవిస్తు న్నారని 'లాన్సెట్' తెలిపింది. దాదాపు 13.6 కోట్ల మందికి ప్రీడయాబెటీస్ ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ అధ్యయనాలు తెలుపుతున్నాయి. వీటికి సాధారణ దయాబెటిస్ అదనం. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణప్రాంతాల్లోనే మధుమే హం ఎక్కువ. దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పౌష్టికాహార లోపం మరోసవాలు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకుతగిన బరువులేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గబరువు లేరు. 3శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచం లో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యం పై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకు రావడంద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలి అనిజాతీయ ఆరోగ్య విధానం 2017 తెలిపింది. ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. •

# చదువు భారం కాదు.. భవిష్యత్తుకు భరోసా

జి. అజయ్ కుమార్

పేదవాడు అయినా, ధనికుడు అయినా తమ పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు. చదువంటే పుస్తకాలు, మార్కులు, ఉద్యోగాలు మాత్రమే కాదు నిన్ను నువ్వు సంస్కరించుకునే సాధనం, నీ మీదనీకు నమ్మకాన్ని కలిగించే ఆయుధం, విలువలను నేర్చుకునే అస్త్రం. సమాజంలో నిన్ను నువ్వు ఉన్నంతగా తీర్చిదిద్దుకోవడానికి వున్న అవకాశం. చదువు అనేది వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధనం. అయితే, సమకాలీన పరిస్థితుల్లో, విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నారు. అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి. మార్కుల పోటీ, ర్యాంకుల ఒత్తిడి, సామాజిక, కుటుంబ ఒత్తిళ్ళ, ప్రస్తుత విద్యావిధానం వీటిలో కొన్ని. కానీ, చదువు అసలు ఉద్దేశం ఇదికాదు. చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అత్యంత శక్తివంతమైన మార్గం. నిన్ను ఉన్నస్థితిని నుండి ఉన్నతస్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం. పేదరికాన్ని, సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయుధం. అలాంటి విద్య భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచిగా మారాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి. విద్యార్థులపై తల్లిదండ్రులు, సమాజం, స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు. ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సిన వారు, మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. ఇది విద్యార్థుల్లో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మాత్రమే కొలవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్పును అవగాహన చేసుకునే అవకాశం తగ్గిపోతుంది. మన విద్యావిధానం బోధనా పద్ధతులు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నాయి. విద్యార్థులు గ్రహించేందుకు, అర్థం చేసుకునేందుకు సులభంగా ఉండేవిధంగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపంఉంది. బట్టి చదువులు, విద్యార్థిని ఒత్తిడిలో నెడుతున్నాను, కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది. విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులకు విరుద్ధంగా, కోర్సులను లేదా విద్యావిధానాన్ని ప్రేరేపించడం, వారికి ఇష్టమైన కోర్సులలో కాకుండా తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దడం వల్ల తెలియకుండానే విద్యార్థులు ఒత్తిడికిలోనై చదువులో రాణించలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు, ఇది జీవిత నైపుణ్యాలను, మానసిక స్థైర్యాన్ని, సామాజిక అవగాహనను కూడా అందించాలి. కానీ మన వ్యవస్థలో దీనికి తగిన ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. మంచి విద్యవల్ల మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగుతుంది. సమాజంలో గౌరవం హోదా లభిస్తాయి. చదువుద్వారా విశ్లేషణాత్మక ఆలోచనా విధానం పెరుగుతుంది. సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెరుగుతుంది. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కనే ధైర్యం వస్తుంది. అలాగే ఏదైన సాధించగలమనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు ద్వారా ప్రజల్లో సమానత్వం, అవగాహన, బాధ్యతలు పెరుగుతాయి. ఒక సమర్థమైన పౌరుడిగా ఎదగడానికి ఇది తోడ్పడుతుంది.



మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకునే సామర్థ్యాన్ని పొందగలడు. భావవ్యక్తీకరణ పెరుగుతుంది, మంచి ఏదో చెడు ఏదో నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక మంచి విద్యతో ఎదిగిన వ్యక్తి తన కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాడు. తద్వారా సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు విలువలు ఏర్పడతాయి. వారి వారసత్వం కూడా ఉన్నత విలువలతో సమాజాభివృద్ధికి తోడ్పడే అవకాశం వుంది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందించాలి. పరిశోధనాత్మకంగా విద్యను రూపొందించడం వల్ల వారు ఇష్టంగా నేర్చుకుంటారు. వారికి సులభంగా అర్థమవుతుంది. విద్యార్థులను ర్యాంకుల కోణంలో కాకుండా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసేవిధంగా ప్రోత్సహించాలి. వారిలోని సహజ నైపుణ్యాలను గుర్తించి అందులో ఎదిగేలా తోడ్పాటును అందించాలి. ప్రతివిద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా విద్యను అందించాలి. వినూత్న పద్ధతిలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి. దాని వలన విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తి మరింత పెరుగుతుంది. పిల్లలపై ఒత్తిడిని తగ్గించి, వారి అభిరుచులను ప్రోత్సహించేలా తల్లిదండ్రులు మారాలి. వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశగా ప్రోత్సహించాలి. అంతేకానీ తమ ఇష్టాలను పిల్లలపై బలవంతంగా రుద్దడం చేయకూడదు అది చాలా ప్రమాదం. గ్రామీణ ప్రాంతాల్లో విద్యనుఅందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావాల్సిన వనరులను అందించాలి. విద్యార్థులు చదువుతోపాటు కళల్లో, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి. నేడు చదువు కార్పొరేట్ కబంధహస్తాలలో వ్యాపారంగా మారింది. ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలని స్థోమతకు మించి అప్పులు చేసి మరి కార్పొరేట్ విద్యాలయాలలో చదివిస్తున్నారు. అది చాలావరకు పిల్లలపై ఒత్తిడిని తల్లిదండ్రులపై అప్పులను పెంచుతుంది. చివరికి తల్లిదండ్రుల అంచనాలు అందుకోలేక పిల్లలు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి, ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగిలిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వాటిపై దృష్టి పెట్టి సర్కారుబడులలో నాణ్యమైన విద్యను అందించి అలాగే కార్పొరేట్ విద్య కూడా మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా చూస్తే నాణ్యమైన, విలువలతో కూడిన చదువు అందరికి అందే అవకాశం ఉంటుంది. డబ్బు ఎలాగైనా సంపాదించవచ్చు కానీ సమాజంలో గౌరవం, హోదా, విలువలు, సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవుతుంది అనేది అక్షర సత్యం. చదువును విలాసవంతమైన వస్తువుగా మారకుండా నిత్యావసర వస్తువులా అందరికి అందుబాటులో వుండేలా చూడాలి అప్పుడే వ్యవస్థలో మార్పువస్తుంది. అది భవిష్యత్తును తీర్చిదిద్దే వరం. విద్యార్థులు ఆనందంగా నేర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి. విద్యాపరంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. చదువును భయపడే అంశంగా కాకుండా, ఆసక్తిగా నేర్చుకునే అంశంగా మార్చినప్పుడు, అది నిజమైన అభివృద్ధికి దారితీస్తుంది. విద్యార్థులు చదువును ఒత్తిడిగా కాకుండా, ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించేఆయుధంగా చూడాలి మార్కుల ఫలితాలు, ర్యాంకుల ఆధారంగా చదువును చూడకూడదు, పరీక్షల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా పిల్లలకు తల్లిదండ్రులు, సమాజం, విద్యాలయాలు మద్దతుగా నిలవాలి. అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా వుంటుంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన అసలైన సంపద విలువలతో కూడిన విద్య సంస్కారంతో కూడిన చదువు మాత్రమే. అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మళ్లిస్తుంది. •

# పెట్రో,డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ సుంకం పెంపు

## రిటైల్ ధరలపై ఎలాంటి ప్రభావం ఉండదన్న కేంద్రం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7:** కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌పై రెండురూపాయలు చొప్పున ఎక్సైజ్ సుంకం పెంచింది. లీటరుకు రెండురూపాయలు చొప్పునపెరుగుతుంటే రిటైల్‌ధరలు కూడా ఆమేరకు పెరుగుతాయన్న భయాందోళనలను కేంద్రం కొట్టివేసింది. ఇది సుంకాల్లో పెంపు మాత్రమేనని రిటైల్‌ధరల్లో ఎలాంటి మార్పులు ఉండవని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్పష్టం చేసాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ఈసుంకాలు సర్దుబాటు అవుతాయని వెల్లడించింది. ఇప్పటివరకూ చూస్తే పెట్రోలుపై లీటరుకు 13రూపాయలు, డీజిల్‌పై పదిరూపాయల వరకూ పెంచింది. మంగళవారం నుంచి కూడా పెంచిన ధరలు అమలులోకి వస్తాయని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. పన్నుల్లోను, సుంకాల్లోను ఎలాంటి మార్పులు వచ్చినా అవి వినియోగదారులపైనే భారం పడుతోంది. అయితే కేంద్రం మాత్రం ఈ పెంచిన ధరలు వినియోగదారులపై ఎలాంటి ప్రభావం ఉండదని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మార్పులు ఉంటున్నందున కస్టమర్లకు భారం కాబోదని చెపుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురుధరలు 2021 ఏప్రిల్‌నుంచి కూడా భారీ గానే తగ్గాయి. అమెరికా, చైనాలు మాంద్యం భయాలతో



ఉండటంతో చమురు డిమాండ్ కూడా తగ్గుతుందన్న అంచనాలున్నాయి. బ్రెంట్ ఫ్యూచర్స్‌లో కూడా 2.43లేదా 3.7 శాతంచొప్పున తగ్గి బ్యారెల్‌కు 63.15డాలర్లుగా నిలిచాయి. సోమవారం యుఎస్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ఫ్యూచర్స్ 2.42 డాలర్లుకాన లేదా 3.9 శాతంగాని తగ్గి 59.57 డాలర్లుగా నిలిచినట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలోని చమురు అవసరాలన్నీ కూడా భారత్ దిగుమతులపైనే ఆధారపడి ఉందన్న సంగతి తెలిసిందే. అయితే పెరిగిన ధరలు రిటైల్ మార్కెట్‌పై ప్రభావం ఉండదని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 11 ఏళ్ల మోడీ పాలనలో ఎక్సైజ్ సుంకాన్ని అంతర్జాతీయ ధరలు తగ్గినపుడల్లా పెంచుతూ వచ్చింది. 2014 నవంబరునుంచి 2016 జనవరివరకూ చూస్తే ఎక్సైజ్‌సుంకం పెంచుతూ వచ్చింది. తొమ్మిదిసార్లు సుంకం పెంచింది. ఈ తొమ్మిది సార్లలో పెట్రోలోరేటు 11.77 రూపాయలు పెరిగితే డీజిల్ 13.47 రూపాయలు పెరిగింది. దీనితో ఎక్సైజ్ సుంకాల వసూళ్ల ద్వారా 2.42 లక్షలకోట్లుగా 2016–17లో సమకూరింది. అలాగే 2017 అక్టోబరులో కేంద్రం ఎక్సైజ్‌సుంకం రెండురూపాయలు తగ్గించింది. ఆ తర్వాత 1.50 రూపాయలు చొప్పున తగ్గించింది. ఆ తర్వాత 2019 జులైలో లీటరుకు రెండురూపాయలు పెంచింది. 2020 మార్చి 2020 మేనెలల్లో వరుసగా 13 రూపాయలు 16 రూపాయలు చొప్పున పెంచింది. ఆ తర్వాత కాలంలో రూ.13, రూ.16 చొప్పున తగ్గిస్తూ వచ్చింది. ప్రస్తుతండిల్లీలో లీటరుపెట్రోలు రూ.94.77లు, డీజిల్ లీటరు రూ.87.67గా కొనసాగాయి.





## బద్లాపూర్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు ఆగ్రహం

**ముంబయి, ఏప్రిల్ 7:** మహారాష్ట్రలోని థాణెజిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై గత ఏడాది సెప్టెంబరులో జరిగిన లైంగిక దాడికేసు సంచలనం అయింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అక్షయ్‌షిండే ఆ తర్వాత పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. దీనిపై ముంబయి హైకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీచేసింది.కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై రెండురోజుల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహారాష్ట్ర సర్కారును ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌పై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని క్రైమ్‌బ్రాంచ్ జాయింట్ పోలీస్‌కమిషనర్‌కు సూచించింది.జస్టిస్ రేవతి, మోహిత్‌దేరే, డాక్టర్ నీలగోఖలేతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఈకేసులో ఇప్పటివరకూ రాష్ట్రప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి చర్యలు రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయవ్యవస్థపై సామాన్యుల విశ్వాసం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరపు న్యాయవాది అమిత్‌దేశాయ్ దీనిపై వివరణ ఇస్తూ ఈ కేసును ఇప్పటికే సిబిఐ దర్యాప్తు చేస్తోందన్నారు. విస్తృతదర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటుచేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలన్నారు. అయితే ఇందుకు హైకోర్టు బెంచ్ నిరాకరించింది.రెండురోజుల్లోగా సిట్‌కు అన్ని పేపర్లను సిఐడి అందచేయాలని ఆదేశించింది.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడి: 32 మంది మృత్యువాత

**టెల్‌అవీవ్, ఏప్రిల్ 7:** ఇజ్రాయెల్–హమాస్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుసదాడులతో పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజాస్ట్రిప్‌పై టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువమంది చిన్నారులు, మహిళలే ఉన్నారని తెలిపారు. ప్రతిగా ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ రాకెట్లతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ వరుస దాడుల వల్ల గాజాలో ఆహార, ఔషధ నిల్వలు తగ్గుతున్నాయని రోజురోజుకు పరిస్థితులు నిరాశాజనకంగా మారుతున్నాయని ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ వారంలో గాజా, సిరియాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో 64 మంది మృతి చెందారు. గాజాలోనే 55 మంది పాలస్తీనియులు మరణించారని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. తాజా వైమానిక దాడుల్లో మరణించిన వారిలో ఒక కుటుంబానికి చెందిన 9 మందితోపాటు ఐదుగురు పసిపిల్లలు, నలుగురు మహిళలు కూడా ఉన్నారని తెలిపాయి. హమాస్‌తో 17 నెలలుగా కొనసాగుతున్న పోరులో ఈ యేడాది జనవరి నుంచి కాల్పుల



విరమణ అమలులో ఉన్నా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతో దాడులకు పాల్పడాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తమ సైన్యాన్ని ఆదేశించినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు ఇటీవల ఆయన ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్‌అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17 శాతం టారిఫ్‌లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

## విరాళాల్లో ఎక్కువ బిజెపికే..


### నివేదికలు బయటపెట్టిన ఎడిఆర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** జాతీయ పార్టీలు 2023–24 సంవత్సరంలో సాధించిన విరాళాలను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్) బయటపెట్టింది. ఈప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అత్యధిక విరాళాలు అందాయి. ఆ పార్టీకి రూ.2243కోట్లు సమకూరాయి. ఇక అన్నిపార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం రూ.2544.28 కోట్లుగా ఉంది. గత ఏడాది ఈసంఖ్య రూ.12,547 కోట్లుగా ఉంది. ఈ ఏడాది వచ్చిన మొత్తం వారళాల్లో ఒక్క కాషాయపార్టీయే 88శాతం వరకూ వచ్చాయి. విరాళాల్లో 211 శాతంపెరుగుదల కనిపించింది. ఇక ఆ తర్వాత రూ.281 కోట్లతో కాంగ్రెస్



రెండోస్థానంలో ఉంది. ఆమ్ ఆద్మీపార్టీ, సీపిఎం నేషనల్ పీపుల్స్ లాంటిపార్టీలకు తక్కువ మొత్తంలో విరాళాలు వచ్చాయి. ఇక బిఎస్పీ మరోసారి తమకు ఎలాంటి విరాళాలు రాలేదని ప్రకటించింది.

# ట్రంప్ టారిఫ్‌ల దెబ్బతో అమెరికాకు తగ్గనున్న భారత్ ఎగుమతులు



**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్‌పై భారీగానే ఉండబోతోంది. ఈ ప్రభావంతో ఆ దేశానికి ఈ యేడాది భారత్ నుంచి ఎగుమతుల విలువ తగ్గనుందని ప్రముఖ డేటా అనాలసిస్ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ అంచనా వేసింది. అమెరికా సుంకాలు పెరగడం వల్ల సముద్ర ఉత్పత్తులు, బంగారం, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాల నుంచి భారత్ చేసే ఎగుమతుల విలువ ఈ యేడాది 5.76 బిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే ఎంపిక చేసిన ఉత్పత్తి విభాగాల్లో భారత్‌కున్న పోటీతత్వం కొన్ని నష్టాలు తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంది. స్వల్ప లాభాలు సాధించగల రంగాల్లో వస్త్ర తయారీ, దుస్తులు, సిరామిక్ ఉత్పత్తులు, అకర్బన రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులు ఉన్నట్లు వెల్లడించింది. ప్రతీకార సుంకాల చర్యల్లో భాగంగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. 'వివరణాత్మక వాణిజ్య డేటా, టారిఫ్ షెడ్యూళ్ల ప్రకారం.. 2025లో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో 5.76 బిలియన్ డాలర్లు లేదా 6.41 శాతం క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నాం' అని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వెల్లడించింది. 2024లో అమెరికాకు భారత ఎగుమతుల విలువ 89.81 బిలియన్ డాలర్లుగా ఉంది. అనేక కీలక ఉత్పత్తి రంగాల ఎగుమతుల్లో తగ్గుదల కనిపించే అవకాశం ఉందని జిటిఆర్ఐ అంచనా వేసింది. చేపలు, ఇతర సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 20.2 శాతంచ ఇనుము, ఉక్కు ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తుల ఎగుమతులు 18 శాతం, వజ్రాలు, బంగారం ఉత్పత్తులు 15.3 శాతం, వాహనాలు, విడిభాగాల ఎగుమతులు 12.1 శాతం, ఎలక్ట్రికల్, టెలికాం, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఎగుమతులు 12 శాతం మేర తగ్గే అవకాశం ఉందని వివరించింది.

## సిఎం పదవిపై స్పష్టత ఇస్తేనే కెపిసిసి వదిలేస్తా..

### హైకమాండ్‌కు స్పష్టం చేసిన డికె శివకుమార్



**బెంగళూరు, ఏప్రిల్ 7:** కర్ణాటక కాంగ్రెస్‌లో మరో కుమ్ములాట రేగింది. కర్ణాటక పిసిసి అధ్యక్షపదవి వీడేందుకు డికెశివకుమార్ ససేమిరా అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆయన తేల్చి చెప్పారు. రెండురోజుల ఢిల్లీపర్యటన తర్వాత ఆయన బెంగళూరుకు తిరిగివచ్చారు. ఢిల్లీ పర్యటనలతో శివకుమార్‌తోపాటు సీఎం సిద్ధరామయ్య ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి పెద్దలను కలిసారని సమాచారం. తనకు సీఎం పీఠం విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకూ కెపిసిసి అధ్యక్షపదవిని వీడేదిలేదని అధిష్టానానికి డికె స్పష్టంచేసినట్లు పార్టీ వర్గాలు చెపుతున్నాయి. దీనితో ఈ ఏడాది చివరిలో జరగనున్న జిల్లాపరిషత్, తాలూకా పంచాయితీల ఎన్నికలు ముగిసేవరకూ కెపిసిసి నాయకత్వ మార్పులేనట్లేనని సీఎం సిద్ధరామయ్య ఆతని వర్గం మంత్రులకు ఎఐసిసి పెద్దలు తెలియజేసారు. కెపిసిసి అధ్యక్షుడిగా డికె పొడిగింపు ఇవ్వనున్నట్లు పరోక్షంగా సిద్ధరామయ్య మంత్రులకు ఢిల్లీపెద్దలు సంకేతాలిచ్చినట్లు తెలిసింది. డికెఎస్‌ను పిసిసి పదవినుంచి తప్పించాలని పలువురు మంత్రులు కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. సీఎం పీఠానికి పోటీగా మారిన డీకేకు చెక్‌పెట్టేందుకు సిద్ధరామయ్య వారికి పరోక్షంగా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. సిద్ధరామయ్యకు సన్నిహితుడైన మంత్రి కెఎన్ రాజన్న ఒక వ్యక్తి ఒక పదవి అనే పార్టీ విధానాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే హనీట్రాప్ వివాదంలో చిక్కుకోవడంతో రాజన్న ఈ మధ్య వెనక్కి తగ్గారు. ఈ పదవిని ఆశిస్తున్న మంత్రి సతీశ్‌జర్కిహోళి కూడా బాహాటంగానే కెపిసిసి అధ్యక్షమార్పుపై వ్యాఖ్యలు చేస్తున్నారు. కెపిసిసి చీఫ్‌పదవిని వదిలేందుకు డికే సుముఖంగా లేరని తెలుస్తోంది. మొదటి నుంచి తాను ఆశిస్తున్న సీఎం పీఠం దక్కక ఉన్న పదవి కూడా ఊడిపోతే పార్టీలోప్రభుత్వంలో తన పరపతి తగ్గిపోతుందని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.


आईआरईएल (इंडिया) लिमिटेड
IREL (ఇండియా) లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
రేర్ ఎర్త్స్ డివిజన్, కోచి, కేరళ, ఇ-మెయిల్: purchase-red@irel.co.in
CIN: U15100MH1950GOI008187
An ISO 9001:2015, ISO 14001:2015 & ISO 45001:2018 Company

టెండర్ ప్రకటన

IREL (ఇండియా) లిమిటెడ్, రేర్ ఎర్త్స్ డివిజన్ ఈ దిగువ ఐటమ్/పని వివరణకు టెండర్ కోరుతోంది:

| ఐటమ్ / పని వివరణ | GEM పోర్టల్‌లో టెండర్ లభ్యత |
|---|---|
| HPRE మరియు DM నీటి ట్యాంక్‌లకు ట్యాంక్ స్థాయి పర్యవేక్షణ పద్ధతి | 07.04.2025 14.00 గం.లు |
| MSFRP మరియు MS ట్యాంక్‌ల యొక్క పున:స్థాపన | 10.04.2025 14.00 గం.లు |

వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్లు దర్శించండి:
gem.gov.in, www.irel.co.in/tender-information
https://eprocure.gov.in/cppp
పై టెండర్‌లకు ఏ సవరణ/పొడిగింపు ఏవైనా పై వెబ్‌సైట్స్‌లో మాత్రమే ఉంచబడును.
తేది: 01.04.2025
CBC 48145/12/0001/2526 సం/- GM & Head, RED


**రాజస్థాన్‌లో సూర్యుడి ప్రతాపం: 1998 ఏప్రిల్ రికార్డు బద్దలు**

**జైపూర్, ఏప్రిల్ 7:** రాజస్థాన్‌లో భానుడు భగ్గున మండుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 45.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని, సీజనల్ సగటుకంటే ఇది 6.8డిగ్రీల అధికమని చెప్పారు.


ఫారం నం. INC-25A
పబ్లిక్ కంపెనీని ప్రైవేట్ కంపెనీగా మార్పు కొరకు
వార్తా పత్రికలో ప్రచురించే ప్రకటన
కార్పొరేట్ వ్యవహారాల యొక్క మంత్రిత్వశాఖ, గౌరవనీయ రీజినల్ డైరెక్టర్‌గారి ఎదుట
సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 41 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 14, 2013. కంపెనీల చట్టం యొక్క విషయంలో
మరియు
M/s. ఆంధ్రా మెరైన్ సర్వీసెస్ మరియు ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్
(CIN: U51909TG1971PLC001449) దాని నమోదిత కార్యాలయం బ్లాక్ F-1, సూర్యాటవర్స్ S.P. రోడ్, సికింద్రాబాద్ నగరం : హైదరాబాద్, పిన్‌కోడ్: 500003, తెలంగాణ రాష్ట్రం, దేశం: ఇండియా, దరఖాస్తుదారు
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 14 క్రింద, ముందు పేర్కొనబడిన నిబంధనలతో చదువబడే ప్రకారం, 10వ మార్చి 2025 సోమవారంన నిర్వర్తించబడిన అసాధారణ జనరల్ సమావేశంలో ఆటువంటి మార్పుకొరకు సాధ్యమయ్యే విధంగా పాస్ అయిన ప్రత్యేక తీర్మానానికి అనుగుణంగా, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పు చేయుటకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెట్టుకోవడానికి ఉద్దేశించినట్లు ఇందుమూలముగా ప్రకటించడమైనది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు/హోదా కారణంగా వారి ఆసక్తి ప్రభావితం అయ్యేటట్లు వున్న ఏ వ్యక్తి అయినా, ఫిర్యాదు ఫారం దాఖలు చేయటంచే గానీ లేదా అందచేయవలసిన కారణం, అందచేయవచ్చు. అభ్యంతరాలు అతడు/ఆమె యొక్క ఆసక్తి స్వభావం వ్యక్తీకరించే అఫిడవిట్ సపోర్ట్‌తో మరియు వ్యతిరేకత యొక్క ఆధారాలను, ఈ ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజులలోపుగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారాం గ్రామం, హాయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, నగరం: హైదరాబాద్-500068, రాష్ట్రం : తెలంగాణ, దేశం : ఇండియా వారికి, క్రింద పేర్కొనబడిన చిరునామా వద్ద దాని నమోదిత కార్యాలయం వద్దకు అప్లికంట్ కంపెనీకి కాపీతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించవలెను.
బ్లాక్ F-1, సూర్యాటవర్స్, S.P. రోడ్, సికింద్రాబాద్, నగరం : హైదరాబాద్, పిన్‌కోడ్: 500003, రాష్ట్రం: తెలంగాణ, దేశం: ఇండియా.
ఆంధ్రా మెరైన్ సర్వీసెస్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ యొక్క
కొరకు మరియు తరపున
జార్జ్ ఫెర్నాండెజ్
డైరెక్టర్
DIN: 00684749
నమోదిత కార్యాలయ చిరునామా:
బ్లాక్ F-1, సూర్యాటవర్స్, S.P. రోడ్, సికింద్రాబాద్, నగరం : హైదరాబాద్, పిన్‌కోడ్: 500003, రాష్ట్రం: తెలంగాణ, దేశం: ఇండియా.
తేది: 07వ ఏప్రిల్, 2025
ప్రదేశం : హైదరాబాద్


# యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ..

### భయపడి పారిపోతున్న సంకీర్ణ సర్కార్
### బీహార్ ఎన్‌ఎస్‌యుఐ ర్యాలీలో రాహుల్ గాంధీ

**బెగుసరాయ్(బీహార్), ఏప్రిల్ 7:** బీహార్‌లోని సంకీర్ణ ప్రభుత్వం యువతకు ఇస్తామన్న ఉద్యోగాలేవీ, భయపడి పారిపోకండి యువతకు ఉపాధిచూపించాలని ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌ఛార్జి కన్హయ్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. బీహార్‌ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వంచేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము



రాసుకోడానికి బీహార్ యువత సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్‌మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో నిర్వహిస్తున్న వైట్ టీషర్ట్ ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం నిరుద్యోగం, ప్రైవేటీకరణ పేపర్‌లీక్‌లు మొదలైన సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. రాహుల్‌మాటలపై బిజెపి స్పందిస్తూ కాంగ్రెస్‌పార్టీకి మరో పరాజయం రాబోతోందని ఎద్దేవాచేసారు. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో రాహుల్‌గాంధీ మొత్తం కాంగ్రెస్ ఓడను ముంచేసారు. బీహార్‌లో కూడా అదే జరుగుతుందన్నారు. ఆయన ఎక్కడికి వెళితేఅక్కడ కాంగ్రెస్ మునిగిపోతుంది. ఛత్తీస్‌గఢ్ హరియాణా రాజస్థాన్, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల్లో ఆ విషయం ఇప్పటికే స్పష్టం అయిందని బీహార్‌లోకూడా కాంగ్రెస్‌ను ముంచేయడానికి బయలుదేరారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌జైస్వాల్ దుయ్యబట్టారు. ఈ ఏడాదిచివరిలో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలో 40సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్‌లో అయినా గెలుపొందాలని కాంగ్రెస్ నేతలు కొత్త వ్యూహాలు రచిస్తున్నారు. మళ్లీ అధికారం దక్కించుకోడానికి ఎన్డీయే ప్రభుత్వం సిద్ధం అవుతోంది.

# ట్రంప్ దారికొచ్చిన వియత్నాం, తైవాన్?

**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా భారీగా విధించిన సుంకాల దెబ్బకు వియత్నాం, తైవాన్ డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఉభయ దేశాలు యుఎస్ వస్తువులపై జీరో టారిఫ్‌లను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రతీకార సుంకాలు ప్రకటించిన 5 రోజుల్లో దాదాపు 50 దేశాల నుంచి శ్వేతసౌధానికి ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు తెలుస్తోంది. వియత్నాం, తైవాన్ కూడా ట్రంప్ ప్రతీకార సుంకాల బాధిత దేశాల జాబితాలో ఉన్నాయి. అన్ని రకాల పన్నులను తొలగించేందుకు నిర్ణయించాయి. దీనిని వాణిజ్య చర్చలకు ప్రాతిపదికగా పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల వియత్నాంపై అమెరికా 46 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధినేత టూ లామ్ అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. తర్వాత మాట్లాడుతూ ఫోన్‌కాల్ చర్చల్లో చాలా పురోగతి సాధించినట్లు వెల్లడించారు. అమెరికాతో తాము ఒ



ఒప్పందం చేసుకోగలిగితే.. ఆ దేశ వస్తువులపై సుంకాలను జీరో చేస్తామని చెప్పారు. ఇప్పటికే చాలా రకాల సుంకాలను అమెరికా వస్తువులపై నుంచి తొలగించింది. మరోవైపు ద్వీప దేశమైన తైవాన్ కూడా వియత్నాం బాటలోనే ప్రయాణించాలని నిర్ణయించింది. తైపీపై అమెరికా 32 శాతం సుంకాలను విధించింది. దీంతో ఆ దేశాధ్యక్షుడు లాయ్ చింగ్ తె ఆదివారం కీలక సమావేశం నిర్వహించి.. అమెరికాతో వాణిజ్యానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని నిర్ణయించారు. తైవాన్‌కు చెందిన టిఎస్ఎంసి సంస్థ అమెరికాలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు భారత్, ఇండోనేసియాలు ట్రంప్ పన్నులకు ప్రతిస్పందించకూడదని నిర్ణయించాయి. చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఇండోనేసియా ఆర్థిక మంత్రి దీనిపై మాట్లాడుతూ ఇరు పక్షాలకు లాభదాయకంగా ఉండే పరిష్కారం కోసం చూస్తున్నట్లు వెల్లడించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
బహిరంగ-ఇ-టెండర్ ప్రకటన నం. DRM/వర్క్స్/BZA/08/2025 తేది : 04.04.2025 PUB/0354
భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారుడు ఈ క్రింది పనులకు ఒక్కొక్కదాని ఎదురుగా పేర్కొనబడిన తేదీ మరియు 15.00గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
క్ర.సం.: 1. టెండర్ నం.: E-15-EAST-BZA-2025, పనివివరాలు: పనిపేరు: విజయవాడ డివిజన్ : సీనియర్ DEN/ఈస్ట్/BZA పరిధి యొక్క ADEN/లైన్స్/BZA సబ్‌డివిజన్ క్రింద SSE/P-వే /GDV సెక్షన్‌లో ఇతర ట్రాక్ వివిధ రకాల పనులు మరియు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). టెండర్ విలువ : రూ. 91,87,977.00/-. బయానా : రూ.1,83,800.00. ముగింపు యొక్క తేదీ : 17.04.2025.
క్ర.సం.: 2. టెండర్ నం.: E-16-EAST-BZA-2025, పనివివరాలు: పనిపేరు: విజయవాడ డివిజన్ : సీనియర్ DEN/ఈస్ట్/BZA పరిధి యొక్క ADEN/ BVRM సబ్‌డివిజన్ క్రింద SSE/P-వే/BVRM, SSE/P-వే/KKLR, SSE/P-వే/TNKU & SSE/P-వే/MTM, సెక్షన్‌లో ఇతర ట్రాక్ వివిధ రకాల పనులు మరియు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). టెండర్ విలువ : రూ. 4,01,61,097.00. బయానా : రూ.3,50,800.00. ముగింపు యొక్క తేదీ : 17.04.2025.
క్ర.సం.: 3. టెండర్ నం.: E-17-EAST-BZA-2025, పనివివరాలు: పనిపేరు: సీనియర్ DEN/ఈస్ట్/BZA పరిధి యొక్క BVRM-KLDI సెక్షన్‌లలో ఉండి-భీమవరం – NS సెక్షన్ మరియు LC నం.లు 124, 126, 128, 134, 138, 143, 146, 150, 155, 156, 159, 160, 140, 148, 157 (15 నం.లు) లలో ఉండి-కైకలూరు సెక్షన్, LC నం.లు : 2, 3, 4, 6, 8, 10, 11, 13, 14, 14A, 15, 18, 20, 21, 23, 109, 111, 113, 118, 120 (20నం.లు)లో RMV-GDV సెక్షన్, LC నం.లు 103, 95, 93, 91, 90, 89, 88, 83 (8నం.లు)లో, GDV-MTM సెక్షన్, LCనం.లు: 22, 24, 27, 28, 29, 31, 32, 49, 50, 51, 52, 74 (12 నం.లు)లో BT రోడ్ ఉపరితలాలలో LCనం.లు: 1, 3, 5, 7, 8, 11, 12, 16, 17, 20, 23,24, 26, 31, 33, 34, 35, 37, 39, 40,42,43, 44 (23 నం.లు)లకు మరమ్మతులు. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). టెండర్ విలువ : రూ. 2,10,13,852.00. బయానా : రూ.2,55,100.00. ముగింపు యొక్క తేదీ : 19.04.2025.
క్ర.సం.: 4. టెండర్ నం.: E-09-Central-BZA-2025, పనివివరాలు: పనిపేరు: SW1) విజయవాడ డివిజన్ : DEN/సెంట్రల్/BZA పరిధి క్రింద (02) రెండు సంవత్సరాల కాలానికి ADEN/EE సబ్ డివిజన్‌లో ADEN/BPP మరియు BZA-PUA లో KVDU-KCC మధ్య స్టేషన్‌ల యొక్క అప్రోచ్‌లలో ర్యాగ్స్ యొక్క పికింగ్. పూర్తి చేయు కాలం : 24 (ఇరవై నాలుగు నెలలు). టెండర్ విలువ : రూ. 42,52,060.00. బయానా : రూ.85,100.00. ముగింపు యొక్క తేదీ : 22.04.2025.
క్ర.సం.: 5. టెండర్ నం.: E-06-వంతెనలు-BZA-2025, పనివివరాలు: పనిపేరు: BZA డివిజన్ – ADEN/Br/S/ BZA యొక్క పరిధి క్రింద, SSE/Br/1/BZA & SSE/Br/II/BZA సెక్షన్‌ల క్రింద, BZA-OGL, BZA-BVRM & GDV-MTM సెక్షన్‌లు మధ్య ROBలు మరియు వివిధ సెక్షన్ బ్రిడ్జ్‌లు యొక్క స్తంభాల చుట్టూ ప్లాట్ ఫారాల తనిఖీ యొక్క ఏర్పాటువే బ్రిడ్జ్‌లను పటిష్టపరచుట. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). టెండర్ విలువ : రూ. 3,99,37,940.00. బయానా : రూ.3,49,700.00. ముగింపు యొక్క తేదీ : 23.04.2025.
క్ర.సం.: 6. టెండర్ నం.: E-10-సెంట్రల్-BZA-2025, పనివివరాలు: పనిపేరు: SW-1) విజయవాడ డివిజన్: – DEN/సెంట్రల్/BZA పరిధి క్రింద (02) రెండు సంవత్సరాల కాలానికి ADEN/EE సబ్–డివిజన్‌లో ADEN/BPP & BZA-PUA లో KVDU-KCC మధ్య స్టేషన్‌ల యొక్క అప్రోచ్‌లలో ర్యాగ్స్ యొక్క పికింగ్. పూర్తి చేయు కాలం : 06 (ఆరు నెలలు). టెండర్ విలువ : రూ. 50,78,518.00. బయానా : రూ.1,01,600.00. ముగింపు యొక్క తేదీ : 25.04.2025.
కాబోయే టెండర్‌దారులు వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను, ఏవైనా మార్పులు/సవరణలు ఏ టెండర్‌కైనా గుర్తించడానికి, టెండర్ యొక్క ముగింపు తేదీకి ముందుగానే వీక్షించవలసినదిగా సూచించడమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) విజయవాడ.
ఇ-టెండర్ ప్రకటన నం. GNT/GS/W.496/Tenders/GS/GNT/ తేదీ: 04.04.2025 PUB/0355
దిగువ సంతకందారు క్రింద పేర్కొన్న పనికి, 28.04.2025న 15.30 గంటల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
క్ర.సం. 1, టెండర్ ID : 80, సెక్షన్: DY.CE/GS/GNT, పని యొక్క వివరణ : గుంటూరు డివిజన్ : వేమూరు (VMU) గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల అభివృద్ధి. సుమారు విలువ : (రూ.లలో) : రూ. 9,23,12,347.10. బయానా : రూ.6,11,600.00.
ఇ-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేదీ : 28.04.2025న 15.30గం. వరకు. సవివర సమాచారానికి వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగాన్ అవ్వండి.
ఏ తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఏవైనా, ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియచేయబడును.
డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి, గుంటూరు.
A0446
తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# ఉపాధ్యాయుల గొంతును శాసన మండలిలో వినిపిస్తా

## టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల గొంతును శాసన మండలిలో వినిపిస్తానని వరంగల్ -ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలు పొందిన శ్రీపాల్‌రెడ్డి సోమవారం ఉదయం శాసనమండలిలో ప్రమాణ స్వీకా రం చేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరుకాగా.. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, పిఆర్‌టియూ టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు బి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార అనంతరం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ శాసనమండలి సభ్యునిగా తనను గెలిపించినందుకు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారం కోసం, పెండింగ్‌లో ఉన్న డిఏల మంజూరుతోపాటు గతంలోకంటే మెరుగైన పిఆర్‌సి ఇప్పించడానికి కృషిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నవిధంగా సిపిఎస్ రద్దు చేయించుటకు, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఆరోగ్య భద్రత కార్డులు ఇప్పించుటకు, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందింపచేయుటకు కృషి చేస్తానన్నారు. అన్నిరకాల గురుకుల, మోడల్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించుటకు, ఎస్ఎస్ఏ, కెజిబివి, ఆశ్రమ, సింగరేణి పాఠశాలల ఉపాధ్యాయినులకు మినిమం టైం స్కేల్ ఇప్పించుటకు, మిగిలిపోయిన పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించుటకు కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపించిన ఉపాధ్యాయులకు జీవితాంతం రుణపడి ఉంటానని.. మండలిలో ఉపాధ్యాయ సమస్యలను లేవనెత్తుతూ విద్యావ్యవస్థను పటిష్టపరిచే విధంగా కృషిచేస్తానని తెలియచేశారు.

# అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్‌మోడల్

## సామాజిక న్యాయసాధనలో ప్రతిపైసా ఖర్చు చేస్తున్నాం

## డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలుస్తుందని,సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రజా ప్రభుత్వం ప్రతిపైసా ఖర్చు చేస్తోందని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. సామాజిక న్యాయం, సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా. వీరేంద్రకుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో జరిగిన చింతన్ శివిర్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణలో వయవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలవుతున్న పథకాలను తెలిపారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమన్న మంత్రి ఆ దిశలో రెండు కీలక బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీకవంగా ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు.బిసి వర్గాలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతం వరకు పెంచడంతో పాటు, 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినట్లు వెల్లడించారు. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా కోట్ల మంది ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో సన్న బియ్యం పేదలకు అందించే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందని,దీంతో పాటు అణగారిన వర్గాలు, పేదల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎన్నో పథకాలతో పేదలు, అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో బతికే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తూ సామాజిక న్యాయానికి పర్యాయ పదంగా నిలుస్తోందన్నారు. సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్లు ఇప్పటికీ నిర్లక్షానికి గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమానత్వ సాధన దిశలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంరక్షణ, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చెప్పినట్లుగా, అభివృద్ధి అంటే కర్మాగారాలు, ఆనకట్టలు లేదా రోడ్ల నిర్మాణమే కాదని, అభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, నైతిక విలువలను పెంపొందిచడమని రాజీవ్ గాంధీ వ్యాఖ్యలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. దివ్యాంగులు ఆత్మ గౌరవంతో బతికేలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని, రూ. 300 కోట్లతో రాజీవ్ యువ వికాసం ద్వారా 25 వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు ప్రతి రంగంలో దివ్యాంగులకు జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి తెలంగాణలో 32.69 లక్షల మంది వయోవృద్ధుల నెలవారి పెన్షన్ కోసం గత ఏడాది రూ. 3056.94కోట్లను వెచ్చించినట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందచేస్తున్నామని, పిల్లల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులకు న్యాయ సహాయం అంద చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ప్రతి జిల్లాలో మైత్రి క్లినిక్ ల ఏర్పాటుతో పాటు 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్‌గా నియమించామని,రూ,2 లక్షల సబ్సిడీతో 72 మంది కి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. సామాజిక న్యాయ సాధన దిశలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లకు 341 సెంటర్లు

## 23.31 లక్షట టన్నుల దిగుబడి

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను మొక్కజొన్న కొనుగోలుకు మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగుతోంది. ఇందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 341 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఈయేడు పెరిగిన పంట విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8.41 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగైంది. రాష్ట్రంలోని ఖమ్మం, నిర్మల్, వరంగల్ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో మొక్కజొన్న సాగైంది. నీటి వసతి ఎక్కువగా లేని ప్రాంతాల్లో రైతులు యాసంగిలో మక్కలు ఎక్కువగా వేశారు. ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సాగైన మొక్కజొన్నతో 23.31 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 9.66 లక్షల టన్నులు మార్కెట్లకు వచ్చే అవకాశం ఉందని అధికారులు లెక్కకడుతున్నారు. మార్కెట్లకు వచ్చే మొక్కజొన్నలో కనీసం 3 లక్షల టన్నుల మేర రైతుల నుంచి మార్క్ఫెడ్ కొనుగోలు చేసే అవకాశం ఉనట్లు మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల నిమిత్తం ప్రభుత్వం ఇప్పటకే మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించింది. కేంద్రం మొక్కజొన్నకు క్వింటాకు రూ.2,225 చొప్పున మద్దతు ధరను ప్రకటించింది. ఈ మద్దతు ధరలకు మార్క్‌ఫెడ్ రైతుల నుండి మొక్కజొన్నను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాగా రాష్ట్రంలో మందుగా వేసిన ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి మొక్కజొన్న మార్కెట్లకు వస్తున్నాయి. మరికొన్ని జిల్లాల్లో మార్కెట్కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్లలో మొక్కజొన్నను క్వింటా రూ.2,150 వరకు ధరతో వ్యాపారులు కొంటున్నారు. జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం మార్క్ఫెడ్ను రంగంలోకి దింపుతున్నది.

# కాంగ్రెస్‌లో గుప్పమన్న గ్రూపు తగదాలు

## ఓ గ్రూప్‌పై మరో గ్రూపు దాడి



దాడిలో గాయపడిన మల్లేశం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఓ గ్రూపుపై మరో గ్రూపు దాడి చేసి కొట్టుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మిలన్‌గార్డెన్ చౌరస్తాలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరు మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్ఆర్ఐ రఘువర్ధన్‌రెడ్డి హాజరైనారు. పాదయాత్ర ముగించుకొని సిద్దిపేట సమీపంలోని మిలన్‌గార్డెన్ చౌరస్తాలో టీ తాగు తుండగా మరో గ్రూపుకు చెందిన నాయకులు అక్కడికి చేరుకొని రఘు వర్ధన్‌రెడ్డిని ఎందుకు పలిచారని రఘువర్ధన్‌రెడ్డి ఎవరాని ప్రశ్నిస్తు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాసరి మల్లేశంపై దాడికి దిగినట్లు తెలిసింది. దీంతో రెండు గ్రూపుల మధ్య మాటమాట పెరగడంతో తీవ్రంగా కొట్టుకున్నారు. సంఘ టనలో వాసరి మల్లేశం అనే వ్యక్తికి తీవ్ర గాయలైనాయి. వెంటనే బాధితులు త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో దాడి చేసిన మరో గ్రూపు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. మొత్తం మీద జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో ఓ గ్రూపుపై మరోగ్రూపు దాడిచేసి కొట్టిన సంఘటన చర్చనీయంశంగా మారింది.

# తెలంగాణకు బిజెపి ఏం చేసిందో చర్చకు సిద్ధమా?

## పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్





**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తెలంగాణకు బిజెపి ఏం చేసిందో కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ సవాల్ చేశారు.గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసంబిజెపి ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక్క ఛాన్స్ పేరుతో ప్రాధేయపడుతున్నారని, 11 ఏళ్ల పాలనలో ప్రధాని మోదీ ఏం ఉద్దరించారో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు.లౌకిక వాదాన్ని నమ్ముకున్న తెలంగాణ ప్రజలు బిజేపీని ఎట్టి పరిస్థితుల్లో ఆదరించరని ఆయన అన్నారు. అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన మోదీ గురించి కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు అని ప్రశ్నించారు.. పదేళ్లలో బంగారం లాంటి ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ అమ్మితే బిజేపీ నేతల కళ్ళు మూసుకుపోయయా అని అన్నారు. బిసిల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చేల తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు చొరవ తీసుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ అప్పటి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పులు మోసిన ఘటన మరిచిపోయారా అని ఎద్దేవాచేశారు. మోడీ, అమిత్ షా పర్మిషన్ లేనిదే సంజయ్ టిఫిన్ కూడా చేయలేడని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీని చేయాలని డిమాండ్ చేశారు. విభజన హామీల గురించి బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఏనాడైనా మాట్లా డారా? అని అన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారుని దుయ్యబట్టారు. ప్రపంచంలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉన్నటువంటి ఏకైక పార్టీ కాంగ్రెస్ అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్దంగా తెలంగాణపై వివక్ష చూపుతూ అన్ని రంగాల్లో అన్యాయం చేస్తుందని ఆరోపించారు. సంఖ్యా బలం లేకపోయినా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎవరి అండ చూసుకుని బీజేపీ పార్టీ అభ్యర్థిని నిల బెట్టింది అని మహేష్‌కుమార్ నిలదీశారు.

# రేవంత్‌ను రబ్బర్‌స్టాంప్ అనడం అవివేకం

## బండి సంజయ్‌పై నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ధ్వజం

**హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బండి సంజయ్ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని రబ్బర్ స్టాంప్ అనడం ఆయన అవివేకమని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. రబ్బర్ స్టాంప్ కాదు ఆయన ప్రజల నుంచి వచ్చి ప్రజా పాలన చేస్తున్న విప్లవకారుడు అని కీర్తించారు..కేవలం 15 నెలల కాలంలో అనేక విప్లవాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిన దీటైన సీఎం అని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన నిమిషాలలోనే నియంత పోకడలను కూల్చేసి ప్రజా భవన్ లను, ప్రజా పాలనను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు..కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఒక్క పని అయిన ఢిల్లీ నుంచి తెలంగాణ కు తెచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఒక్క పైసా కేంద్రం నుంచి తేలేని దద్దమ్మ బండి సంజయ్ అని ఆయన విమర్శించారు.రేవంత్‌రెడ్డి 56 వేల ఉద్యోగాలు ఇచ్చినాడని కేంద్రం ఒక్క ఉద్యోగం గత పదేళ్ళలో ఇవ్వలేదని అన్నారు. ఇంతెందుకు కేంద్ర మంత్రిగా నీవు తెలంగాణకు ఒక్క ఉద్యోగం అయిన తెచ్చావా అని బండిసంజయ్‌ను ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఓపెన్ చేసిన ఘనత రేవంత్ రెడ్డిదని అన్నారు.రాజీవ్ యువ వికాసం పేరుతో 6 లక్షల మంది యువత కు మంచి సబ్సిడీ తో ఉపాధి కల్పిస్తున్న విషయం బండి కి తెలియదా అన్నారు. సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి పేదలకు కడుపు నిండా అన్నం పెట్టిన ఘనత రేవంత్ దే అని అన్నారు.పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేసారు.ఇంతటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న రేవంత్ రెడ్డి ని బండి సంజయ్ రబ్బర్ స్టాంప్ అనడం ఏంటి అని ప్రశ్నించారు.బీజేపీ కూడా జాతీయ పార్టీనే కదా,బండి సంజయ్ ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని అడిగారు.బీజేపీ జాతీయ నాయకులు ఇక్కడ సమీక్షలు చేయడం లేదా,మీనాక్షి నటరాజన్ మా పార్టీ ఇంచార్జ్ ఆమె ఇక్కడ పార్టీ వ్యవహారాల్లో మాట్లాడితే తప్పు ఎలా అవుతుందని అన్నారు.

# ఇంజినీరింగ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్తుల భర్తీకి స్క్రీనింగ్ టెస్ట్

## పిహెచ్‌డి ఉంటే 10 మార్కులకు.. లేకుంటే 20 మార్కులకు పరీక్ష

## కొత్త మార్గదర్శకాల్లో స్పష్టం చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసిన విషయం తెలిసిందే. 12 విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియా మకాల కోసం జీవో ఎంఎస్ నంబర్ 21ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయగా.. వాటిలో ఇంజనీరింగ్ కోర్సులను బోధించే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం ప్రత్యేకంగా స్క్రీనింగ్ టెస్టను నిర్వహించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే ఇంజనీరింగ్ కోర్సులను బోధించబోయే అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఇప్పటికే పిహెచ్‌డీని పూర్తి చేసి ఉంటే వారికి 10 మార్కులకి పరీక్షను నిర్వహించాలని పేర్కొనగా.. పిహెచ్‌డీ లేని వారికి 20 మార్కులకి పరీక్షను నిర్వహించాలని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కోర్సులను బోధించబోయే అసిస్టెంట్ ప్రొఫెసర్లకు స్క్రీనింగ్ టెస్టను నిర్వహించనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల భర్తీ కోసం సాంప్రదాయక కోర్సుల వారికి మాత్రం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించరు. కేవలం ఇంజనీరింగ్ కోర్సుల వారికి మాత్రమే స్క్రీనింగ్ పరీక్షను నిర్వ హించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిబంధనల ప్రకారం జూనియర్ రీసెర్చ్ ఫెలో(జెఆర్ఎఫ్) ఉన్న వారికి 10 మార్కులు, నెట్, సెట్, స్లెట్ ఉంటే 5 మార్కులు, పిహెచ్‌డీకి 10 మార్కులు, ఎంఫిల్ ఉంటే 5 మార్కులు, పరిశోధన పత్రాలు, సదస్సులు నిర్వహించిన వారికి గరిష్టంగా 5 మార్కులను కేటాయిస్తారు. అయితే ఇంజనీరింగ్‌లో నెట్, సెట్ ఉండే వారు తక్కువగా ఉండటమే కాకుండా.. పిహెచ్‌డి చేసిన వారు సైతం తక్కువగా ఉంటారు. ఈ నేపథ్యంలోనే పిహెచ్‌డీ చేసిన వారికి స్క్రీనింగ్ టెస్ట్‌లో 10 మార్కులు వెయిటేజీ ఇవ్వాలని.. మరో 10 మార్కులకి పరీక్షను నిర్వహించాలని మార్గదర్శకాలు రూపొందించగా.. పిహెచ్‌డీ లేని వారికి 20 మార్కులకి పరీక్షను నిర్వహించనున్నారు.

రాష్ట్రంలోని జేఎన్‌టియూతోపాటు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కోర్సులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి శాతవాహన యూనివర్సిటీకి కూడా ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కోర్సులను బోధించడానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు జరగనున్నాయి. ఇంజనీరింగ్ కోర్సులను బోధించడానికి అసిస్టెంట్ ప్రొఫెసర్లకి మొదట్లో బిటెక్ పూర్తి చేసిన వారికి అవకాశం కల్పించగా.. ఆ తరువాత ఎంటెక్ చేసిన వారికి అవకాశం కల్పించారు. ఇప్పుడు కొత్త మార్గదర్శకాలను జారీ చేశారు.

# సింగరేణిలో నీటి బిందువు-జల సింధువు

## జల వనరుల వృద్ధికి మార్గదర్శకాలు

## సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** భూగర్భ జలాలను పెంచేందుకు సింగరేణి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా "సింగరేణి నీటిబింధువు-జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పర్యావరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం సిఎండి ఎన్.బలరామ్ ఏరియాల జీఎంలు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరును సింగరేణి తెచ్చుకుందన్నారు. తాజాగా సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని వివరించారు. ఇందుకుగాను చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయనున్నారు. అలాగే ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని ప్రతిపాదించారు. ఫలితంగా జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షి స్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



క్రిషాంక్‌కు నోటీసులు అందజేస్తున్న గచ్చిబౌలి పోలీసులు

# బిఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్‌కు నోటీసులు జారీ

## కంచ గచ్చిబౌలి మార్ఫింగ్ విడియోలపై చర్యలు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై పోలీసులు దూకుడు పెంచారు. మారి ్ఫంగ్ వీడియోలతో విద్యార్థులను రెచ్చగొట్టారని బిఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కొనతం దిలీప్‌ల మీద ఇప్పటికే కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు విచారణకు హాజరుకావాలంటూ సోమవారం నోటీసులు జారీ చేశారు. మన్నె క్రిషాంక్‌కు బిఆర్ఎస్ భవన్ వద్ద, కొనతం దిలీప్‌కు మెయిల్ ద్వారా నోటీసులను జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. కాగా ఈ భూములపై పర్యావరణం, జంతువుల మీద మార్ఫింగ్ ఫోటోలతో విద్యార్థులను రెచ్చగొట్టారంటూ బాగన్నగారి అరుణ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి గచ్చిబౌలి పోలీసులకు కొన్ని రోజుల క్రితం పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై స్పందించిన గచ్చిబౌలి పోలీసులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేశారంటూ మన్నె క్రిషాంక్, కొనతం దిలీప్‌ల మీద బిఎన్ఎస్ సెక్షన్ 353(1)(బి), 353(1)సీ, 353/2,192, 196(1), 61(1)ఏల కింద కేసు నమోదు చేశారు. ఈకేసులో భాగంగా విచారణకు హాజరు కావాలంటూ సోమవారం ఇద్దరికీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. బిఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ తెలంగాణ భవన్‌లో ఉండగా, ఆయనను తెలంగాణ భవన్ బయటకు పిలిచి నోటీసులు అందజేశారు. మరోవైపు కొనతం దిలీప్‌కు నోటీసులు జారీ చేసేందుకు కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లగా, దిలీప్ అందుబాటులో లేకపోవడంతో ఈమెయిల్, వాట్సాప్ ద్వారా నోటీసులను జారీ చేశారు.

# ఆత్మీయ భరోసాకు పెరిగిన లబ్ధిదారుల సంఖ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** గత మూడేళ్లలో ఈ సారి ఉపాధి హామీ పని దినాలు పెరగడానికి ఇందిరఆత్మీయ భరోసా స్కీమ్ ప్రభావం చూపింది.రూ. 12 వేల ఆర్థిక సాయానికి అర్హత సాధించాలంటే రాష్ట్ర ప్రభుత్వం 20 రోజుల పని దినాల నిబంధన పెట్టింది. దీంతో చాలా మంది ఉపాధి పనులకు పరుగులు పెట్టారు. ఈ మేరకు రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీలో 12.21 కోట్ల పని దినాలు నమోదయ్యాయి. ఇరవై రోజులు పని దినాలు లేకపోవడంతో ఇప్పటికే చాలా మంది ఆత్మీయ భరోసాకు అర్హత సాధించలేకపోయారు. అయితే వీరంతా ఇప్పుడు ఉపాధి పనులకు హాజరు కావడంతో ఈ ఏడాది ఆత్మీయ భరోసా లబ్దిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచాన వేస్తున్నారు. ఒక కూలి కనీసం 20 రోజులు పని చేస్తే సగటున రూ.4,400 వస్తాయి. 30 రోజులు పనిచేస్తే సగటున రూ.6,600 వస్తాయి. కానీ వీటికి అదనంగా ప్రభుత్వం రెండు విడతల్లో ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నది. ఇలా పనిచేసిన వాటి కంటే అధికంగా ప్రభుత్వం ఇస్తుండటంతో కూలీలు ఉత్సాహంగా ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. రాష్ట్రంలో 53.08 లక్షల జాబ్ కార్డులు ఉండగా, ఇందులో 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. ఇందులో యాక్టివ్ ఉన్న సభ్యుల్లో ఎస్టిలు, 20.04 లక్షలుగా కాగా ఎస్సిలు, 21.04లక్షలు ఉండగా 13.66 లక్షల్లో బీసీలు ఓబీసీలు ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయడంతో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కూలీ రూ.32కు వరకు పెరిగినగట్లు సమాచారం. కూలీలు ఉదయం పని ప్రారంభించిన తరువాత మధ్యాహ్నం మరో సారి వారు పని చేసే ఫోటోలు అప్‌లోడ్ చేయాలనే నిబంధన తీసుకు వచ్చారు.దీంతో వారు సాయంత్రం వరకు పని చేస్తుండటంతో సగలు కూలీ సైతం పెరగిందని నిపుణులు చెబుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని కూలీలకు రూ.2,614 కోట్లు రూపంలో వారి అకౌంట్‌లో జమచేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు రూ.2,176 కోట్లను జమ చేశారు. అదే సమయంలో ఉపాధి హామీ పనులకు వచ్చే వారిలో ప్రతి సంవత్సరం మహిళ సంఖ్య పెరుగుతూనే వస్తోంది. 2020-21లో 58.60 శాతం మహిళలు హాజరైయితే అది 2024-25 ఆర్థిక సంవత్సరానికి 62.51 శాతం పెరిగింది.దీంతో మహిళల సంఖ్య 4.45 శాతం పెరిగింది.

# పెరిగిన మద్యం అమ్మకాలు

## గత సంవత్సరంతో పోలిస్తే 7 శాతం పెరుగుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖాజనాకు భారీ ఎత్తున ఆదాయం తీసుకువచ్చే శాఖల్లో ఎక్సైజ్ శాఖ ఒకటి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే (2024-2025) ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు.2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్‌శాఖకు రూ,34,600 కోట్లు ఆదాయం రాగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 34,800 కోట్లు ఆదాయ వచ్చినట్లు వారు వెల్లడించారు. 2023-24లో కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల రూపంలో రూ.265.50 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

2023-24లో దరఖాస్తుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని తీసివేసి కేవలం మద్యం అమ్మకాలతో పోలిస్తే 2024-25 సంవత్సరంలో 7 శాతం అమ్మకాలు పెరిగినట్లు తెలిపారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల రూపంలో శాఖకు పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం రూ.7000 కోట్లుగా వారు పేర్కొన్నారు.2023-24 సంవత్సరంలో 548 లక్షల బీర్లు అమ్మకాలు జరగ్గా అవి 2024 -25 సంవత్సరంలో 531 లక్షల కేసులు బీర్ల అమ్మకాలు జరిగినట్లు పేర్కొన్నారు.

గత సంవత్సరంలో పోలిస్తే బీర్ల అమ్మకాలు శాతం తగ్గినట్లు చెబుతున్నారు.దానికి ప్రధాన కారణంగా పెరిగిన బీర్లు ధరలతో పాటు బీర్ల కంపెనీలు 15 రోజులు పాటు బీర్ల సరఫరా నిలిపివేయడమనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2023-24లో 362 లక్షల కేసులు లిక్కర్ అమ్మకాలు జరగ్గా 2024-25లో 369 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరిగి 2 శాతం అ్మకాలు పెరిగినట్లు తెలిపారు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.35,145 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా 2021-22 ఆర్థిక సంత్సరంలో రూ.30,783 కోట్లమ మద్యం అమ్మకాలు జరిగినట్లు వెల్లడించారు.అదే విధంగా 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.35145 అమ్మకాలు, 2018-19 ఆర్థికసంవత్సరంలో రూ. 20,859 కోట్ల మద్యం అమ్మకాలు, 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ,17,594 కోట్లు,2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ. 14,184 కోట్లు, 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ.12,706 కోట్ల మద్యం అమ్మకాలు పెరగినట్లు తెలిపారు.

గత కొద్ది సంవత్స రాలుగా తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరుగుతూనే ఉన్నట్లు వారు ఒక పత్రటనలో వెల్లడించారు.

### వాహనాన్ని తీసుకెళ్లండి.. లేదంటే వేలంవేస్తాం : ఎక్సైజ్ శాఖ

సికింద్రాబాద్‌కు చెందిన వాహనం 2013 14లో వికారాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌డీపీఎస్ కేసులో పట్టుబడింది.కాగా ఈ కేసు వికారాబాద్ కోర్టులో కొట్టి వేశారు. దీంతో సదరు వాహన యజమానికి ఈ కేసులో పట్టుబడిన వాహనాన్ని మాత్రం తీసుక వెళ్లడం లేదు. ఈ విషయంలో వికారాబాద్ కోర్టు ఇచ్చిన అదేశాల మేరకు వాహనాన్ని యజమాని బిక్షపతి గౌడ్ తీసుక వెళ్లక పోతే వేలం వేయాలని అదేశాలు ఇచ్చినట్లు వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట విజయ భాస్కర్ తెలిపారు. ఈ వాహనాన్ని పది రోజుల్లో తీసుక వెళ్లకపోతే కోర్టు ఆదేశాల మేరకు వేలం వేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# చెరువుల ఎఫ్‌టిఎల్ నిర్ధారణ వేగవంతం

## అభ్యంతరాలకు 'లేక్ ఎన్యూమరేషన్ యాప్'

## అపోహలకు ఆస్కారం లేకుండా నిపుణుల కమిటీ

### హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** గరంలో చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి అయితే చాలా సమస్యలకు పరి ష్కారం చూపినట్టవుతుందని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దిశానిర్దేశం ఆదేశించారు. ఈమేరకు సోమవారం హైడ్రా ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తున్న వేళ ప్రజల అభ్యంతరాలను కూడా స్వీకరించాలన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు ఉద్దేశించి రూపొందిస్తున్న 'లేక్ ఎన్యూమరేషన్' యాప్‌లో అభ్యం తరాలు చెప్పడానికి ప్రత్యేక కాలమ్‌ను పెట్టాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఇదే అంశంపై ఎక్కువ మొత్తంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో కమిషనర్ ఎఫ్‌టీఎల్ నిర్ధారణ ప్రాధాన్య తను వివరించారు. చెరువుల్లో ఓ వైపు నుంచి మట్టిని నింపడంతోపాటు మురుగు నీరు నిరంతరంగా వచ్చి చేరడంతో ఎఫ్‌టీఎల్ పరిధులు మారిపోతున్న నేపథ్యంలో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ వేగంగా జరగాల్సి ఉందన్నారు. గ్రామ, రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డు లతోపాటు.. ఎన్ఆర్ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో ఎఫ్‌టీ ఎల్ నిర్ధారణ జరుగుతోందన్నారు. ప్రత్యేకంగా ఒక నిపుణుల కమిటీని కూడా వేసి.. ఎలాం టి అపోహలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసు కుంటున్నట్టు ఫిర్యాదుదారులకు వివరించారు. అలాగే పలు కాలనీల మధ్య రహదారులకు ఆటంకాలు కలిగిం చడం, పాత లేఔట్ల హద్దులను పట్టించుకోకుండా కబ్జా చేయడం, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ప్లాట్లుగా చేసి అమ్మేయడం వంటి ఫిర్యాదులు అందాయి. కాగా ప్రజా వాణిలో 57 ఫిర్యాదులందాయి రాగా కమిషనర్ నేరుగా స్వీకరించి సంబం ధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లా పూర్ మండలం మెట్టుకానిగూడ, గాజులరామారం గ్రామంలో సర్వే నం బరు 161లో ఉన్న పార్కు స్థలంతో పాటు.. ఆ పక్కనే ప్రభుత్వస్థలాన్ని కూడా కబ్జా చేశారని స్థానికులు ఫిర్యా దు చేశారు. కాప్రా చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అయ్యిం దని.. ఫెన్సింగ్‌ను తొలగించి కొంతమంది అక్కడ చెరువు లోపలికి వచ్చి కబ్జా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. అలాగే దుండిగల్ మున్సిపాలిటీలోని మల్లంపేట లో ఓబిల్డర్ కాలనీలకు వెళ్లే మార్గాలను మూసేశారని మల్లంపేట నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పటాన్‌చెరువులో తిమ్మక్క చెరువుకు నీరందించే పెద్ద వాగును ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జా చేసిందని.. 30 మీటర్ల వెడల్పువాగుకు తోడు ఇరువైపుల 9 మీటర్ల చొప్పున బఫర్ ఉండాల్సిన విస్తీర్ణం కుంచించుకు పోయిం దని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఉప్పల్, ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పర్వతిపురి గ్రామంలో 3 ఎకరాల సమా ధుల భూమి తమదంటూ పట్టాలు సృష్టించి కబ్జా చేస్తు న్నారని మరో ఫిర్యాదు అందింది.




ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ ఎవి రంగనాథ్

# ప్రవేశ పరీక్షలకు 3.65 లక్షల మంది దరఖాస్తు

## కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

### 29, 30 తేదీల్లో ఎప్ సెట్, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులన ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం వరకు వివిధ కామన్ ఎంట్రన్స్ పరీక్షల కోసం 3,65,325 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 29న ఎప్ సెట్-2025లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలో జరగనున్న మొదటి కామన్ ఎంట్రన్స్ పరీక్ష కావడం గమనార్హం. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు ముగిసిన తరువాత మే 2 ఉంచి 5 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2025కి ఇప్పటి వరకు 2,99,594 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇంజనీరింగ్‌కి 2,15,436 దరఖాస్తులు రాగా అగ్రికల్చర్, ఫార్మసీకి 83,916 దరఖాస్తులు వచ్చాయి. అపరాధ రుసుంతో ఈ నెల 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ సెట్-2025కి 15,516 దరఖాస్తులు రాగా ఈ నెల 19 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఐ సెట్-2025కి సోమవారం సాయంత్రం నాటికి 15,582 దరఖాస్తులు వచ్చాయి. ఐ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి మే 17 వరకు అవకాశం ఉంది. పిజి ఈసెట్-2025కి 3979 దరఖాస్తులు వచ్చాయి. మే 19 వరకు దరఖాస్తు గడువు ఉంది. ఎడ్ సెట్-2025కి ఇప్పటి వరకు 10,486 దరఖాస్తులు రాగా.. మే 13 వరకు దరకాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. లాసెట్, పిజి లాసెట్‌కి ఇప్పటి వరకు 19,533 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో లాసెట్‌కి17,989 దరఖాస్తులు రాగా.. పిజి లాసెట్‌కి 1544 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉంది. ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) సెట్-2025కి 635 దరఖాస్తులు రాగా.. మే 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉంది. ఈ ఏడాది నుంచి ఆంధ్రప్రదేశ్ వారికి స్థానిక కోటా లేకపోవడంతో.. దరఖాస్తుల్లో గతంలో కంటే కొంత మేరకు దరఖాస్తులు తగ్గినట్టు తెలుస్తోంది.

# 2 లక్షల మంది ఎఐ ఇంజినీర్లను తయారు చేస్తాం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన సింగపూర్ ప్రతినిధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్7:** తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు.

ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్య మయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్‌గా హైదరాబాద్ మారుతుందన్నారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా... వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలెప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్(ఇండియా - సౌత్) డేనిస్ టాం తదితరులు పాల్గొన్నారు.

## దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్‌లో చోరీ

### 15 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు వస్తున్న దురంతో ఎక్స్‌ప్రెస్‌రైల్‌లో చోరీ జరిగింది. ఈ నెల 6వ తేదీన మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వస్తున్న దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్‌లో ఓజంట నుంచి 15తులాల బంగారంతో పాటు నగదును ఎత్తుకెళ్ళారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేరుకున్న తరువాతబాధితులు మహేందర్, కవిత దంపతులు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్ మహారాష్ట్రలోని బిద్రి చేరుకున్న తవారుత తమ హ్యాండ్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అం దులో 15తులాల బంగారం, నగదు కనిపించలేదు, దీంతో ఆందోళన చెందిన దంపతులు సోమవారం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా సికింద్రాబాద్ జి.ఆర్.పి.ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ దర్యాప్తు

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సింగపూర్ కాన్సూల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్7:** చెన్నైలోని సింగపూర్ కాన్సూల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమైంది. సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో జరిగిన ఈసమావేశంలో కాన్సూల్(పొలిటికల్) వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ (ఎకనామిక్),వివేక్ రఘురామన్, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్ (ఇండియా-సౌత్),డేనిస్‌టామ్,రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్,హైదరాబాద్ రీజినల్ పాస్ పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎక్సైజ్ పోలీసులు

## నిందితుల బ్యాంక్ అకౌంట్లపై నిఘా

**హైదరాబాద్, ఏపిల్ర్ 7,ప్రభాతవార్త:** డ్రగ్స్ ఫ్రీ స్టేట్ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఒక వైపు దృష్టి సారిస్తుంటే, యువతే లక్ష్యంగా చేసుకుని గంజాయి అక్రమ రవాణా ముఠాలు రెచ్చిపోతున్నాయి. ప్రధాన నగరాల నుంచి సాధారణ పట్టాణలలో కూడా యువతను గంజాయి మత్తులో తూగేలా చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపినట్లు ప్రోబిషన్ ఎక్సయిజ్, ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు వెల్లడిస్తున్నారు. 2024 సంవత్సరంలో రూ.48కోట్ల విలువైన డ్రగ్స్, ఇతర మత్తు పదర్థాలను పట్టుకుని డిస్పోజల్ చేసిన్లు ఎక్సయిజ్ అధికారులు తెలుపుతున్నారు. 21టన్నుల గంజాయిని డిస్పోజల్ (కాల్చివేయడం) చేయడం జరిగిందని వెల్లడించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని ప్రతి ఒక్కరూ కృషి చేయలని ఎక్సయిజ్, పోలీస్, నార్కోటిక్స్ విభాగాల అధికారులు కొరుతున్నారు. ప్రభుత్వం ఇటీవల్ డ్రగ్స్ నియంత్రణ చేపట్టేందుకు విజిలెన్స్ విచారణకు అదేశాలు జారి చేసింది.గంజాయి అక్రమ రవాణా, అక్రమ అమ్మకాలపై రాష్ట్ర వ్యాప్తంగా 539 హాట్ స్పాట్లను గుర్తించినట్లు ఎక్సయిజ్ శాఖ అధికారులు తెలుపుతున్నారు.జిహెచ్ఎంసి పరిధిలో గంజాయి హాట్ స్పాట్లుగా దూల్ పేట, నానక్ రామ్ గూడాలలో గుర్తించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. వీటి పై విజిలెన్స్ అధికారులు విచారణ చెపట్టనున్నారు. ఆక్రమ అమ్మాకాల ద్వారా వచ్చిన డబ్బులు ఎక్కడికి చేరుతున్నాయన్న కదలికల పై నిఘా పెంచబోతున్నారు.

ఇప్పటి వరకు గంజాయి, డ్రగ్స్ కేసులలో అధిక సార్లు పట్టుబడిన వారి వివరాలు, వారి బ్యాంక్ స్టేట్ మెంట్లను పరిశీలించనున్నారు. ఏపి ప్రాంతాల నుంచి గంజాయి అక్రమంగా నగరంలోకి వస్తుందన్న అంశాలపై నిఘా ఉంచారు.డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సోమ్మును విదేశాలకు తరలిస్తున్నట్లు నార్కోటిక్ అధికారులు గుర్తించారు. తాజాగా ముగ్గురు నైజీరియన్లను అరెస్టు చేశారు.డ్రగ్స్ సరఫరా చేసేందుకు యువతులను, ఉపయోగిస్తున్నట్లు విచారణలో తెలిసిందని ఎస్సీ అధికారులు చెబుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కూడా కొంత మంది డ్రగ్స్ సరఫరాలో నింధితులుగా పట్టుబడుతున్నారని అధికారుల తనిఖీల్లో తెలుస్తోంది. గత 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్ అమెరికా, నైజీరియన్ల మద్య కోట్లాది రూపాయాల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్ళకుండా మొదట భారత్‌లోకి పంపిస్తున్నట్లు ఇక్కడ నుంచి హావాలా మార్గంలో నైజీరియాకు తీసకెళ్తున్నట్లు గుర్తించారు.డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. ఫారెక్స్ ఏజెంట్ల ద్వారా నైజీరియన్లు డబ్బును విదేశాలకు తరలిస్తున్నారని అధికారులు చెబుతున్నారు.గంజాయి అక్రమ అమ్మకాలతో కోట్లు కూడబెడుతున్నట్లు ఎక్సైజ్ దాడుల్లో బయడపడుతున్నాయి.దూల్ పేటకు చెందిన అంగూర్ భాయ్ అనే మహిళ గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేసిన సమయంలోవందల కోట్ల ఆస్తులను గుర్తించినట్లు నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి.

నానక్ రామగూడలో అమెకు విల్లాలు కూడా ఉన్నాయని ఆరా తీస్తున్నాయి. గంజాయి అక్రమ రవాణా లో నమోదవుతున్న కేసుల నుంచి తప్పించుకునేందుకు ఆరుగురు అడ్వకేట్లను కూడా నియమించుకున్నట్లు సమాచారం. అదే విధంగా గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల కేసులో నింధితురాలుగా ఉన్న సంగీతా సాహు అనే మహిళా గంజాయి స్మగ్లర్‌ను ఇటీవల ఒడిశాలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకు వచ్చారు. భువనేశ్వర్ కేంద్రంగా అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. హైదరాబాద్ నగర పరిధలో 5 ప్రధాన కేసులులలో నిందితురాలిగా ఉందని పోలీసులు తెలుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఇన్ స్టా రీల్స్ చేస్తూ గంజాయి సమాచారం ఇస్తూ అమ్మకాలు చేస్తుందని వెల్లడించారు. అక్రమ రవాణా అవుతున్న గంజాయి పట్టుకోవడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నెంబర్ 1 స్థానంలో నిలిచింది. ఈ జిల్లా పరిధిలోని భద్రా చలం స్టేషన్‌లో 2024లో భారీ స్థాయిలో పట్టుబడ్డ 8 కేసులలో మొత్తం 1237 కేజీల గంజాయి పట్టుకున్నట్లు ఎక్సైజ్ నివేదికల వెల్లడిస్తున్నాయి.

## విత్తనం రైతు ప్రాథమిక హక్కు

### రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** విత్తనం రైతుల ప్రాథమిక హక్కని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. అయితే గత మూడు దశాబ్దాలుగా అది మల్టీ నేషనల్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాల పండుగలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దీని ఫలితంగా రైతు ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. విత్తనం రైతు హక్కు అనేది నినాదం కాదని, అది రైతు జీవన విధానానికి మార్గదర్శకమన్నారు. ఒకప్పుడు రైతు తాను పండించిన పంటలో నుంచే విత్తనం పెంచుకొని భద్రపరిచి మళ్లీ వచ్చే పంటకు వాడుకునే వాడన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న విత్తనం నేడు క్రమంగా రైతు చేతిలో నుంచి బయటకు పోయిందని తెలిపారు. విత్తనం రైతు చేతుల్లో లేకపోతే దేశానికి ఆహార భద్రతే లేకుండా పోవచ్చన్నారు. మళ్లీ రైతులు చేతులకి విత్తనం రావాలని, రైతులు ప్రకృతి సాగు వైపు దృష్టిపెట్టాలని కోరారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రైతులు వారు తయారు చేసుకుని ప్రదర్శించిన విత్తన స్టాళ్లను పరిశీలించారు.

## సోలార్ పవర్, రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, విద్య మా ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు

### సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

### తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్7:** గ్రీన్ పవర్, రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు. గ్రీన్ ఎనర్జీ, రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠ శాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలు ఉన్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌కు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి పయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్7:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజులపాటు జరగనున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం సాయంత్రం వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళుతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనుంది. బుధవారం ఏఐసీసీ భేటీ జరగనుంది. ఈ రెండు రోజుల కీలక సమావేశాల్లో పార్టీ బలోపేతం, త్వరలో జరిగే బీహార్, తమిళనాడు ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహ రచనపై చర్చించనున్నట్టు తెలుస్తోంది.

అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో ఈ రెండు రోజుల సమావేశాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఐదు సార్లు గుజరాత్‌లో కాంగ్రెస్ ఎఐసిసి సమావేశాలు జరిగాయి. తొలిసారిగా 1885 డిసెంబర్ 28న జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించాక 1902వ సంవత్సరం డిసెంబర్ 23 నుంచి మూడు రోజుల పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన అహ్మదాబాద్‌లో ఏఐసీసీ సమావేశాలు జరిగాయి. 1907 డిసెంబర్ 26 నుంచి రెండు రోజులపాటు గుజరాత్‌లోని సూరత్‌లో రెండోసారి పార్టీ సమావేశం జరిగింది. 1921లో మూడోసారి అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు జరగడం విశేషం. 1938 ఫిబ్రవరి 19 నుంచి మూడు రోజుల పాటు నాలుగోసారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన కూడా గుజరాత్‌లో పార్టీ సమావేశాలు జరిగాయి. గుజరాత్‌లోని భవనగర్‌లో 1961లో పార్టీ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన ఐదవసారి సమావేశాలు నిర్వహించారు. 6వసారి కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో రెండు రోజులపాటు(8,9 తేదీలలో) కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాలను ఏర్పాటు చేసింది.

## సమస్యల్లో డెయిరీ కాలేజీ: పిజికి డిమాండ్ ఉన్నా అనుమతులు పెండింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏకైక డెయిరీ టెక్నాలజీ కళాశాల సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. ఈ కాలేజీలో పీజీ కోర్సులకు మంచి డిమాండ్ ఉన్నా అందుకు అనుమతులు మాత్రం లభించడం లేదు. అలాగే డెయిరీ టెక్నాలజీ కళాశాలలో రెగ్యులర్ అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈ డెయిరీ కాలేజీలోని కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగవకాశాలు రావడంతో ఇందులో చదివేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా పిజి కోర్సుకు సైతం పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడుతోంది. అయితే పిజి అనుమతుల గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఏడాది అవుతున్నా స్పందన లేకపోవడంతో వచ్చే విద్యా సంవత్సరంలో పిజి కోర్సులు చదవాలనుకుంటున్న విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. ఇప్పటికే పిజి కోర్సులు కళాశాలలో లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా హరియాణా, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో డెయిరీలో పిజి కోర్సులు చేసేందుకు రాష్ట్రం నుండి విద్యార్థులు తరలిపోతున్నట్లు చెబుతున్నారు. మరోపక్క ఈ కళాశాలలో 24 మంది అధ్యాపకులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ప్రొఫెసర్‌లు ఉన్నారు. 10 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు.

కళాశాలకు 12 మంది పూర్తిస్థాయి ప్రొఫెసర్‌ల నియామకం కోసం కళాశాల నిర్వాహకులు ప్రతిపాదనలు పంపారు. దానిపై కూడా ఇంత వరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం విద్యార్థులు ప్రాక్టీకల్స్‌లో భాగంగా పాలపదార్థాలు తయారు చేసి డెయిరీపార్లర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలో ఇప్పటి వరకు సుమారు 1000మంది విద్యార్థులు చదువు పూర్తి చేసినట్లు డెయిరీ కాలేజీ అధికారవర్గాలు వెల్లడించాయి.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహిద్దాం: విహెచ్

**హైదరాబాద్ ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11న ఉందిఆయన జయంతి వేడుకలు ఊరూరా ఘనంగా చేయాలి అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కోరారు.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉందని వారిద్దరు ఇద్దరు గురు శిష్యులు అని ఆయన కీర్తించారు. వారి జయంతి వేడుకలు ఘనంగా జరపాలి.రాహుల్ గాంధీ అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు.అంబేద్కర్ విగ్రహాన్ని తయారు చేసి పెట్టాను త్వరలో అంబేర్పెట్ వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులను ఆహ్వానిస్తాం

### రాష్ట్రంలో పెరిగిన తలసరి ఆదాయం: దేశంలో 11వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తలసరి ఆదాయం పెరుగుదలలో తెలంగాణ 11వ స్థానంలో ఉంది. అలాగే రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటుకు సంబంధించి 13వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ వృద్ధి రేట్ల వివరాలను తాజాగా కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,79,751 ఉండగా, దాని వృద్ధి రేటు 9.61 శాతంగా నమోదైంది. ఈ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 11వ స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. ఇక రాష్ట్ర జీఎస్‌డీపీ స్థిర ధరల వద్ద రూ.8,16,834 కోట్లుగా ఉండగా, దాని వృద్ధి రేటు 6.79 శాతంగా నమోదైంది. దీంతో జీఎస్‌డీపీలో రాష్ట్రం 13వ స్థానంలో నిలిచింది. అయితే ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీ రూ.16,12,579 కోట్లు ఉండగా, వృద్ధి రేటు 10.12 శాతంగా నమోదైంది. ఈ వృద్ధి రేటు లెక్కన తెలంగాణ 14వ స్థానంలో ఉంది. ఇక తెలంగాణ జీఎస్‌డీపీలో వృద్ధి రేటు స్థిర ధరల వద్ద 2022-23 సంవత్సరంలో 6.9 శాతంగా నమోదు కాగా, 2023-24లో 7.4 శాతానికి పెరిగింది. అయితే తాజా నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మాత్రం మళ్లీ 6.79 శాతానికి తగ్గింది.

# రెడ్ పప్పెట్ పిక్చర్స్ టైటిల్ 'గోదారి గట్టుపైన'

మేమ్ ఫేమస్‌తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌కు ఫస్ట్ వెంచర్. లీళి సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్‌లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో



ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాతలు ఈ సినిమా టైటిల్ గోదారి గట్టుపైనను రివిల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్‌గా వుంది. పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ప్లజెంట్‌గా వుంది. "ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. పోషిస్తాయి" అని చిత్ర దర్శకుడు చెప్పారు. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ వంటి ప్రముఖ తారాగణం ఉంది. వీరందరూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నాగ వంశీ కృష్ణ సంగీతం సమకూరుస్తున్నారు, ప్రవల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున తాళ్లపల్లి సౌండ్ డిజైనర్. ప్రస్తుతం గోదారి గట్టుపైన షూటింగ్ జరుపుకుంటోంది. తారాగణం: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సుభాష్ చంద్ర, బ్యానర్: రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్, నిర్మాత: అభినవ్ రావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మధులిక సంచన లంక, డిఓపి- సాయి సంతోష్ సంగీతం: నాగ వంశీ కృష్ణ.

# 'బ్యూటీ' నుంచి సాంగ్ రిలీజ్


వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర హీరో హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే 'బ్యూటీ' చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, పాటలు అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఓ బ్యూటీఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఖికన్నమ్మ కన్నమ్మఖి అంటూ సాగే ఈ పాటను సనారే రాయగా.. ఆదిత్య ఆర్కే, లక్ష్మీ మేఘన ఆలపించారు. ఇక విజయ్ బుల్గానిన్ హృద్యమైన బాణీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. పాట సాహిత్యం గానీ, పిక్చరైజేషన్ గానీ, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ గానీ ఎంతో అద్భుతంగా ఉంది. కన్నమ్మ పాట శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య బ్యూటీ చిత్రంలో సోలో లీడ్‌గా అందరినీ మెప్పించేలా ఉన్నారు. ఈ చిత్రంలో నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి,



నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్షన్: బేబీ సురేష్ భీమగాని, ఎడిటింగ్: ఎస్‌బి ఉద్ధవ్. ఈ ఏడాదిలో రాబోతోన్న క్రేజీ ప్రాజెక్టుల్లో 'బ్యూటీ' కూడా ఒకటి కానుంది. ఈ సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా తదితరులు సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: జె.ఎస్.ఎస్. వర్ధన్, నిర్మాతలు: అడిదాల విజయ పాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్, బ్యానర్లు: వానరా సెల్యులాయిడ్, జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్, కథ, స్క్రీన్ ప్లే: ఆర్.వి. సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి.ఎస్. రావు, డిఓపి: శ్రీ సాయి కుమార్ దారా సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: ఎస్‌బి ఉద్ధవ్, ఆర్ట్ : బేబీ సురేష్ భీమగాని పిఆర్‌ఓ: సాయి సతీష్.

# 'సీతా పయనం' ఫస్ట్ లుక్

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ ఖిసీతా పయనంఖి. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పుడు ధ్రువ సర్జా పవర్ ఫుల్ పాత్ర పోషించడానికి ప్రాజెక్ట్ లోకి వచ్చారు. శ్రీరామ నవమి సందర్భంగా ధ్రువ సర్జా ఫస్ట్ లుక్‌ను నిర్మాతలు రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ధృవ పొడవాటి, జుట్టు, గడ్డంతో మాస్ అప్పీల్ లో కనిపించారు. హనుమంతుని పేర్లలో ఒకటైన పవన్ పాత్ర అతని మెడలో రుద్రాక్ష మాలతో పరిచయం చేయబడింది, ఇది అతని పవర్ ఫుల్ నేచర్ ని ప్రజెంట్ చేస్తోంది. అర్జున్ సర్జా తన విశిష్టమైన ఫిల్మ్ మేకింగ్ అనుభవంతో, కమర్షియల్ అంశాలతో కూడిన అద్భుతమైన కథను రూపొందించారు. ఈ చిత్రానికి నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయూబ్ ఖాన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ జరుగుతోంది. ధ్రువ సర్జా షూటింగ్‌లో చురుకుగా పాల్గొం టున్నారు. తారాగణం: ఐశ్వర్య అర్జున్, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ, అర్జున్, ధ్రువ సర్జా, సాంకేతిక బృందం: కథ, దర్శకత్వం: అర్జున్ సర్జా, నిర్మాత: శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సంగీతం: అనుప్ రూబెన్స్, డిఓపి: జి బాలమురుగన్, ఎడిటర్: అయూబ్ ఖాన్.



# 'చంద్రేశ్వర' విడుదలకు రెడీ

శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన సస్పెన్స్‌తో కూడుకున్న క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ చంద్రేశ్వర. ఈ సినిమా ఏప్రిల్‌లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇటీవల అఖిల నన్ను పట్టించుకోవే సాంగ్ సరిగమ మ్యూజిక్ ద్వారా చిత్ర యూనిట్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, కో ప్రొడ్యూసర్ పి. సరిత మాట్లాడుతూ, చంద్రేశ్వర మూవీలో ప్రేక్షకులని మెప్పించే సాంగ్స్ నచ్చాయని అనుకుంటున్నాం. సినిమాను కూడా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. మీ అందరి సపోర్ట్ మా టీమ్‌కు కావాలి. అన్నారు. కో ప్రొడ్యూసర్ వి. బాలకృష్ణ మాట్లాడుతూ, ముందుగా మీ అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు. ఇటీవల మా చంద్రేశ్వర మూవీలోని సాంగ్ లాంచ్ చేయడం సంతోషంగా ఉంది. మాకు సపోర్ట్ చేస్తున్న మీడియా మిత్రులకు థ్యాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. చంద్రేశ్వర మూవీని సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ డాక్టర్ రవీంద్ర చారి మాట్లాడుతూ, నేను సినిమా ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. చంద్రేశ్వర మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నా. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషనల్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాలయాలు నిర్మించారు. అప్పటి వారి జీనవ విధానం ఎలా ఉండేది అనే అంశాలు ఆకట్టుకుంటాయి. డివోషనల్ టచ్‌తో పాటు మంచి కామెడీ కూడా ఈ సినిమాలో ఉంటుంది. ఏప్రిల్‌లో మా చంద్రేశ్వర చిత్రాన్ని మీ ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తాం అన్నారు. నటీనటులు: సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు, టెక్నికల్ టీమ్, సంగీతం: జెరాడ్ ఫెలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయిచరణ్, లిరిక్స్: వెంకట్, వై.జ్యోతి డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు, కో ప్రొడ్యూసర్ పి.సరిత, వి. బాలకృష్ణ, ప్రొడ్యూసర్: డాక్టర్ రవీంద్ర చారి.






# 'వచ్చిన వాడు గౌతమ్' ఫస్ట్ లుక్ అదుర్స్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నుండి వస్తున్న మరో ఎక్సయిటింగ్ మూవీ వచ్చినవాడు గౌతమ్. మెడికల్ యాక్షన్ మిస్టరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. గోల్డ్ లైన్ క్రియేషన్స్, ప్రవల్లిక యోగి కో ప్రొడ్యూసర్. బ్లెడ్ అండ్ స్టైత్‌తో ఉన్న అశ్విన్ బాబు లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయి రోణక్ కేమియో పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అశ్విన్ బాబుతో పాటు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్, ఖేడేకర్, అభినయ, అజయ్, విటివి గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ, అమర దీప్, అభిత్ భూషణ్, నాగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. గౌర హరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం. ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, ఎంఆర్ వర్మా ఎడిటర్. సురేష్ భీమగని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం 90శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. బేలన్స్ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, పూర్తి చేసుకుని, త్వరలో మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. నటీనటులు: అశ్విన్ బాబు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అభినయ, అజయ్, అమర్ దీప్, జుగిజు గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ,అభిత్ భూషణ్, నాగి, సాంకేతిక నిపుణులు: స్టోరీ - స్క్రీన్ ప్లే - డైరెక్షన్ : మామిడాల ఎం. ఆర్. కృష్ణ, నిర్మాత : టి. గణపతి రెడ్డి' కో ప్రొడ్యూసర్: ప్రవల్లిక యోగి, లైన్ ప్రొడ్యూసర్:టి. బద్రినాథ్ రెడ్డి, బ్యానర్: అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్స్ డీవోపీ: ఎం. ఎన్ బాల్ రెడ్డి, మ్యూజిక్: గౌర హరి ఎడిటింగ్: ఎంఆర్ వర్మా ఫైట్స్: పృథ్వి, బింబిసారా రామకృష్ణ, ఆర్ట్: సురేష్ భీమగని.




# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' నుంచి ట్రైలర్

ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరోగా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ గుడ్ బ్యాడ్ అగ్లీ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్‌లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్ కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్‌గా వుండబోతోంది సూచిస్తోంది. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్‌ని మెస్మరైజింగ్‌గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్‌లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, జివి ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్ గా వున్నాయి. అద్భుతమైన యాక్షన్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లతో గుడ్ బ్యాడ్ అగ్లీ ఆడియన్స్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతుందని ఈ యాక్షన్ ప్యాక్డ్ ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ సినిమాపై ట్రైలర్ అంచనాలని మరింతగా పెంచింది. తారాగణం: అజిత్ కుమార్, త్రిష కృష్ణన్, ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్ స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అను వర్ధన్ / రాజేష్ కమర్సు పీఆర్వో: సురేష్ చంద్ర పీఆర్వో(తెలుగు): వంశీ శేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో మార్కెటింగ్ (తమిళం): డిఖివన్ సౌండ్ డిజైన్: సురేన్ స్టిల్స్: జి ఆనంద్‌కుమార్.



# రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న 'వర్జిన్ బాయ్స్'!

ఈ సమ్మర్ సీజన్‌లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్‌మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్‌టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్‌లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరొకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. బ్రో.. ఆర్ యు వర్జిన్? అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీహిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది.




# 'తత్వం' ఫస్ట్ లుక్ లాంచ్

తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ కొత్త కథలు, వినూత్నమైన కథలకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం ఖితత్వంఖి. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖదర్శకుడుమారుతి, కల్ట్ చిత్రాల నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ, మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయట పడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా, ఆసక్తిగా ఉంటుంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. మా పోస్టర్‌ను విడుదల చేసినమారుతి, ఎస్‌కేఎన్‌లకు మాథ్యాంక్స్ చెబుతున్నాం. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా సినిమా తప్పకుండా నచ్చుతుంది అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ భరద్వాజ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: భరత్ రోంగలి, ఎడిటర్: విప్లవ్ నైషదం, కెమెరా:భరత్‌పట్టి, డిఐ:భూషణ్,దర్శకుడు: అర్జున్ కోల, నిర్మాత: వంశీ సీమకుర్తి.



# ఆఫీసులో స్నేహంగా..

ఇంట్లో కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని పెంచుకున్నప్పుడే హ్యాపీగా, అరమరికల్లేకుండా వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదించవచ్చు. ఈ సూత్రం పనిచేసే ప్రదేశంలో వర్తిస్తుంది. ఎందుకంటే రోజులో మనం ఇంట్లో ఎంత సమయం గడుపుతామో ఆఫీస్‌లోనూ దాదాపు అంతే సమయం వెచ్చిస్తుంటాం. కార్యాలయంలో మనం గడిపే 8,10 గంటల సమయంలో కొలీగ్స్, గ్రూప్ సభ్యులతో ఎంత స్నేహంగా ఉంటే అంత ఉత్సాహంగా పనులు పూర్తి చేసుకోవచ్చు. పైగా ఆఫీసుకు వెళ్లాలన్న ఉత్సాహం కూడా పెరుగుతుంది. ఇది చక్కటి ఉత్పాదకత రూపంలో అటు సంస్థకూ మేలు చేస్తుంది. ఇటు కెరీర్ పరంగా అభివృద్ధికి దోహదం చేస్తుంది. మరి, కొలీగ్స్‌తో అనుబంధం పెంచుకోవడం




వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో చూద్దాం. మనసు ప్రశాంతం ఉంటే చురుగ్గా పనిచేయగలం. ఇలాంటప్పుడు కొత్త కొత్త ఆలోచనలు వస్తుంటాయి. ఇలాంటి క్రియేటివిటీ మనం చేసే పనికి అవసరం. కాబట్టి మన మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలంటే అందరితో స్నేహంగా మెలగాలి. వాళ్లతో కలిసిపోవడం, కలుపుగోలుగా మాట్లాడటం వల్ల వాళ్ల మనసులో ఉన్న ఆలోచనలు కూడా అంతే ఫ్రీగా పంచుకోగలుగుతారు. అందువల్ల మన మనసులో మరిన్ని కొత్త ఆలోచనలు పుట్టుకురావచ్చు. వీటిని ఆచరణలో పెడితే మనలోని నైపుణ్యాలు ప్రత్యేకతలతో ఉత్పాదకతను మరింత పెంచుకోగలుగుతాం. ఇది అంతిమంగా మన కెరీర్ అభ్యున్నతికి దోహదం చేస్తుంది. కొలీగ్స్‌తో స్నేహంగా ఉంటూనే వారి కంటే మరింత మెరుగ్గా పని చేయాలన్న పోటీతత్వాన్ని పని ప్రదేశంలో పెంచుకుంటే చక్కటి అవుట్‌పుట్‌ను సంస్థకు అందించవచ్చు. అయితే నా కంటే వాళ్లు బాగా చేస్తున్నారని అసూయ, ద్వేషాలుకలుగుతాయి.

అవతలి వారిని ప్రశంసిస్తూ బెస్ట్‌గా నిరూపించుకోవచ్చు. అందువల్ల పని ప్రదేశంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉంటుంది. మీకే కాదు సంస్థకు మేలు చేస్తుంది. అవతలి వారు మనల్ని ప్రశంసించినా పనిలోలోపాల్ని సరిచేసుకోమని చెప్పినా పాజిటివ్‌గా స్వీకరించాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా పని పూర్తి చేసుకోగలం. ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే సంస్థలు తమ వంతుగా కృషి చేయాలి. సిబ్బంది మధ్య చెలిమి పెంచడానికి డిబేట్స్, టీమ్‌లంచ్, సృజనాత్మకత పెరిగేలా కొన్ని ఆటలు వంటివి ప్లాన్ చేసుకోవచ్చు. ★

## ఆధ్యాత్మికం

# పరిభ్రమించే కాలచక్రం!



ఆదిశంకరాచార్యుల వారిని సాక్షాత్తు పరమేశ్వరుడే అంటారు. భజగోవిందం లో అద్భుత తాత్విక సూత్రాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారాయన. ఆ శ్లోకాల్లో కొన్ని ముఖ్యాంశాలను గుర్తుచేసుకుందాం.. అవసాన కాలంలో నీ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షి ంచలేవని గ్రహించి, గోవిందుణ్ణి భజించు మూర్ఖుడా! అంటూ ఒక వ్యాకరణ పండితుడికి శంకరులు చేసిన హితోపదేశం అమూల్యమైంది. దేహంలో ఊపిరి ఉన్నంత వరకు నీ యోగక్షేమాలు తెలుసుకుంటారు. తర్వాత చెంతకు చేరారు. సంపాదించే శక్తి ఉన్నంతవరకూ అంతా బాగానే చూస్తారు. తర్వాత ఆ గౌరవం ఉండదు. కనుక ధనంపై ఆశ వదిలేసి సదాలోచనలకు చోటివ్వు ఇంకా డబ్బు కావాలంటూ అత్యాశపడకు. ధనం గొప్పదని ఎన్నడూ తలవకు. దానివల్ల ఏ మాత్రమూ సుఖం ఉండదు. ధనికులకు కన్న కొడుకును చూసినా భయంగానే ఉంటుంది. మనసులోని మాలిన్యాలను తొలగించే గోవిందుణ్ణి భజించు శరీరాన్ని చూసుకుని మోహానికి లోనవకు. అది కేవలం నెత్తుటితో నిండిన మాంసపుముద్ద. జనమంతా రోగపీడితులై, దేహాభిమానం విడిచిపెట్టకుండా దుఃఖంలో పడి కొట్టుకుపోతున్నారే కానీ సుఖపడేవారు ఎవరూ లేరు. వయసు పెరిగే కొద్దీ బంధాలు పెరుగుతాయి. రాత్రి, పగలు, శిశిరం, వసంతం.. ఒకదాని వెంట ఒకటిగా కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది. ఆశ అనే పెనుగాలి నిన్ను సంసారబంధంలోకి ఈడ్చుకెళ్తుంది. కర్మలు, బంధాల నుంచి విముక్తం అయ్యేందుకు గోవిందుని భజించు అంటూ ఆశామోహాలను వివరించారు. బాల్యంలో ఆటలు, యవ్వనంలో స్త్రీవ్యామోహం, వృద్ధాప్యంలో వ్యాకులం ఇలా ప్రతి దశలోనూ లౌకిక విషయాలే తప్ప పరమాత్మునిపై ఆసక్తి ఉండదు. బ్రహ్మ జ్ఞానం కలిగించే గోవిందుని స్మరించు అంటూ మాయాప్రపంచం గురించి తెలియజేసారు. ★

# దంతాలకు పగుళ్లు రాకుండా..

దంతాలు ఎంత బలంగా ఉన్నప్పటికీ కొన్ని పొరపాట్ల వల్ల వాటిపై పగుళ్లు ఏర్పడుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ దంతాలను సంరక్షించుకోవచ్చు.

నోటిని పరిశుభ్రంగా ఉంచుకుంటే దంతాల దృఢత్వం చెదరదు. రోజుకు రెండుసార్లు పళ్లను శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

నిద్రలో కొంతమంది ముఖ్యంగా పిల్లలు.. పళ్లుకొరుకుతూ ఉంటారు. ఇలా చాలా కాలం కొనసాగితే దంతాలపై పగుళ్లు ఏర్పడతాయి. వైద్యుని సంప్రదించి పళ్లు కొరికే సమస్యను పరిష్కరించుకోవడం మంచిది..

శరీరంలో కాల్షియం, డి విటమిన్ లోపించినప్పుడు దంతాలు బలహీనమై విరిగిపోతుంటాయి. నిత్యం పాలు, పాల పదార్థాలు, చేపలు, గుడ్లు, ఆకుకూరలు లాంటి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. ఉదయాన్నే లేత సూర్యకిరణాలు శరీరానికి తాకేలా చూసుకోవాలి. పుల్లని పదార్థాలు, దంతాలపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. దంతాలను సంరక్షించే ఎనామిల్ పొరను దెబ్బతీస్తాయి. దీంతో దంతాలు విరిగిపోవచ్చు. ఊరగాయలు, పండ్ల రసాలు, పుల్లని పండ్లు, టమాటా కెచప్ లాంటివి తీసుకున్న తరవాత మంచి నీటితో నోటిని పుక్కిలించాలి. శీతల పానీయాలు, కాఫీ, టీలు తాగడాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలి. ★

# టెక్స్ట్ మెసేజ్‌లతో మాటల యుద్ధం

ఈ ఆధునిక యుగంలో మొబైల్స్ సర్వసాధారణమయిపోయిన తర్వాత ఒకరితో మరొకరు సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం సులభమయిపోయింది.

దీనివల్ల అనేక ప్రయోజనాలున్నా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఇలాంటి ఇబ్బందే టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా దెబ్బలాడుకోవటం దీనికే మానసిక నిపుణులు ఫిక్సింగ్ అని పేరు పెట్టారు. దీని వల్ల కొన్ని లాభాలున్నా నిపుణుడు డాక్టర్ ప్రసారరావు ఆ నష్టాలేమిటో చూద్దాం.. ఎదురెదురుగా ఉండి దెబ్బలాడుకున్నప్పుడు వాడే భాష హావభావాలు, శరీర కదలికలు మొదలైనవి ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. కానీ టెక్ట్స్ మెసేజ్‌లలో కేవలం పదాలు మాత్రమే ఉంటాయి. దానిని ఎవరు ఏ విధంగానైనా అర్థం చేసుకోవటం వల్ల అనేక అపార్థాలు ఏర్పడే అవకాశం కూడా ఉంది.

దీనితో గొడవలు మరింతగా పెరిగిపోతాయి.

ఎదురెదురుగా ఉండి దెబ్బలాడుకున్నప్పుడు ఆవేశం తగ్గిన తర్వాత రాజీ పడటానికి అవకాశం ఉంటుంది. మన మెదడు అవతల వ్యక్తులతో మనం గడిపిన మంచి గుర్తులను వెలికి తెస్తుంది. దానితో వారి పట్ల మనకు సానుకూలత ఏర్పడే అవకాశం ఉంటుంది. టెక్ట్స్ మెసేజ్‌లలో అలాంటి అవకాశమే ఉంటుంది.

'ఫిక్సిటింగ్' లో గొడవలు త్వర త్వరగా పెరిగిపోతాయి. కొన్నిసార్లు అవతల వ్యక్తులతో మనకున్న బంధాన్ని తెంచేసుకొనే పరిస్థితులు కూడా ఏర్పడతాయి. మిలినియల్స్ జెన్ జెడ్ (18 నుంచి 35 సంవత్సరాల లోపు ) లు ఎక్కువ సార్లు 'ఫిక్సింటింగ్'లోకి దిగుతారు.

నివారణ మార్గాలివే..

టెక్స్ పంపేముందు మనం చెప్పదలుచుకున్న భావం కరెక్టేనా అనే విషయాన్ని ఒకటికి రెండు సార్లు చూసుకోవాలి.

భాషను కూడా చెక్ చేసుకున్న తర్వాత మాత్రమే మెసేజ్‌ను పంపాలి.

మెసేజ్‌లు పంపే సమయంలో 'నేన్ను' అనే పదాన్ని ఎక్కువ సార్లు వాడకండి. నాకు ఇలా అర్థమైంద్ఙి అని వాడితే సమస్యకు పరిష్కారం వెంటనే పరిష్కారం లభిస్తుంది.


మాటల దెబ్బలాటకు రంగ సిద్ధం అవుతోందనుకుంటే ..

ఛాటింగ్ నుంచి బయటకు వచ్చేయండి.

మెసేజ్‌ల ద్వారా మాటల యుద్ధం ముదురుతోందనుకున్నప్పుడు.. నేరుగా మాట్లాడటానికి ప్రయత్నించండి. లేకపోతే నేరుగా కలవండి. ★

# నిమ్మకాయ షర్బత్

నిమ్మకాయతో షర్బత్ రుచిగా ఉంటుంది చక్కెర కలుపుతాము కాబట్టి. కానీ చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకు బదులుగా అల్లం, పుదీనా, కీరదోస కలిపితే ఎన్నో ప్రయోజనాలు.. నిమ్మరసం, అల్లం, పుదీనా, కీరదోస వేసిన నీళ్లు తాగటం వల్ల నీరసం, నిస్సత్తువ ఆవరించవు. రోజంతా తాజగా, ఉత్సాహంగా ఉంటుంది. శరీరానికి సోడియం, పొటాషియం, పీచు, చక్కెర, కాల్షియం, ఐరన్, ప్రొటీన్లు, విటమిన్లు అందుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ సవ్యంగా పనిచేస్తుంది. శరీరంలో చేరిన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఊబకాయం రాదు. కాలేయానికి, మూత్రపిండాలకు మంచిది. రోజుకు రెండు లీటర్ల నీళ్లు తాగమంటారు వైద్యులు. పిల్లలతో అన్ని నీల్లు తాగించాలంటే కష్టమే. ఇలా పేచీ పెట్టకుండా ఇష్టంగా తాగేస్తారు. అల్లం, కీరదోస, నిమ్మకాయలను స్లైసులుగా కట్ చేసి, రెండు లీటర్ల నీళ్లలో వేయాలి. కొన్ని పుదీనా ఆకులను వేయాలి. రెండు గంటలు ఫ్రిజ్‌లో పెట్టి తీస్తే సరి. ఇన్‌ఫ్యూజ్డ్ వాటర్‌రెడీ! ★



# కొబ్బరిపాలతో అల్సర్లకు చెక్!

అల్సర్లను తగ్గించే కొబ్బరి పాలు

దేవుడికి కొబ్బరికాయ కొట్టినప్పుడల్లా కొబ్బరిని ఇష్టంగా తింటాం. ఇంకా ఎక్కువుంటే పచ్చడి చేస్తాం. కొబ్బరి రుచే కాదు పోషకాహారం కూడా. ముఖ్యంగా కొబ్బరిపాలు మరీ శ్రేష్టం. అందులో ఏమేం ఉంటాయంటే.. కొబ్బరి పాలలో శరీరానికి కావలసిన ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, సెలీనియం, ఫోలెట్, సి విటమిన్ ఉంటాయి. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని సురక్షితంగా ఉంచుతాయి. అంటే ముడతలు పడదు. పొడిబారదు. కాంతివిహీనమవదు. దురద, మంట, దద్దులు, సొరియాసిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి అదుపులో ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. కానీ ఎక్కువ మోతాదులో మాత్రం తీసుకోకూడదు. పొట్ట, నడుం దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. ఊబకాయం రాదు. ఇన్ఫెక్షన్లు కలిగించే వైరస్‌లను హరిస్తాయి. నొప్పి, వాపు వంటివి తగ్గుతాయి. కడుపులో అల్సర్లు చాలా వరకు తగ్గుతాయి. వెంట్రుకలు చిట్లడం, రాలటం తగ్గుతుంది. పాలతో టీ, కాఫీ తయారు చేసుకుంటాము కదా. కొబ్బరిపాలతో కూడా కాఫీ, టీ తయారుచేసుకోవచ్చు. కొంచెం ప్రత్యేకంగా ఉంటుంది. మంచి ఆరోగ్యం కూడా కూరలు, ఓట్‌మీల్, ప్రొటీన్‌షేక్, స్మూథీస్‌లలో కొబ్బరిపాలు కలుపుకోవచ్చు. ఈ పాలతో సలాడ్స్‌కు అదనపు రుచి వస్తుంది. సాధారణ పాలకంటే ఈ పాలు ఎక్కువ పోషకాలు కలిగి ఉంటాయి. కొబ్బరిని తురిమి వడకడితే వచ్చేవే కొబ్బరి పాలు. ★



# టిటిడిలో కుర్చీలు కదలని వారికి స్థానచలనం !

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** పపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్‌టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియను వేగవంతం చేసేదిశగా తిరుమలతిరుపతిదేవస్థానం అడుగులేయనుంది. ఏడుకొండలపై ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించడమే దీని లక్ష్యంగా నిర్ధేశించారు. తిరుమలలోమరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దే పనులు మొదలుకానున్నాయి. రానున్న వార్షిక బ్రహ్మోత్సవాల సమయానికి ఈ ప్రణాళికలు ప్రారంభమయ్యే దిశగా టిటిడి అధికారులు కదలనున్నారు. మహిమాన్వితమైన కలియుగప్రత్యక్షదైవం,కులదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత విశ్వాసం, భక్తిశ్రద్ధలు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ విషయాలపై బుధవారం అమరావతిలోని సచివాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ వి.హర్షవర్ధన్‌రాజు, జెఇఒ వీరబ్రహ్మాం, ఎఫ్ఎసిఎ బాలాజీ ఇతర అధికారులతో సుధీర్ఘ సమీక్షలో కీలక నిర్ధేశం చేశారు. ఇప్పటికే తిరుమలపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించడానికి వీల్లేకుండా చేశారు. రాజకీయనాయకులు,ప్రజాప్రతినిధులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు వస్తే ప్రత్యేక ప్రోటోకాల్ ,హంగు ఆర్భాటం ఉండకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని మార్పులు తీసుకువచ్చారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత ,సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు ,వసతి,దర్శనాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు దిశానిర్ధేశం కూడా చేయడం విశేషం. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై సిఎం స్పష్టమైన నిర్ధేశం చేశారు. వారిలో మరింతగా అనందం కనబడాలని స్పష్టం చేయడం సిఎం ఆశయాలకు దర్పణం, రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలనేది యాక్షన్‌ప్లాన్ . క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందిస్తున్నారు.

**- విజన్‌డాక్యుమెంట్ 2047 లక్ష్యాలు :**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు ,వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం ,ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది. తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా పనిచేయాలనేది సిఎం సూచనలు. తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. దళారీవ్యవస్థను కట్టడిచేసిన విజిలెన్స్ వింగ్ అధికారులు ,తిరుమలకు వచ్చే భక్తులు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, పలు రకాల ఆర్జిత సేవలు,అన్ని రకాల దర్శన టిక్కెట్లు, టోకెన్లు సహా తిరుమల,తిరుపతిలో ఉండే వసతి భవన సముదాయాల్లో గదులు బుకింగ్, పొందడం వాటికి ఈకెవైసి ఆధార్ అథెంటిషికేషన్ వ్యవస్థ అమలుచేయాలని సూచించారు.

**- అన్యమత ఉద్యోగులకు కాలం చెల్లినట్లే!:**

హిందూ ఆలయంలో హిందుమతంపై విశ్వాసమున్నవాళ్ళే, ఆచరిస్తున్నవాళ్ళే పనిచేయాలని, దీనికి విరుద్ధంగా ఉండేవారిని తక్షణం బదిలీ చేయడానికి సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. టిటిడిలో క్రిందిస్థాయిలో అటెండర్ నుండి డిప్యూటీ ఇఒ హోదా అధికారుల వరకు ,టిటిడికి చెందిన పలు కళాశాలలు, విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ళు, వైస్‌ప్రిన్సిపాళ్ళు, హాస్టల్ వార్డెన్‌లు ఇలా దాదాపు 300మంది ఉన్నట్లు సర్కార్‌కు నివేదిక,ఇప్పటికే 18మంది అన్యమతస్థులైన ఉద్యోగులను బదిలీ చేసినా కొందరు కుర్చీలు వీడకపోవడంపై సిఎం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అన్యమతస్థులను సాగనంపాలని ఆదేశించడం ప్రత్యేకతసంతరించుకుంది.

**- తిష్టవేసిన వారిని పంపేయండి:**

టిటిడి నిబంధనల మేరకు దేవుని చెంత భక్తివిశ్వాసాలతో సేవచేసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి డిప్యూటేషన్ పై వచ్చే ఐఎఎస్, ఐపిఎస్,అటవీశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన ఉద్యోగులు రెండేళ్ళపాటు సేవ చేసుకోవాలి. ఆపై వారందరినీ తిరిగి వారివారి మాతృశాఖకు సాగనంపాలనేది ఉత్తర్వులు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, వైసిపి టిటిడి పాలకమండలి పెద్దల అడుగులకు మడుగులు వత్తిన , తానా అంటే తందానా అని వంతపాడిన ఉన్నతాధికారులు, అధికారులు ఇంకా కూటమి ప్రభుత్వంలో పదినెలలుగా తిష్టవేసుకుని టిటిడి లో జరిగే అభివృద్ధి, అన్యాయాలు,అక్రమాలపై చర్యలు సమాచారాన్ని వైసిపి పెద్దలకు(విశ్వాసపాత్రులుగా)చేరవేస్తున్నారు. టిటిడి ఉద్యోగులు దీనిపై ఆగ్రహం చెందారు. ఇప్పుడు తాజా సమీక్షలో అలాంటి వారందరికీ, తిష్టవేసిన వైసిపి అధికారులను పంపేయాలని స్పష్టంగా ఆదేశాలివ్వడంతో తిరుపతి జెఇఒ,తిరుమలలో రెవెన్యూ అధికారి, అటవీశాఖ అధికారి, తిరుపతి విఎస్ఒ, ఎస్వీబిసిలో తెల్ల ఏనుగులు, టిటిడిలో విశ్రాంత అధికారులు, తెల్ల ఏనుగులు పదుల సంఖ్యలో కుర్చీలు వదలాల్సి వచ్చింది.

# రైల్వే బోర్డు తాజా సంస్కరణలతో అక్రమాలకు తెరపడేనా?

**గుంతకల్,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వేలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణలో అక్రమాలు చోటు చేసుకోకుండా రైల్వే బోర్డు తాజాగా ప్రవేశపెట్టిన నూతన సంస్కరణల అమలుతో అక్రమాలకు తెరపడుతుందా..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా రైల్వేలోని అన్ని విభాగాలలో ఇకపై నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పదోన్నతుల నియామకాల ఫలితాలను ఆయా రైల్వే జోన్‌లు ఉత్పత్తి కర్మాగారాలకు చెందిన హెచ్‌ఆర్‌డి ఉన్నతాధికారులు, ఆయా రైల్వే జోన్‌లకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌లు తుది ఫలితాలను వెల్లడించే ముందు పర్సనల్‌గా సంతకం చేసి ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. తద్వారా పదోన్నతుల నియామకాల ప్రక్రియలో ఏం జరిగిన పిసిపిఓలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని రైల్వే బోర్డు తన ఆదేశాల్లో చెప్పకనే చెప్పింది. ఈమధ్య కాలంలో వివిధ రైల్వే జోన్‌లలోని కొన్ని డివిజన్‌లలో పదోన్నతుల నియామకాల ప్రక్రియలో చోటు చేసుకుంటున్న అవినీతిపై వస్తున్న ఆరోపణలు విషయం తెలిసిందే. తూర్పు మధ్య రైల్వే జోన్ మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్ఐల పదోన్నతుల పరీక్షలో అవినీతి, అక్రమాల బండారం బట్టబయలు కావడంతో బాధ్యులైన ఇద్దరు ఉన్నతాధికారులు, 17మంది లోకో పైలట్లతో సహా ఏకంగా 26మందిని సిబిఐ అరెస్టు చేసింది. ఈ విషయాలన్నింటిని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు ఈ ఏడాది మార్చి 4కి ముందు నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్షలన్నింటినీ

రద్దు చేసి వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్ఆర్‌బిల ద్వారా సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించాలని ముందుగా నిర్ణయించింది. అయితే కార్మికులు, కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడికి తలొగ్గిన రైల్వే బోర్డు ఎట్టకేలకు దిగి వచ్చి దేశవ్యాప్తంగా 17రైల్వే జోన్‌లు, మరో 6ఉత్పత్తి కర్మాగారాలలో పెండింగ్‌లో ఉన్న 266పదోన్నతుల నియామకాల ప్రక్రియను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రిన్సిపల్ సిపిఓల భుజాలపై పూర్తి బాధ్యతలను ఉంచింది. అంతిమంగా తుది నిర్ణయం తీసుకుని తామే స్వయంగా (స్వీయ) సంతకం చేసిన తర్వాతనే తదుపరి ప్రక్రియ ముందుకు వెళ్తుంది. ఈ మేరకు ఆయా రైల్వే జోన్‌ల జనరల్ మేనేజర్(పర్సనల్)లకు రైల్వే బోర్డు ఆదేశించింది.


రైల్వే బోర్డుకు చెందిన అభిజ్ఞ వర్గాల సమాచారం మేరకు పదోన్నతుల ప్రక్రియకు సంబంధించిన వ్రాత పరీక్షలు,దృవీకరణ పత్రాల పరిశీల, పోస్టింగ్స్‌లను కొన్ని రైల్వే జోన్,డివిజన్‌లలో

ఇంతవరకు పూర్తి కాలేదు. వాటి ఫలితాల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సెంట్రల్ రైల్వే జోన్‌లో 39 సెలక్షన్స్ నిర్వహించగా ఈస్టన్ రైల్వేలో 21, తూర్పు తీర రైల్వే-13,తూర్పు మధ్య రైల్వే-19, నార్త్ సెంట్రల్ రైల్వే-10,ఈశాన్య రైల్వే-3,ఈశాన్య సరిహద్దు రైల్వే-6,నార్థన్ రైల్వే-23, వాయువ్య రైల్వే-1,దక్షిణ మధ్య రైల్వేలో-13,ఆగ్నేయ మధ్య రైల్వే-10, సదరన్ రైల్వే-23,నైరుతి రైల్వే-26,ఆగ్నేయ రైల్వే-12,పశ్చిమ్ రైల్వే-16,పశ్చిమ మధ్య రైల్వే-16, బెనారస్‌లో కోమోటివ్ వర్క్స్,చిత్తరంజన్‌లో కోమోటివ్ వర్క్స్, ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలలో ఒక్కొక్కటి చొప్పున మెట్రో రైల్వేలో రెండు రైల్ వీల్ ఫ్యాక్టరీలో మరో ఐదు చొప్పున మొత్తం 17రైల్వే జోన్లలోని ఆయా డివిజన్‌లతో పాటు మరో ఉత్పత్తి కర్మాగారాలలో కలిపి మొత్తం 266డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ సెలక్షన్స్‌లో ఉన్నట్లు అధికారిక సమాచారం.

# జూన్ కల్లా హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయడమే లక్ష్యం

## - ఆర్థిక ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సోమవారం అనంతపురం జిల్లా ఉరవకొండ అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. ఉరవకొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువపై అధికారులతో కలిసి మంత్రి పర్యటించి పనులను సమగ్రంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో 201419 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆరోజున శరవేగంగా 40 శాతం పనులను పూర్తిచేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కనీసం ఒక గంప మన్ను కూడా కాలువ మీద తీసేయలేదన్నారు. తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాపై ఉన్న ప్రత్యేక ప్రేమ, అభిమానంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరుగుతున్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి సీఎం మాకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. ఒక ప్రాజెక్టు మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు ఎప్పుడూ జరపలేదన్నారు. ఒక పోలవరం మినహా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు ఒక బడ్జెట్లో జరిపినటువంటిది ఎక్కడా కూడా లేదన్నారు. తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగిల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదన్నారు. కేవలం కేటాయింపులు జరిపి ప్రచారం చేసుకునే ఆలోచన తమకు లేదని, పనులను కూడా వెంటనే ప్రారంభించామన్నారు. ఈ ఏడాది మార్చి 15 20వతేదీ మధ్య బడ్జెట్ అప్రూవల్ పూర్తి చేసుకుంటే, అప్పటికే సన్నద్ధత పనులు పూర్తి చేసుకుని 20 రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పనులు ప్రారంభమయ్యాయని, అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్న హంద్రీనీవా కాలువలో 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు ఇప్పటికే పూర్తిస్థాయిలో చేసేయడం జరిగిందన్నారు. 10 నుంచి 15 శాతం పని ఇప్పటికే పూర్తయిందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారన్నారు.



హంద్రీ నీవా కాలువ పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి

హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, కాంట్రాక్టర్లు అందరూ కూడా ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్ అన్నారు. 20 ఏళ్లపాటు కాలువలో ఎంత మట్టి ఎత్తివేశామో.. దాంట్లో 60 70 శాతం మట్టిని ఇప్పుడు తీయాల్సి వస్తుందన్నారు. 7 మీటర్ల కాలువని పెంచుతున్నామని, 12 మీటర్ల నుంచి 19 మీటర్ల వెడల్పు వరకు చేసుకుంటున్నామని, 20 సంవత్సరాలలో జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తిచేసేలా ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలోకి వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని, సాయిల్ బిహేవియర్, సెట్టింగ్ చాలా వేగంగా చేస్తామనుకుంటే వర్షాలు ఉండడం, కెనాల్ లో నీరు ఆగిపోయిన వెంటనే డ్రై కాకపోవడంతో స్లైట్ డ్రై కాక స్లస్సి మెటీరియల్ వస్తోందని, తీయడానికి మిషన్లు ఇరుక్కుపోతున్నాయని, టిప్పర్లు సగం మాత్రమే లోడ్ చేసుకుని ఎక్కువసార్లు తిరగాల్సి వస్తోందని, ఇలా అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని, ఈరోజుకు 195 పెద్ద ఎస్కవేటర్లు పనిచేస్తున్నాయని, దానికి రెట్టింపు స్థాయిలో టిప్పర్లు, రోజర్లు, కాంప్యాక్టర్స్ పనిచేస్తున్నాయన్నారు. నిశ్శబ్దంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు.

# సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ సంక్లిష్టం



## ఇప్పటికే వరుసగా 4 ఓటములు

### మిగిలిన 9లో 8 గెలిస్తేనే ఆరెంజ్ ఆర్మీకి ఛాన్స్

**ఢిల్లీ:** పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపిఎల్-2025 సీజన్‌లో ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్‌పై ఆరెంజ్ ఆర్మీ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. గుజరాత్ టైటాన్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమిష్టిగా విఫలమైన సన్ రైజర్స్ హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ 18వ సీజన్‌లో బరిలోకి దిగినా పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్ గండాన్ని ఎదుర్కొంటోంది. ఈ జట్టు ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా, వీటిల్లో 8 మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్‌కు చేరే అవకాశం ఉంటుంది. తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చినాకానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయం నమోదు చేసిన సన్ రైజర్స్, ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది. ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ 5 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 1 దాంట్లో విజయం సాధించగా, 4 ఓటమి చెందింది. దీంతో 2 పాయింట్లు, 1.629 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో అట్టడుగున 10వ స్థానంలో కొనసాగుతోంది. ఇక నుండి ఈ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచినా, ఈ సారి మాత్రం ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది. లీగ్ దశలో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 9 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఎలాంటి సమీకరణంతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరాలంటే ఆ జట్టు ఇంకా 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అప్పుడే 9 విజయాలు 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది. ఈ 9 మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లు ఓడినా సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

ఈ జట్టు నెట్ రన్‌రేట్ కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకోవాలి. మరో మూడు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్ రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించనుంది. సన్ రైజర్స్ బ్యాటర్లు చెలరేగితేనే ఆ జట్టుకు విజయాలు దక్కుతాయి.

ముఖ్యంగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్‌లు బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. ఈ నలుగురు ఫామ్‌లోకి వచ్చి భారీ స్కోర్లు నమోదు చేస్తేనే ఇతర ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతోంది. భారీ స్కోర్లు నమోదు అయితే బౌలర్లు సైతం సత్తా చాటుతారు. వీలైనంత త్వరగా సన్ రైజర్స్ తమ తప్పిదాలను సరిదిద్దుకొని చెలరేగాలి. లేకుంటే ఈ సీజన్‌లో కూడా ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు నిరాశే ఎదురవుతోంది.



## వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో.. భారత్ బాక్సర్లకు 6 పతకాలు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా ఆరోజుల పాటు జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్-2025 టోర్నమెంట్ ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 6 పతకాలు నమోదయ్యాయి. వీటిలో ఒక స్వర్ణం, ఒక రజతం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. బ్రెజిల్‌లోని ఫాజ్‌డులుగా నగరంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో 6 గురు బాక్సర్లు ఈ పతకాలను సంపాదించారు. పురుషుల 70 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ హితేష్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. ఫైనల్లో హితేష్‌తో తలపడాల్సిన ఇంగ్లండ్‌కు చెందిన ఒడెల్ కమారా గాయం బారిన పడటంతో బరిలోకి దిగలేదు. దీంతో వాకోవర్‌తో హితేష్‌కు బంగారు పతకం ఖరారైంది. అలాగే పురుషుల 65 కిలోల విభాగంలో అభినాశ్ జమ్వాల్ రజత పతకాన్ని సంపాదించాడు. ఫైనల్లో అభినాశ్ 0-5తో బ్రెజిల్‌కు చెందిన యురీ రెయిస్ చేతిలో ఓడిపోవడంతో రెండో స్థానం కింద రజత పతకం లభించింది. ఇక సెమీఫైనల్లో పరాజయం పాలైన నలుగురు భారత్ బాక్సర్లు జాదూమణి సింగ్ 50 కేజీల విభాగంలో, మనీష్ రాథోడ్ 55 కేజీల విభాగంలో, సచిన్ సివాచ్ 60 కేజీల విభాగంలో, విశాల్ 90 కేజీల విభాగంలో కాంస్య పతకాలు గెల్చుకున్నారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్‌లో 19 దేశాలకు చెందిన 130 మంది బాక్సర్లు పోటీ పడ్డారు.

## ఐ లీగ్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ క్లబ్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐ లీగ్ 2024-2025 సీజనులో గోవాకు చెందిన చర్చిల్ బ్రదర్స్ ఫుట్‌బాల్ క్లబ్ టాప్ ర్యాంక్ నిలిచి ఛాంపియన్‌గా అవతరించింది. రియల్ కశ్మీర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో శ్రీనగర్ వేదికగా జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌ను 1-1 గోల్స్‌తో డ్రా చేసుకున్న గోవా జట్టు 40 పాయింట్లతో అగ్రస్థానంతో లీగ్‌ను ముగించింది. తాజా సీజన్‌లో 22 మ్యాచ్‌లు ఆడిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ 11 విజయాలు, 4 పరాజయాలు, 7 డ్రాలు నమోదు చేసుకుంది. ఈ క్రమంలో మొత్తం 45 గోల్స్ చేసిన ఆ జట్టు తన ప్రత్యర్థులకు 25 గోల్స్ ఇచ్చుకుంది. ఈ చివరి మ్యాచ్‌లో గోవా జట్టు తరపున రఫిక్ అమిను (50వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టగా, కశ్మీర్ టీమ్ తరపున రామ్‌సంగ ట్లైచున్ (8వ నిముషంలో) గోల్ చేశాడు. ఇక అక్కడే జరిగిన మరో మ్యాచ్‌లో ఇంటర్ కాశీ జట్టు 3-1 గోల్స్ తేడాతో రాజస్థాన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. ఈ సీజనులో ఇంటర్ కాశీ జట్టు 22 మ్యాచ్‌లు ఆడగా, అందులో 11 విజయాలు, 5 పరాజయాలు, 6 డ్రాలతో 39 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. కాగా మొత్తం 12 జట్లు పోటీపడ్డ ఐ లీగ్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజనులో మొత్తం 22 మ్యాచ్‌లు ఆడిన శ్రీనిధి జట్టు 7 విజయాలు, 8 పరాజయాలు, 7 డ్రాలతో 28 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. 2021-2022 సీజనులో హైదరాబాద్ శ్రీనిధి మూడో స్థానంలో, 2022-23 సీజనులో రెండో స్థానంలో, 2023-24 సీజనులో రెండో స్థానం పొందగా, ఈ సారి మాత్రం తీవ్ర నిరాశపరిచింది.

## షూటింగ్ ప్రపంచ కప్‌లో.. భారత్ షూటర్ రుద్రాంక్ష్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో రెండో స్వర్ణ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ ఈ టోర్నీలో భారతన రెండు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలిచి నాలుగు పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక టోర్నీ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ రుద్రాంక్ష్ బాలా సాహెబ్ పాటిల్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో 21 ఏళ్ల రుద్రాంక్ష్ 252.9 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. హంగేరికి చెందిన మార్టన్ పెనీ 251.7 పాయింట్లుతో రజత పతకాన్ని, అర్జెంటీనాకు చెందిన జూలియన్ గుటిరెజ్ 230.1 పాయింట్లతో కాంస్య పతకాన్ని సంపాదించుకున్నారు. ఫైనల్లో పోటీపడ్డ మరో భారత్ షూటర్ అర్జున్ బబూటా 144.9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో రుద్రాంక్ష్‌కు ఇది ఐదో పతకం కావడం విశేషం. గతంలో అతను రెండుస్వర్ణాలు (2023, కైరో), రెండు కాంస్యాలు (2023, భోపాల్) సాధించాడు. కాగా అంతకు ముందు 47 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ రౌండ్‌లో అర్జున్ 643.5 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో, రుద్రాంక్ష్ 633.7 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-8లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్లో పోటీపడతారు. ఇక మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ ఈవెంట్‌లో సిఫ్ట్ కౌర్ సామ్రా భారత్‌కు తొలి స్వర్ణ పతకాన్ని అందించింది.

## గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు జరిమానా



**న్యూఢిల్లీ:**నగుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ ఇషాంత్‌కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది. అలాగే ఓ డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఐపిఎల్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును ఇషాంత్ శర్మ అంగీకరించాడని పేర్కొంది. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడని వెల్లడించింది. కాగా, ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.

# మార్కెట్లకు రూ.14 లక్షల కోట్ల నష్టాలు

**ముంబై, ఏప్రిల్ 7:** వాణిజ్య యుద్ధ భయాలు మార్కెట్లను కుదిపేశాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే, చైనా సైతం ఢీ అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న భయాలు ప్రపంచ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి ప్రధాన షేర్లు నష్టపోగా, రూ.20.16 లక్షల కోట్లు కరిగిపోయింది. సెన్సెక్స్ ఒక దశలో 5.22 శాతానికిపైగా విలువ భారీగా పతనమైంది. బిఎస్ఇ నమోదదిత 725 కంపెనీల షేర్లు సోమవారం

కుబేరుల సంపద ఆవిరైపోయింది. మెటల్ స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆరంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి




పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21,743.65 పాయింట్ల కనిష్టానికి చేరి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో 22,161.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.85గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగియడం విశేషం. టాటా స్టీల్ 7.73శాతం, ఎల్‌అండ్‌టి 5.78శాతం, టాటా మోటార్స్ 5.54శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 4.33శాతం, ఇన్ఫోసిస్ 3.75శాతం చొప్పున ప్రధానంగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ షేర్లు 3.63శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 3.88శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ కూడా 3.19 శాతం నష్టపోయి 49,860 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.14లక్షల కోట్లు ఆవిరై రూ.389 లక్షల కోట్లకు చేరింది. రంగాల వారీగా చూసుకుంటే, మెటల్, రియాలిటీ స్టాక్స్ ప్రధానంగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా, మిగిలిన రంగాల షేర్లూ నష్టాలు చవిచూశాయి.



## ఆ నలుగురి నష్టం రూ.85వేల కోట్లు

**ముంబై, ఏప్రిల్ 7:** ట్రంప్ టారిఫ్ల దెబ్బతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం కుదేలయ్యాయి. సెకన్ల వ్యవధిలో మార్కెట్లో రూ.లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఈ ప్రభావం దేశీయ కుబేరులపైనా తీవ్రంగానే పడింది. టాప్-4 కుబేరుల సంపద ఒక్కరోజు 10 బిలియన్ డాలర్లకుపైగా అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.85వేల కోట్లు కరిగిపోయింది. అపర కుబేరుడు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు సోమవారం ట్రేడింగ్‌లో భారీగా పతనమయ్యాయి. నిఫ్టీలో ఈ కంపెనీ షేరు విలువ దాదాపు 3.5 శాతం కుంగింది. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో యేడాది కనిష్టానికి చేరింది. దీంతో అంబానీ వ్యక్తిగత నికర సంపద ఏకంగా 3.6 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.30 వేల కోట్లు తగ్గి 87.7 బిలియన్ డాలర్లకు చేరింది. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా 5శాతం మేర నష్టపోయాయి. దీంతో ఈ సంస్థ అధినేత గౌతమ్ అదానీ నికర సంపదలో 3 బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. ప్రస్తుతం ఆయన మొత్తం ఆస్తుల విలువ 57.3 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. ఒపి జిందాల్ గ్రూప్ అధినేత సావిత్రిజిందాల్ నికర సంపద సోమవారం 2.2 బిలియన్ డాలర్ల మేర కుంగి 33.9 బిలియన్ డాలర్లకు చేరింది. ట్రంప్ టారిఫ్ల దెబ్బతో ఐటి షేర్లు భారీగా కుదేలయ్యాయి. దిగ్గజ సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేరు విలువ 3.3శాతానికిపైగా కుంగింది. దీంతో ఈ కంపెనీ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ వ్యక్తిగత నికర సంపద 1.5 బిలియన్ డాలర్లు తగ్గి 30.9 బిలియన్ డాలర్లకు చేరినట్లు కూడా ఫోర్బ్స్ వెల్లడించింది.



## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మార్చి 28 నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 6.596 బిలియన్ డాలర్లు పెరిగి 665.396 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది దాదాపు ఐదు నెలల్లో అత్యధిక వారాంతపు లాభం అని ఆర్‌బిఐ డేటా తెలిపింది. ఈ గణనీయమైన పెరుగుదల దాదాపు ఐదు నెలల్లో అత్యధికం. ఇది ఒక కాలం తగ్గుదల తర్వాత జరిగింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం.. గత మూడు వారాల్లో ఫారెక్స్ నిల్వలు మొత్తం 20.1 బిలియన్ డాలర్లు పెరిగాయి. తాజా నివేదిక వారంలో దాదాపు 6.6 బిలియన్ డాలర్లు జోడించబడ్డాయి. భారత ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతినడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. మార్చి 28 నాటికి, బంగారం నిల్వలు 77.793 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని, విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ 565.014 బిలియన్ డాలర్లుగా ఉందని డేటా చూపిస్తుంది. ఇదే కాలంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 0.6 శాతం పెరిగింది. ఈ పెరుగుదల భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ పెట్టుబడుల విశ్వాసం పునరుద్ధరించబడటానికి సంకేతంగా పరిగణిస్తారు. రూపాయి విలువ గణనీయంగా తగ్గకుండా నిరోధించడానికి ఆర్బీఐ జోక్యం చేసుకోవడం వల్ల నిల్వల్లో ఏదైనా తగ్గుదల సాధారణంగా జరుగుతుంది. భారతదేశం ప్రస్తుత ఫారెక్స్ నిల్వలు దాదాపు 10 నుండి 11 నెలల అంచనా వేసిన దిగుమతులను కవర్ చేయడానికి సరిపోతాయని అధికారిక అంచనాలు సూచిస్తున్నాయి. 2023లో భారతదేశం తన విదేశీ మారక నిల్వలకు దాదాపు 58 బిలియన్ డాలర్లు జోడించింది. 2022లో ఇది 71 బిలియన్ డాలర్లుగా ఉంది. 2024లో నిల్వలు 20 బిలియన్ డాలర్లకు పైగా కొద్దిగా పెరిగాయి.



విదేశీ మారక నిల్వలు లేదా ఎఫ్ఎక్స్ నిల్వలు అనేవి ఒక దేశం కేంద్ర బ్యాంకు లేదా ద్రవ్య అధికారం కలిగి ఉన్న ఆస్తులు. ఇవి ప్రధానంగా యుఎస్ డాలర్ వంటి రిజర్వ్ కరెన్సీలలో ఉంటాయి. చిన్న భాగాలు యూరో, జపనీస్ యెన్, పౌండ్ స్టెర్లింగ్‌లలో ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ తరచుగా ద్రవ్యతను నిర్వహించడం ద్వారా కరెన్సీ మార్కెట్లో జోక్యం చేసుకుంటుంది. బలహీనపడుతున్న రూపాయిని అరికట్టడానికి డాలర్లను అమ్మడం, రూపాయి బలపడినప్పుడు డాలర్లను కొనుగోలు చేయడం జరుగుతుంది.

## ఇన్వెస్టర్లకు రూ.45 లక్షల కోట్లు హాంఫట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుగడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భారత ఇన్వెస్టర్ల సంపద పెద్ద మొత్తంలో ఆవిరైపోయింది. మన దేశంలో సుమారు రూ.45.57 లక్షల కోట్ల మార్కెట్ విలువ కలిగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 20 నాటికి మనదేశంలో రూ.4,31,59,726 కోట్ల మార్కెట్ విలువ ఉండేది. అది కాస్తా రూ.3,86,01,961 కోట్లకు తగ్గింది.. ఇన్వెస్టర్ల భయాలను, మార్కెట్ అస్థిరతను సూచించే విక్స్ సూచి భారీగా పెరిగింది. సోమవారం ఒక్కరోజే ఇన్వెస్టర్ల సంపద పతనమైపోయింది. బిఎస్ఇ నమోదిత కంపెనీల విలువ 4.5 లక్షల కోట్ల డాలర్లకు పడిపోయింది. టాటా స్టీల్, టాటా మోటార్స్ 10 శాతానికిపైగా నష్టపోయాయి. ఇక ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజ సంస్థల షేర్ల ట్రేడింగ్‌లో యేడాది కనిష్టానికి చేరింది. వీటిల్లో భారత్ ఫోర్జ్, బాటా ఇండియా, బజాజ్ ఆటో, డాబర్ ఇండియా వంటివి ఉన్నాయి. ఏకంగా 517 కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్‌కు పడడం విశేషం.

## బ్యాంకుల్లో మహిళల ఖాతాలే ఎక్కువ

**ముంబై, ఏప్రిల్ 7:** దేశీయంగా బ్యాంకు ఖాతాల్లో మహిళల వాటా 39.2 శాతమని ఒక నివేదికలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలలో అయితే మరింత అధికంగా 42.2 శాతంగా నమోదైనట్లు వెల్లడించింది. 'ఉమన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024: సెలెక్టెడ్ ఇండికేటర్స్, డేటా' పేరుతో గణాంకాలు, పథకాల అమలు శాఖ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం మహిళల ఖాతాల ద్వారా మొత్తం బ్యాంకు డిపాజిట్లలో 39.7 శాతం లభిస్తున్నాయి. ఇక కొన్నేళ్లుగా స్టాక్ మార్కెట్లో ప్రజల పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీంతో డీమ్యాట్ ఖాతాల సంఖ్య బలపడుతూ వస్తోంది. 2021 మార్చి 31లో నమోదైన 33.26 మిలియన్ డీమ్యాట్ ఖాతాలు 2024 నవంబరు 30కల్లా 143.02మిలియన్లకు చేరాయి. వెరసి నాలుగు రెట్లుపైగా ఎగశాయి. వీటిలో పురుషుల ఖాతాలు భారీగా 26.59 మిలియన్ల నుంచి 115.31 మిలియన్లకు జంప్ చేశాయి. అయితే మహిళల ఖాతాలు కూడా 6.67 మిలియన్ల నుంచి 27.71 మిలియన్లకు పెరిగాయి. 1952లో 17.32 కోట్లుగా నమోదైన మహిళా ఓటర్ల సంఖ్య 2024 కల్లా 97.8 కోట్లకు పెరిగింది. కనీసం ఒక మహిళా డైరెక్టర్ గల డిపిఐఐటి గుర్తింపు పొందిన స్టార్టప్‌లలోనూ పురోగతి కనిపిస్తోంది. 2017లో ఈ తరహా స్టార్టప్‌లు 1,943 నమోదు కాగా, 2024కల్లా 17,405కు పెరిగాయి.




# వాణిజ్యం

## యేడాది కనిష్టానికి టాటా మోటార్స్, రిలయన్స్ షేర్లు

**ముంబై, ఏప్రిల్ 7:** మార్కెట్‌లో భారీ పతనం, మునుపెన్నడూ చూడని ఉత్పాతం, బ్లాక్ మండే..ఇలా మార్కెట్ పరిస్థితిని ఎలా వర్ణించినా తక్కువే. ట్రంప్ టారిఫ్‌ల రూపంలో నొక్కిన ప్యానిక్ బటన్‌కు ప్రపంచ దేశాల మార్కెట్లు విలవిల్లాడుతున్నాయి. వాణిజ్య యుద్ధం, మాంద్యం భయాలతో మార్కెట్లు షేక్ అవుతున్నాయి. మన మార్కెట్లూ అదే బాటలో పయనిస్తున్నాయి. ప్రధానంగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సోమవారం భారీ నష్టాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 7.4శాతం నష్టంతో కంపెనీ షేర్లు యేడాది కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్ల



నుంచి ప్రతికూల సంకేతాలతో రూ.1,115 వద్ద కనిష్టానికి చేరాయి. గతఆరు ట్రేడింగ్ సెషన్లలో నష్టాల కారణంగా రూ.2.26 లక్షల కోట్ల మార్కెట్ విలువ కోల్పోయింది. అమెరికాలోకి దిగుమతి అయ్యే ఆటోమొబైల్ ఉత్పత్తులపై 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించిన రోజే టాటా మోటార్స్ షేర్లు కుంగాయి. ఈ క్రమంలో టాటా మోటార్స్‌కు చెందిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమెరికాకు ఎగుమతులను నిలిపివేసిందన్న వార్తలతో సోమవారం భారీగా పతనమయ్యాయి. ఇంట్రాడేలో 10శాతం మేర క్షీణించి రూ.552 వద్ద లోయర్ సర్క్యూట్‌ను చేరాయి. టాటాలకు చెందిన రిటైల్ సంస్థ ట్రెంట్ షేర్లు కూడా భారీ పతనం అయ్యాయి. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19.2 శాతం పతనమై రూ.4,491 వద్ద కనిష్టానికి చేరాయి. 2020 మార్చి తర్వాత కంపెనీ షేర్లు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. టాటా గ్రూపునకు చెందిన టిసిఎస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, ట్రెంట్ కంపెనీ షేర్లు అమ్మకాల ఒత్తిడి కారణంగా ఉమ్మడిగా రూ.1.28 లక్షలకోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. నాల్కో, భారత్ ఫోర్జ్, ప్రీమియర్ ఎనర్జీస్, టాటా టెక్నాలజీస్, కెపిఐటి టెక్నాలజీస్, ఎల్‌అండ్‌టి, ఎన్ఎండిసి వంటి స్టాక్స్ యేడాది కనిష్టానికి చేరాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.